01-08Pg1fB_01-08Pg1fB.qxd 31/Jul/26 11:23 PM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-8-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 182 పేజీలు: 12 వెల: 6.50






सत्यमेव जयते

VIZAG ALLURI SITARAMA RAJU INTERNATIONAL AIRPORT GMR AERO

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

భారత ప్రధానమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ గారిచే**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

ఆంధ్రప్రదేశ్ విద్యా & ఐటీ శాఖ మంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు**

భారత పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు
**గౌ॥ శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గార్ల సమక్షంలో...**

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం

వేదిక
భోగాపురం

తేదీ: ఆగస్టు 01, 2026
సమయం: ఉ. 10 గం॥లకు

₹5,641 కోట్లతో... అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం

మొట్టమొదటి సమగ్ర సివిల్ ఏవియేషన్ హబ్

60 లక్షల ప్రయాణికులు (భవిష్యత్తులో 4 కోట్లు)

25 వేల MT కార్గో సామర్థ్యం



గత రెండేళ్లలో ఉత్తరాంధ్రకు ₹6.13 లక్షల కోట్ల పెట్టుబడులు

189 పైగా పరిశ్రమలు, ప్రాజెక్టులు

5.57 లక్షల ఉపాధి అవకాశాలు

1-8pg2FG_1-8pg2FG.qxd 01/Aug/26 12:12 AM Page 1





అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఇన్నర్ వ్యూ

# విమాన వైభోగాపురం నేడే శ్రీకారం

>> కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. విమానాశ్రయ ప్రాంగణాన్ని తెలుగు సంస్కృతి, వారసత్వ వైభవాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, గిరిజన సంప్రదాయ నృత్యమైన థింసాఖి కళ్లుచెదిరే స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధానికి అత్యంత ఘనంగా స్వాగతం పలకాలని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానున్నది. ఇది ఒక చారిత్రత్మక ఘట్టంగా నిలవాలన్నారు. జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా పీపీపీ విధానంలో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్‌ఓటీ) పద్ధతిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. మొత్తం 2,703.26 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమగ్ర ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. విమానాశ్రయం -2,203 ఎకరాలు, ఏవియేషన్ హబ్ - 500 ఎకరాలు, ఏవియేషన్ యూనివర్సిటీ/ఎడ్యుసిటీ 136 ఎకరాలు కేటాయించారు. విమానాశ్రయ పరిధిలో ఎయిర్‌సైడ్ డెవలప్‌మెంట్, సిటీ సైడ్ కమర్షియల్ డెవలప్‌మెంట్, రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్, అప్రోచ్ రోడ్లు వంటి మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. 3,800 మీటర్ల పొడవైన రన్‌వే ఈ విమానాశ్రయానికి ప్రధాన ఆకర్షణ. వైడ్‌బాడీ విమానాల కార్యకలాపాలకు అనుకూలంగా దీనిని రూపొందించారు. అంటే బోయింగ్ 777, బోయింగ్ 787 డ్రీమ్ లైనర్, ఎయిర్ బస్ ఏ330, ఎయిర్ బస్ ఏ340 వంటి భారీ ఎయిర్ క్రాఫ్టులు భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి రాకపోకలు సాగించగలవు. ఇక ఎయిర్ ఫీల్డ్ గ్రౌండ్ లైటింగ్, నావిగేషన్ ఎయిడ్స్, సీఎన్ఎస్/ఏటీఎం ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి ఆధునిక భద్రతా వ్యవస్థలు ఈ ఎయిర్ పోర్టులో అందుబాటులో ఉన్నాయి. దేశీయ, అంతర్జాతీయ విమాన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రమాణాలతో ఎయిర్‌సైడ్ మౌలిక వసతులను అభివృద్ధి చేశారు. భోగాపురం విమానాశ్రయాన్ని భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాడ్యులర్ విధానంలో అభివృద్ధి చేశారు. తొలి దశలో ఏటా సుమారు 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం ఉంటుంది. భవిష్యత్‌లో దశలవారీ విస్తరణ ద్వారా ఈ సామర్థ్యాన్ని ఏటా 4 కోట్ల మంది ప్రయాణించేలా విస్తరించేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ప్రయాణికుల రద్దీ పెరిగే కొద్దీ టెర్మినల్, ఎయిర్‌సైడ్, కమర్షియల్ మౌలిక వసతులను విస్తరించేందుకు వీలుగా ప్రాజెక్టును రూపొందించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యం, వేగవంతమైన ప్రాసెసింగ్, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచేందుకు కాంటాక్ట్ బోర్డింగ్ బ్రిడ్జిలు, కామన్ యూజ్ పాసింజర్ ప్రాసెసింగ్ వ్యవస్థ, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్, సెల్ఫ్ సర్వీస్ పాసింజర్ ప్రాసెసింగ్, స్మార్ట్ సర్వైలెన్స్, యాక్సెస్ కంట్రోల్, సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టం, ఇంటిగ్రేటెడ్ ఆపరేషనల్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ వంటి ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర ఎగుమతులు, పారిశ్రామిక అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం కీలకంగా మారనుంది. ఇక్కడ ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ప్రత్యేకించి కార్గో టెర్మినల్ అభివృద్ధి చేశారు. ఫార్మా, మెరైన్ ప్రొడక్ట్స్, అధిక విలువైన, పెరిషయబుల్ ఉత్పత్తుల రవాణాకు అవసరమైన టెంపరేచర్ కంట్రోల్డ్ కోల్డ్ చైన్ సదుపాయాలు కల్పించారు. దీంతో ఉత్తరాంధ్ర నుంచి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు వేగవంతం కానున్నాయి. భవిష్యత్‌లో విశాఖపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లతో అనుసంధానం ద్వారా భోగాపురం తూర్పు తీరంలో కీలకమైన ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ హబ్‌గా ఎదగనుంది. విమానాశ్రయానికి అనుసంధానంగా అప్రోచ్ రోడ్లు, మెయిన్ యాక్సెస్ రోడ్లు, ఇతర కనెక్టివిటీ మౌలిక వసతులను కూడా అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు కోస్తా ప్రాంతం, పొరుగు రాష్ట్రాల ప్రాంతాలకు కూడా విమానయాన కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సంబంధిత జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. పార్టీ అందరి సేవలు గుర్తుంచుకుంటుంది, పదవులు ఇవ్వకుంటే ఎవరిని అగౌరవ పరిచినట్లు కాదని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నం వరకు గడిపారు. ఆయన. నాయకుల శిక్షణా శిబిరానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబును టీడీపీ నేతలు వర్ల రామయ్య, అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, టి.డి. జనార్దన్, గొట్టిపాటి రామకృష్ణ కలిశారు. వారంతా శాసనమండలిలో గవర్నర్ కోటాలో భర్తీ కావాల్సిన స్థానాలకు తమ అభ్యర్థనలు పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు అందరికి న్యాయం చేసే దిశలో అధిష్టానం ఆలోచిస్తుందన్నారు.

# రూ.17,912 కోట్ల అభివృద్ధి పనులు

>> ఏఎసఏపీ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీ (ఫేజ్1) శంకుస్థాపన ద్వారా ఎలక్ట్రానిక్స్ రంగంలో నూతన అధ్యాయం మొదలుకానుంది. రూ.9,920 కోట్లతో విద్యుత్ రంగానికి మహర్దశ : గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తూ కర్నూలు4 ఆర్ ఈ జెడ్ (4.5 గిగా వాట్స్) ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు రూ.5,550 కోట్లతో పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించనున్నారు. అలాగే కర్నూలు సోలార్/విండ్ ఎనర్జీ జోన్ (రూ.3,547 కోట్లు), అనంతపురం, కర్నూలు పరిధిలోని సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ స్కీమ్ (రూ.823 కోట్లు) లను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

**రూ.1,883 కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ :** రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు జాతీయ రహదారుల ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు.

**ఖమ్మందేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే:** రూ.763 కోట్ల వ్యయంతో పూర్తయిన ప్యాకేజీ4 (రేచర్లగుర్వాయగూడెం) లోకార్పణతో పాటు రూ.933 కోట్లతో చేపట్టే ప్యాకేజీ5 (గుర్వాయగూడెందేవరాపల్లి)కి శ్రీకారం.

**ఎన్ హెచ్67 తాడిపత్రి బైపాస్:** రూ.160 కోట్లతో 4లేన్ల రహదారి నిర్మాణం.

ఎన్ హెచ్565 పెంచలకోనయేర్పాడు: పెంచలకోన వద్ద లోలెవెల్ వంతెన స్థానంలో రూ.27 కోట్లతో హైలెవెల్ వంతెన నిర్మాణ శంకుస్థాపన. ఈ భారీ ప్రాజెక్టుల సముదాయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతిని పరుగులు తీస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## సెమికండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌కు నేడు శంకుస్థాపన

>> ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఏపీ సమాచార సాంకేతిక శాఖ (ఐటీ) మంత్రి నారా లోకేష్ తదితరులు పాల్గొనున్నారు. ఇండియా సెమికండక్టర్ మిషన్ (ఇసం ) ఆమోదం పొందిన దక్షిణ భారతదేశపు మొట్టమొదటి అవుట్‌సోర్స్డ్ సెమికండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఒసాట్ ) ఫెసిలిటీ అయిన ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో మొత్తం రూ.2,387.81 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనుంది. తొలి దశ రూ.542.19 కోట్లు, రెండో దశ రూ.1,845.61 కోట్ల పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే రోజుల్లో 1,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష నైపుణ్య ఉద్యోగాలు 1,600 పైగా పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. ఈ పరిశ్రమ ద్వారా సెమికండక్టర్ ప్యాకేజింగ్ రంగంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గడమే కాకుండా, దేశీయంగా ఆధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ ప్రాజెక్ట్ కోసం దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ కంపెనీతో సాంకేతిక భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ 'ఆత్మ నిర్భర్ భారత్' మరియు 'మేక్ ఇన్ ఇండియా' ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంది.

## ప్రధాని మోడీ పర్యటన వివరాలు

**విజయనగరం, జులై 31 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. 10:45 నుంచి 10:50 గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. 10:50 నుంచి 10:55 కారులో ప్రయాణికుల టెర్మినల్ భవనానికి చేరుకుంటారు. 10:55 నుంచి 10:58 200 మంది విద్యార్థుల కూచిపూడి నృత్యంతో ఘన స్వాగతం, 11:00 నుంచి 11:15 భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులను పరిశీలిస్తారు. 11:17 నుంచి 11:25 : టెర్మినల్ భవనం నుంచి ఓపెన్‌టాప్ జీప్‌లో బహిరంగ సభా వేదికకు చేరుకుంటారు. 11:30 నుంచి 12:55 : విమానాశ్రయ ప్రారంభోత్సవం, శిలాఫలక ఆవిష్కరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, బహిరంగ సభలో ప్రసంగం. మధ్యాహ్నం 1:05 నుంచి 1:10 : భోగాపురం నుంచి ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణం. మొత్తం పర్యటన వ్యవధి: సుమారు 2 గంటల 25 నిమిషాలు.

# దసరా నాటికి వందేభారత్ స్లీపర్ రైళ్లు

**విజయవాడ.జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా నాటికి విజయవాడ రైల్ డివిజన్‌లో వందేభారత్ స్లీపరు ట్రైన్లను పట్టాలెక్కించాలనే లక్ష్యంతో రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విజయవాడ మీదుగా సికింద్రాబాద్, చెన్నై, విశాఖపట్నం మార్గాల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు విజయవంతంగా నడుస్తుండగా, ఇప్పుడు స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రావడం ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని కల్పించనుంది. వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రావడం వల్ల ముఖ్యంగా సుదూర ప్రయాణాలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలగనుంది. రాత్రి వేళల్లో సౌకర్యవంతంగా నిద్రిస్తూ గమ్యస్థానానికి వేగంగా చేరుకునే అవకాశం ఉంటుంది. తక్కువ ప్రయాణ సమయం, మెరుగైన భద్రత, పరిశుభ్రమైన బోగీలు, ఆధునిక సౌకర్యాలు ప్రయాణ అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తాయి. వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలతో ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రహదారి రవాణాతో పోలిస్తే వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయంగా వందేభారత్ స్లీపర్ రైళ్లు నిలవనున్నాయి. విజయవాడ డివిజన్‌లో ఈ సేవలు ప్రారంభమైతే ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణ భారత రైల్వే ప్రయాణాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్టేనని రైల్వే అధికారులు భావిస్తున్నారు. ఇక 'వందేభారత్ స్లీపర్ రైళ్లను అత్యాధునిక సాంకేతికతతో రూపొందిస్తున్నారు. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ బోగీల్లో ఆకర్షణీయమైన ఇంటీరియర్స్, ఆధునిక బెర్తులు, ఎల్ఈడీ లైటింగ్, సౌండ్ ప్రూఫ్ డిజైన్, హైస్పీడ్ వైఫై, మొబైల్, ల్యాప్‌టాప్‌ల కోసం ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు.



శుక్రవారం భోగాపురం ఎయిర్‌పోర్టు వద్ద ప్రదర్శించిన థింసా నృత్యం

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి థింసా నృత్యం

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో ఆవిష్కృతమైన అద్భుత దృశ్యం

## గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి సర్టిఫికెట్‌ను అందజేసిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ బృందం

**విజయనగరం,జులై 31 ప్రభాతవార్త :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం దేశంలోనే అత్యధికంగా 13వేల మంది గిరిజన బాలికలతో ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదయ్యింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ప్రత్యక్షంగా థింసా నృత్యాన్ని తిలకించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వరల్డ్ రికార్డ్స్‌కు సంబంధించిన సర్టిఫికెట్‌ను గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి అందజేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. 13,000మంది పైబడి గిరిజన మహిళలు మరియు విద్యార్థినులు ఏకకాలంలో సంప్రదాయ థింసా నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షే శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ 13వేల మంది బాలికలతో థింసా ప్రదర్శించడం చరిత్రాత్మకమని, లండన్ నుండి విచ్చేసిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీమ్ నృత్యాన్ని తిలకించి అభినందించారని తెలిపారు. నృత్యఏర్పాటులో అనేక మంది సహకారం అందించారని అందరికీ ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానిపర్యటన నోడల్ అధికారి కృష్ణబాబు, జిల్లాకలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, గిరిజనసంక్షేశాఖడైరెక్టర్ ఎస్.భార్గవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రధానికి థింసాతో స్వాగతం:** ఆగస్టు1న ఓపెన్ టాప్ జీపులో విచ్చేయనున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సాంప్రదాయ నృత్యంతో ఘనంగాస్వాగతం పలకనున్నారు. ప్రధానికి స్పష్టంగా కనిపించేలా కళాకారులను 433బృందాలుగా విభజించి, వృత్తాకారంలో నిలబెట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఒక్కో వృత్తంలో 50మందిచొప్పున నృత్యం చేసేలా ఏర్పాట్లు చేశారు. ప్రదర్శనలో పాల్గొనే కళాకారులందరూ ఆకుపచ్చ బోర్డర్‌తో కూడిన పింక్ రంగు చీర, గ్రీన్ జాకెట్ ధరించి ఏకరూపతతో అలరించనున్నారు.

# ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల

>> పరిశీలించ వచ్చునని ఓటర్లకు ఆయన సూచించారు. మొత్తం 4.16 కోట్ల మంది ఓటర్ల ఉన్నారని.. వారిలో 89.22 మంది ఫారాలు సమర్పించారని ఆయన తెలిపారు. అయితే 15.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించామని వివరించారు. 22.30 లక్షల మంది శాశ్వత చిరునామా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు కనుగొన్నామని చెప్పారు. 7.37 లక్షల మంది ఓటర్ల పేర్లు రెండు, మూడు చోట్ల నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారి పేరు ఒకే చోట కొనసాగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. నిజమైన ఓటర్లు ఫారం6తో మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్‌తోపాటు అభ్యంతరాలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని సీఈవో వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. నోటీసు, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును తొలగించబోమని ఈ సందర్భంగా వెల్లడించారు. అర్హులెవరు మిస్ కాకుండా, అనర్హులు చేరకుండా పారదర్శక ప్రక్రియకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని సీఈవో వివేక్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఎపిఎన్ఆర్‌టీ అమెరికా ఈశాన్య ప్రాంతీయ సమన్వయకర్తగా

# తెలప్రోలు సూర్య నియామకం



**విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీ) అమెరికాలోని ఈశాన్య ప్రాంతానికి రీజినల్ కోఆర్డినేటర్ గా తెలప్రోలు సూర్యను నియమించింది. ఈ మేరకు ఏపీఎన్ఆర్‌టీ సంస్థ అధికారికంగా నామినేషన్ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ నియామకంతో అమెరికాలోని ఒహాయో, కనెక్టికట్, మైన్, మసాచుసెట్స్, న్యూ హాంప్‌షైర్, రోడ్ ఐలాండ్, వెర్మాంట్, న్యూ జెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియా, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, డెలావేర్, మేరీల్యాండ్ రాష్ట్రాల్లో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రప్రదేశ్ తెలుగువారికి సంక్షేమ కార్యక్రమాలు, సేవలు, సమస్యల పరిష్కారంలో సమన్వయ బాధ్యతలను తెలప్రోలు సూర్య నిర్వహించనున్నారు. స్వచ్ఛంద సేవా బాధ్యతల్లో భాగంగా ఏపీఎన్ఆర్‌టీ, భారత రాయబార కార్యాలయం, స్థానిక ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేస్తూ ప్రవాస తెలుగువారి సంక్షేమం కోసం పనిచేయడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి ఏపీఎన్ఆర్‌టీ మార్గదర్శకాలు, అమెరికా చట్టాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందించనున్నారు. ఈ నియామక పత్రంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్ఆర్ఐ వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్య క్షుడు డాక్టర్ రవికుమార్ వేమూరి, రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాలు, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంతకాలు చేశారు.

# గోదావరి ఉగ్రరూపం

>> కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. నది ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు నదిలో స్నానాలు చేయడం, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలకు వెళ్లడం మానుకోవాలని అధికారులు హెచ్చరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు లేదా విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వరద పరిస్థితులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులకు తెలిపారు.

# పిఎన్‌బికి ఎన్‌సిఎస్ సుగర్స్ రూ.105.44 కోట్ల టోకరా

## తెలుగు రాష్ట్రాల్లో పది చోట్ల సిబిఐ దాడులు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో పేరుగాంచిన ఎన్‌సిఎస్ షుగర్స్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తప్పుడు ప త్రాలలో 105.44 కోట్ల రూపాయల రుణం తీసుకుని దానిని ఎగ్గొట్టిన వైనంపై సిబిఐ శుక్రవారం ఉభయ రాష్ట్రాల్లోని పది చోట్ల దాడులు నిర్వహించింది. ఎపిలోని విజయనగరంలో గల ఎన్‌సిఎస్ షుగర్స్ సంస్థకు కార్పొరేట్ ఆఫీస్ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో వుంది. ఈ కంపెనీ రెండేళ్ల క్రితం చెన్నైలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి సంస్థ అవసరాల కోసం 105.44 కోట్ల రూపాయలను తీసుకుంది. అయితే ఇందు కుగానూ తనఖా పెట్టిన పత్రాలు నకిలీవని పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారులు ఆలస్యంగా గుర్తించారు. ఇదే సమయంలో కిస్తులు కూడా స వ్యంగా చెల్లించక పోవడంతో బ్యాంకు అధికారులు వెంటనే ఎన్‌సిఎస్ షుగర్స్ నిర్వాహకులకు అడిగినా సరైన సమాధానం లేక పోవడంతో నే రుగా సిబిఐకి ఫిర్యాదు చేశారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు బెంగళూరు సిబిఐ ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసి అన్ని వివరాలు సేకరించిన తరువాత శుక్రవారం మధ్యాహ్నం తరువాత హైదరాబాద్, కాకినాడ, విజయనగరంలోని పది చోట్ల దాడులు ని ర్వహించింది. దాడుల సందర్భంగా సిబిఐ అధికారులు ఎన్‌సిఎస్ షుగర్స్‌కు సంబంధించిన కీలక పత్రాలను, డిజిటల్ రికార్డులను జప్తు చేశారు. కంపెనీ నిర్వాహకులను సిబిఐ అధికారులు విచారించి పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి రుణం పొందిన సమయంలో సమర్పించిన నకిలీ పత్రా ల వివరాలను రాబట్టారు. దీంతో పాటు ఎన్‌సిఎస్ షుగర్స్ పుట్టుపూర్వోత్తరాలు, ఆస్తిపాస్తుల వివరాలు, ఇతర వివాదాలకు సంబంధించి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. కాగా ఎన్‌సిఎస్ షుగర్స్‌కు చెందిన ఇద్దరు నిర్వాహకులపై 2017లోనూ సిబిఐ ఒకసారి చీటింగ్ కేసు నమోదు చేయడం గమనార్హం. అప్పట్లో ఈ కంపెనీ మరో బడా సంస్థను 82.11 కోట్ల రూపాయల మేరకు మోసం చేయడంతో సిబిఐ కేసు న మోదు చేసింది. దీనిపై ఓవైపు విచారణ సాగుతుండగానే మరోసారి ఎన్‌సిఎస్ షుగర్స్‌పై సిబిఐ కేసు నమోదయ్యింది.

# హరిత,సౌర శక్తిరంగంలో భారీ పెట్టుబడులు

>> ప్రతిపాదనల్లో రూ.1.16 లక్షల కోట్లు కేవలం రెండు డేటా సెంటర్ల నుంచే రావడం విశేషం. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో ఖిరెన్యూ గ్రీన్‌ఖి సంస్థ ఏకంగా రూ.85 వేల కోట్లతో 1000 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. హైపర్ స్కేల్ తరహాలో నిర్మించే ఈ భారీ ప్రాజెక్టు ద్వారా 1,880 మందికి ఉపాధి లభించనుంది. అలాగే విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్‌ఖి రూ.31,387 కోట్ల పెట్టుబడితో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్‌ను నెలకొల్పేందుకు ప్రతిపాదించింది. దీని ద్వారా మరో వెయ్యి మందికి ఉపాధి దొరకనుంది. చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రముఖ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్ రూ.880 కోట్లతో అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ ప్రాజెక్టును ప్రతిపాదించింది. దీనికి 60 ఎకరాల భూమి కేటాయింపుపై కమిటీ పరిశీలించింది. కర్నూలు జిల్లాలో ఓచార్ గ్రీన్ ఫ్యూయల్స్ (రూ.616 కోట్లు), ఆరాధ్య, ఉషోదయ బయోగ్యాస్ ప్లాంట్లు (చెరో రూ.143 కోట్లు) ఏర్పాటు కానున్నాయి. విజయనగరం జిల్లాలో ఎఫ్‌పీఈఎల్ రైవాడ పవర్ సంస్థ రూ.480 కోట్లతో సోలార్ ప్రాజెక్టును, గణేశ సాయి మోమిష సంస్థ రూ.66 కోట్లతో స్టీల్ యూనిట్‌ను నెలకొల్పనున్నాయి. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా తిరుపతిలో ఆర్కే2 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (రూ.150 కోట్లు), కాకినాడలో సన్‌రైజ్ హోటల్స్ (రూ.54 కోట్లు) పెట్టుబడులు పెట్టనున్నాయి. అలాగే విశాఖలో రూ.90 కోట్లతో ఎస్ట్రాల లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయి.

# హక్కుల ఉల్లంఘన నోటీసు

>> సవరణ బిల్లు2026పై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ విద్యార్థులపై కాల్పులు జరపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. దీనికి సమాధానంగా జితేంద్రసింగ్ మాట్లాడుతూ, నిరసనల సమయంలో ఎలాంటి కాల్పులు జరగలేదు. కేవలం టియర్ గ్యాస్ మాత్రమే ఉపయోగించారు. కాల్పులే జరగనప్పుడు వాటికి ఆదేశాలు ఇచ్చారనే ప్రశ్నే ఉత్పన్నంకాదు. కాల్పులకు అనుమతి ఇచ్చే అధికారం మంత్రికి కాదు, మేజిస్ట్రేట్‌కు ఉంటుందని లోక్‌సభలో పేర్కొన్నారు. మంత్రి సభలో ఏ ప్రకటన చేసినా ముందుగా వాస్తవాలను నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ఉందని, తప్పుడు సమాచారం ఇవ్వడం పార్లమెంట్ ప్రత్యేక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని వేణుగోపాల్ తన నోటీసులో స్పష్టం చేశారు. అందువల్ల జితేంద్ర సింగ్‌పై ప్రివిలేజ్ చర్యలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ విద్యార్థులపై అనవసరంగా దాడులు జరిగాయని ఆరోపించగా, దానికి జితేంద్ర సింగ్ స్పందిస్తూ ప్రభుత్వం అత్యంత సంయమనం పాటించిందని చెప్పారు. 1979 నుంచి 1984 మధ్య అస్సాంలో జరిగిన ఆసు ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 860 మంది అమాయకులు, వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. మరోవైపు, కె.సి. వేణుగోపాల్ సామాజిక మాధ్యమంలో స్పందిస్తూ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా పెలెట్ గన్ బాధితుడిని మీడియా ఎదుట కలిశారని, కాల్పుల్లో గాయపడిన బాధితులపై అనేక మీడియా కథనాలు, ఆస్పత్రి రికార్డులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఇలాంటి స్పష్టమైన అసత్యాలను ప్రభుత్వం చెప్పి తప్పించుకోలేదు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

01-08-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పుష్యమి కార్తె
తి.తదియ రా.11.05
న.శతభిష రా.8.42
వ.రా.3.20-తె.4.59
దు.తె.5.47-ఉ.7.26
రాహు. ఉ.9.00-ఉ.10.30
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులు తమ తోటివారితో అప్రమత్తతో మెలగాలి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** పెదవి దాటడం వలన ఇబ్బందులను కొనితెచ్చుకోవడం అవుతుంది. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటాయి.

**మిథునం :** డాక్యుమెంట్లు, భూమి స్థిరాస్తుల సంబంధితమైన రావలసిన సౌకర్యాలు, ధనప్రాప్తి ఇబ్బందులకు గురిచేస్తారు. వాహన సౌఖ్యం.

**కర్కాటకం :** సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులకు దూరంగా ఉండండి. మౌనం శ్రీరామరక్ష అవుతుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం :** ఓర్పు, నేర్పులు మేలు చేస్తాయి. యుక్తితో సమస్యల వలయాల నుండి బయట పడతారు. సోదరుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటా బయట అనుకూలం. వస్త్ర లాభం.

**తుల :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇతరుల విషయంలో జోక్యం వద్దు. వాహన సౌలభ్యం కలదు.

**ధనుస్సు :** సమయస్ఫూర్తితో మెలగడం చెప్పదగినది. బంధువుల నుండి మాట సహాయం అందుకుంటారు.

**మకరం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆహార నియమాలు పాటించండి. ప్రకృతి వైద్యం మేలు చేస్తుంది.

**కుంభం :** చిన్ననాటి మిత్రుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సిట్ ఆఫీసులో నాగరాజు విచారణ

**విజయవాడ.జులై 31, ప్రభాతవార్తప్రతినిధి:** రౌడీ షీట రు గాదె సాయికృష్ణ కేసులో కీలక నిందితుడు సస్పెండయిన కృష్ణలంక పోలీసు స్టేషన్ సీఐ నాగరాజు విచారణ కొనసాగుతుంది. నిన్న సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సిట్ రిమాండ్ ఖైదీగా ఉన్న నాగరాజును తమ కస్టడీలోకి తీసుకుంది. అతన్ని విజయవాడ కోర్టుకు హాజరు పరిచిన తరువాత విచారణ చేపట్టింది. విజయవాడ కమాండ్ కంట్రోల్ లోని సిట్ కార్యాలయంలో శుక్రవారం రెండోరోజున సిట్ బృందం నాగరాజును విచారణ చేస్తున్నారు. సాయికృష్ణ కేసులో నిందితుడిగా ఉన్న నాగరాజును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

# వర్సిటీ పాలనలో కీలక మార్పులు

**విజయవాడ.జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని విశ్వవిద్యాలయాల పాలనలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో నియమించిన నామినేటెడ్ సభ్యులను తొలగించింది.

ఈ మేరకు ఆయా విశ్వవిద్యాలయాల గవర్నింగ్ బాడీల రద్దుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్లాజ్2 కింద నియమితులైన పాలక మండలి సభ్యులపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పదవీ రీత్యా కొనసాగుతున్న సభ్యులకు ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. క్లాజ్1 కింద ఉన్న ఎక్స్‌ఆఫిషియో సభ్యులు యథావిధిగా కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది.

విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ)కు కొత్త పాలక మండలిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో కూడా కొత్త పాలక మండళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

విజయవాడ బ్రాంచ్: 1112, రాజా ప్లాజా, 2వ అంతస్తు, లక్ష్మీ మిల్ జంక్షన్, కోయంబత్తూర్-641037.

[illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనతా యొక్క స్వభావం (C) | తనఖా పెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వ్ ధర (RP) (E) | ఇఎండి RP యొక్క 10% (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/కోర్టు కేసులు (K) |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| HOU/VJWD/0319/660349, B.O: విజయవాడ, కాట్రగడ్డ సుధాకర్ / బి. లోకేశ్వరి & 9669 ప్రొడక్షన్ హౌస్ | రూ.3872426.79 09.01.2025 నాటికి | భౌతికంగా స్వాధీనం | ఫ్లాట్ నం.505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, డి.నం.136/A, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు, మంగళగిరి గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503 | రూ. 2463000 | రూ. 246300 | 20.08.26 | రూ. 20,000 | 11.08.26 ఉ.11.00 గం. నుండి 5.00 గం. | 21.08.26 మ.02.00 గం. నుండి 5.00 గం. | తెలియదు |

[illegible]

ప్రదేశము : గుంటూరు, తేది: 01.08.2026 సం/- అధీకృత అధికారి, M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

1-8Pg3exHMNWJQE_1-8Pg3exHMNWJQE.qxd 01/Aug/26 12:19 AM Page 1

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
గుంటూరు
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

1-8-2026
శనివారం
సంపుటి: 32
సంచిక: 182
పేజీలు: 12 వెల: 6.50

## కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు

### లోక్‌సభలో ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్



**న్యూఢిల్లీ,జులై 31:** కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌పై కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడు కె.సి. వేణుగోపాల్ సభా హక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్ మోషన్) నోటీసు దాఖలు చేశారు. ఈనెల 20న జరిగిన విద్యార్థుల నిరసనల సందర్భంగా నిరసనకారులపై ఎలాంటి కాల్పులు జరగలేదని లోక్‌సభలో మంత్రిచేసిన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. వేణుగోపాల్ తన నోటీసులో మంత్రి చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. మంత్రి చేసిన వ్యాఖ్యలకు భిన్నంగా కాల్పులు జరిగాయి. కాల్పుల్లో గాయపడిన వ్యక్తి ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ లోక్‌సభలో కాల్పులు జరగలేదని చెప్పడం ద్వారా మంత్రి తెలిసీ తప్పు సమాచారం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. ఈనెల 29న ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) >>2

## కామన్‌వెల్త్‌క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం

### జూడోలో చరిత్ర సృష్టించిన అస్మితా డే



**గ్లాస్గో,జులై 31:** కామన్వెల్త్ గేమ్స్‌లో భారత క్రీడాకారిణి అస్మితా డే అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించింది. జూడో మహిళల 48 కేజీల విభాగం ఫైనల్‌లో ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించిన అస్మితా భారత్‌కు ఈ క్రీడల్లో నాలుగో బంగారు పతకాన్ని అందించింది. ఈ విజయంతో జూడో చరిత్రలో భారత్‌కు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. కామన్వెల్త్ గేమ్స్ జూడో విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణ పతకం అందించిన క్రీడాకారిణిగా అస్మితా డే రికార్డు సృష్టించింది. మరోవైపు జూడోలోనే హర్ష్ సింగ్, యామిని మోర్యలు కూడా నేడు స్వర్ణ పతకాల కోసం పోటీ పడనున్నారు. బాక్సింగ్ విభాగంలో ప్రీతి పవార్, అంకుష్ పంఘల్, జైస్మిన్ లాంబోరియా, జదుమణి సింగ్, అరుంధతి చౌదరి శనివారం జరగనున్న ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

**టేబుల్ టెన్నిస్‌లో రెండు స్వర్ణాలు** -'ఆట'లో

# విమాన వైభోగాపురం నేడు శ్రీకారం

## చరిత్రలో ఓ అపూర్వఘట్టం ఆవిష్కరణం

### తెలుగు సంస్కృతికి అద్దంపట్టేలా ఏర్పాట్లు

### ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలకండి

### సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై31,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రేపు (ఆగస్టు 1) ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ విమానాశ్రయ పనుల పురోగతిపై ఆయన అధికారులతో వీడియో >>2



ప్రారంభానికి సిద్ధమైన భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం



శుక్రవారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

## సెమికండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌కు నేడు శంకుస్థాపన

**విశాఖపట్నం, జులై 31 ప్రభాత వార్త :** దక్షిణ భారతదేశంలో సెమికండక్టర్ తయారీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రంగా మారనుంది. రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ తయారీ రంగానికి చిరునామాగా మార్చే క్రమంలో మరో ప్రతిష్టాత్మక అడుగు పడింది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆసిప్ ) సంస్థ, దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ భాగస్వామ్యంతో జిల్లాలో ఆనందపురం మండలం, తార్లువాడ గ్రామంలో ఏర్పాటు చేయనున్న సెమికండక్టర్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ భూమిపూజ కార్యక్రమం శనివారం ఉదయం జరగనుంది. ఈకార్యక్రమాన్ని భారత >>2

## రూ.17,912 కోట్ల అభివృద్ధి పనులు

### ప్రారంభించనున్న ప్రధాని



**విజయనగరం, జులై 31 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ విజయనగరం జిల్లా భోగాపురంలో రూ.4,727కోట్లతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంను శనివారం ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు వేదికను పంచుకోనున్నారు. విమానాశ్రయ ప్రారంభోత్సవంతో పాటు రాష్ట్రంలో మొత్తం రూ.17,912 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పలు కీలక ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**ఉత్తరాంధ్రకు పారిశ్రామిక కాంతి:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రావడం వల్ల విశాఖతో పాటు పరిసర జిల్లాల్లో పర్యాటక, పారిశ్రామిక, రవాణా రంగాలు ఊపందుకోనున్నాయి. దీనికి తోడుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద రూ.468 కోట్లతో నిర్మించనున్న >>2

# గోదావరి ఉగ్రరూపం

### అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్లు , నది పాడవునా ప్రత్యేక నిఘా

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో, జులై 31:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నదికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీగా వరదనీరు దిగువకు చేరుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. ధవళేశ్వరం ప్రాజెక్టు వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన సందర్భంగా గోదావరి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖతో పాటు జిల్లా యంత్రాంగాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నాయి. వరద పరిస్థితుల దృష్ట్యా ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే వెంటనే సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సేవలు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గర్భిణులు, చిన్నా రులు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మత్స్యకారులు గోదావరిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజె క్టు వద్దకు చేరుతున్న వరద ప్రవాహాన్ని అధికా రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. గోదావరి నీటిమట్టంలో మార్పులను నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలకు అన్ని శాఖలను సిద్ధంగా ఉంచారు. భద్రాచలం వద్ద కూడా గోదావరి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో దిగువ ప్రాంతాలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి వరద ప్రభావం దృష్ట్యా సిద్ధాంతం, నరసాపురం పరివాహక ప్రాంతాలపై కూడా అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. ప్రస్తుతం ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తలేదని అధికారులు >>2



శుక్రవారం ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



## ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల

### 89.22శాతం మంది ఫారాలు సమర్పించారన్న సిఇఒ వివేక్ యాదవ్

**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 3.71కోట్ల మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని ఏపీ ఎన్నికల సంఘం సీఈవో వివేక్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎస్ఐఆర్ ముసాయిదా ఓటరు జాబితాను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఇఒ వివేక్ యాదవ్ మాట్లాడారు. ఈ ముసాయిదా జాబితాను ఎలక్షన్‌కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) నెట్‌యాప్, సిఇఒ వెబ్‌సైట్‌లలో >>2

## హరిత, సౌరశక్తి రంగంలో భారీ పెట్టుబడులు

### రూ.1,44,943 కోట్ల పాజెక్టులు

### 9,367 మందికి ఉపాధి అవకాశాలు

**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హరిత,సౌర శక్తిరంగంలో పెట్టుబడులకు బహుళజాతి సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.ఏపీ ప్రభుత్వంలో తమ పరిశ్రమల స్థాపనకు ఎంవోయూ(ఒప్పందాలు) చోటు చేసుకుంటున్నాయి. సాధారణ పరిపాలన విభాగం నుంచి అందిన సమాచారాన్ని అనుసరించి ఇదే దిశలో ఐటీ రూ.వేల కోట్లు పెట్టుబడులతో స్థాపించేందుకు పరిశ్రమలు ముందుకొచ్చాయి. ఇటీవల రాష్ట్రంలో రూ.1,44,943 కోట్లతో భారీ ప్రాజెక్టుల పెట్టుబడులకు సంబంధించిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు జరిగాయని ప్రభుత్వం తెలిపింది,వీటి ద్వారా సుమారు 9,367 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడుల వరద పారుతోంది. కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండటంతో సంస్థలు అదే దిశగా అడుగులు వేస్తున్నాయి. కాకినాడలో వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ రూ.15 వేల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది.దీనివల్ల 1,500 మందికి ఉపాధి దక్కుతుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో అగస్త్య గ్రీన్ ఎనర్జీ రూ.7,799 కోట్లతో సోలార్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ రూ.1,600 కోట్లతో టాప్‌కాన్ సోలార్ సెల్ ప్లాంట్‌ను స్థాపిస్తోంది. కర్నూలు జిల్లాలో జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్ రూ.1,533 కోట్లతో విండ్, సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంస్థలు అత్యధిక ఆసక్తి చూపుతున్నాయి. మొత్తం పెట్టుబడుల >>2



1 -8pg4_1 -8pg4.qxd 31/Jul/26 11:06 PM Page 1



వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివి తేటలు ఉండీ అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.

న- సి.డబ్ల్యు, వెండైట్

# ఇ-ట్వంటీ ఈక్విటీతో తంటా!

ఇ-20 పెట్రోలు వినియోగంవల్ల వాహనాల మన్నికలో గణనీయమైన మార్పులు, సమస్యలు ఉత్పన్నం కావని సమగ్ర అధ్యయనాల్లో గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తున్నా వాహన వినియోగదారుల్లో సందేహాలు నివృత్తమౌతున్నట్లు లేదు. అంతేకాదు పాతతరం వాహనాల్లో కూడా ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు లేకుండానే ఇ-20 పెట్రోలు వాడుకోవచ్చనీ భరోసా ఇస్తోంది. ఈవిషయాలను కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖల మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం రాజ్యసభలో నిష్కర్షగా వివరించారు. వాహనంలోని లోహ, ప్లాస్టిక్ భాగాలకు నష్టం చేయదని చెబుతున్నారు. మరో తడబాటు ఏమిటంటే 2005 ఏప్రిల్ 1 తర్వాత ప్రవేశ పెట్టిన 2016కు ముందు తయారైన బిఎస్-3 వాహనాలకు రబ్బరుతో తయారైన కొన్ని విడిభాగాలు, గ్యాస్కెట్ల మార్చాల్సి వస్తుందని వారే పేర్కొన్నారు. 'నీట్ పేపర్ లీక్' వ్యవహారంలో తమ మాట నెగ్గించుకున్న కాక్రోచ్ జనతాపార్టీ ఉద్యమానికి మరో ఆయుధం దొరక్కూడదని కేంద్రప్రభుత్వం విస్తృతంగా ఎత్తులు వేస్తోంది. ఈ అంశం మీద తలెత్తిన సందేహాలను తీర్చేందుకు తెహసీన్ పునావాలా నేతృత్వంలో 'టీమ్ భారత్ -ఇ 20' అమలును నిరసిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో నిరసనలు చేపట్టింది. ఈ బృందంతో కేంద్ర పెట్రోలియం నేచురల్ గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పురి చర్చలు జరిపినా ఫలప్రదం కాలేదు. ఇలాంటి చర్చలు ఒక ముందడుగే అయినా ఇరుపక్షాల వాదనల్లో ఎలాంటి మార్పు రాకపోవడం విశేషం. ఈసమావేశంలో టీమ్ భారత్ పెట్టిన షరతులపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. పాత వాహనాల కోసం ఇ-10 పెట్రో లుతోపాటు ప్యూర్ పెట్రోలు కూడా అందుబాటులో ఉం చాలని, ప్రస్తుతమున్న ప్యూర్ పెట్రోలు ధరకే కంటె 20 శాతం తక్కువ ధర ఈ పెట్రోల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఇ-20 పెట్రోలు వాడకమనేది ప్రస్తుతమున్న క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఇంధన విధానంలో సరికొత్త మార్పుగానే భావించాలి. అయితే దాని వినియోగంపై పలువురిలో రకరకాల సందేహాలుతలెత్తాయి. ఇథనాల్‌లో శక్తిసాంద్రత పెట్రోల్ కంటె తక్కువ కావడంతో పాత వాహనాల్లో మైలేజీ కొంత తగ్గే అవకాశం ఉందని వాహనదారుల అంచనా. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వంకూడా అంగీకరించింది. ఇ-20 పెట్రోల్‌తో వాహనాల ఇంధన సామర్థ్యం 2 నుంచి 6 శాతం వరకు తగ్గొచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా వివరించారు. దిగుమతి చేసుకునే ముడిచమురుమీద ఆధారపడటం తగ్గించాలని, రైతులకు ఇథనాల్ మార్కెటింగ్ ద్వారా ప్రయోజనం కల్పించాలని, కార్బన్ ఉద్గారాలను తగ్గించాలనే లక్ష్యా లతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొచ్చింది. ఇథనాల్ కలపడం వల్ల విదేశీ మారక ద్రవ్యం కూడా ఆదా అవుతుందని కేంద్రప్రభుత్వం వాదిస్తోంది. కాలుష్యం తగ్గుతుంది. చెరకు, మొక్కజొన్న, ధాన్యపు వ్యర్థాలవంటి పంటలకు డిమాండ్ పెరుగుతుంది. ఇంధన భద్రతకు ఇదే మూలమని కేంద్ర ప్రభుత్వం నమ్మింది. ఆచరించాలని చూస్తోంది. ఇథనాల్ ధర పెట్రోల్ కన్నా తక్కువకే లభ్యమవుతున్నప్పుడు వినియోగదారునికి భారత తగ్గలే దెందుకనే అన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇంధన భద్రత, రైతుకు ఆదాయం, దిగుమతి వ్యయం అన్ని అంశాలలోనూ మేలైన ప్రయోజనాలున్నాయి. కాగా శాస్త్రీయ ఆధారాలతో ఇ-20 పెట్రోలు వలన ఒనగూరే ప్రయోజనాల విషయంలో వినియోగదారుడు సంతృప్తి పడినప్పుడే పెట్రోలు నుంచి మరో ఇంధనానికి మారే అవకాశముంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఇ-20 పెట్రోల్ వాడకంలో విజయవంతమైతే పర్యావరణ రక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం జరుగుతుందన్న కేంద్రప్రభుత్వం లక్ష్యం నెరవేరినట్లే. అందుకే 2025- 26 నాటికే ఇ-20 ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న సంకల్పంతో కేంద్రప్రభుత్వం ముంద డుగు వేస్తోంది. భారత్ తన చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతులు చేసుకుంటోంది. కొత్త అన్వేషణతో రూపొందిన పెట్రోలు కావడం వల్ల సాలీనా రూ.30వేల కోట్లు విదేశీమారక ద్రవ్యం ఆదా అయ్యే అవకాశముందని అంచనాలున్నాయి. కానీ ఆదిలోనే తలెత్తిన అనుమానా లతో ఇ-20 వాడకం పూర్తిస్థాయిలో వినియోగానికి ఏర్పాట్లు చేసుకోలేకపోతోంది. దేశీయంగా ఇథనాల్ డిస్టిలరీల ఏర్పాటుతో పారిశ్రామిక ప్రగతిసాధ్యమై గ్రామాల్లో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇ-20 ప్రభావాన్ని మదింపు చేసేవిషయంలో ఇథనాల్ ఉత్పత్తికి ఇప్పుడున్న వ్యవసాయఉత్పత్తులు సరిపోతాయి. బయో ఫ్యూయెల్ కంపెనీలకు మంచి ధర గిట్టుబాటవుతుంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం కాగలదు. ఇథనాల్ కాలినప్పుడు వచ్చే కార్బన్ ఉద్గారాలు బహుతక్కువే. ఇథనాల్ క్యాలరీ విలువ పెట్రోల్ కంటే తక్కువ. ఇథనాల్ వాడితే 6శాతం నుంచి 8శాతం వరకు తగ్గుతుందని ఆటోమొబైల్ నిపుణుల అంచనా. ఇథనాల్ తేమను పీల్చుకుంటుంది. కావున ఇంజిన్ తుప్పుపట్టే అవకాశంతో కాలం మన్నిక తగ్గుతుంది. ఇథనాల్ ఉత్పత్తికి నీరు కావాలి. ఒక లీటర్ ఇథనాల్‌కు రెండువేల లీటర్ల తీరు వృథా అని నిపుణులు అంటున్నారు. వాహన మైలేజీ తగ్గుతుంది. పైగా పశ్చిమాసియా యుద్ధ తరుణంలో పెట్రోలు ధర పెంచలేదంటే దానికి ఇథనాల్ మిశ్రమం తోడవడం వల్లనేనని కేంద్రం ప్రత్యేకంగా వివరిస్తోంది. కాగా కనుక ఈ-20 ధర సాధారణ పెట్రోల్ ధర తగ్గించగలిగితే ప్రభుత్వ విధానానికి వాహనదారులు జై కొడతారు. ఈ వివాదం ఎంత త్వరగా పరిష్కారమైతే అంత మంచిది.



అన్నీ మన మేలుకోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

జెఫర్సన్



తన కోపాన్ని అదుపులో పెట్టుకోలేనివాడు తన మనస్సును, శరీరాన్ని కూడా అదుపు చేయలేడు.

బైరన్

## ప్రజావాక్కు



### పోస్టులు, వయసు పెంచాలి

తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగాలలో ఖాళీల సంఖ్య పెంచుతూ వయస్సు కూడాపెంచాలి. పోలీస్ డిపార్ట్మెంట్‌లో జనరల్‌గా ఎస్సై వయస్సు38కానిస్టేబుల్ వయస్సు 35 ఉండే ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎస్సై 35 కానిస్టేబుల్ 32 ఇవ్వడం జరిగింది. దీనిని మూడు సంవత్సరాలుపెంచాలి.దాదాపు మూడు సంవత్సరముల కాలయాపన వల్ల నోటిఫికేషన్ లేకపోవడంతో కొంత మంది అభ్యర్థుల వయస్సు పెరిగింది దానిపైనే దృష్టి సారించిన విద్యార్థులు అయోమయంలో పడ్డారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ పోలీస్ అభ్యర్థుల వయస్సు పెంచాలని కోరుతూ అదే విధంగా పోస్టుల సంఖ్య పెంచాలి. రుణాత్మక మార్కులు తగ్గించి దానికి సరిపడా కటాఫ్ మార్కులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరుస్తూ ఉద్యోగ నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఇ ఫైలింగ్ గడువు పెంచాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ ఇ ఫైలింగ్గడువు తేదీని పొడగించాలి. ఆధార్, ఫాన్ కార్డ్, స్పెలింగ్ మిస్టేక్‌లు ఈ కెవైసి,ఆధార్ లింకేజి వంటి సమస్యలు, మీ సేవా టైమింగ్, సర్వర్ బిజీ, వంటి సమస్యలు ఉన్నాయి. వికలాంగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. సెలవులు దొరకడం లేదు. ఆఫీస్‌ల చుట్టూ తిరగడం జరుగుతుంది. చాలా ఇబ్బందిగా మానసిక సమస్యగా ఉంటుంది. కనుక ప్రభుత్వం ఇఫైలింగ్ గడువు తేదీ జులై 31కి బదులుగా డిసెంబర్ 31 వరకు పొడగించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగంకేవలం వినోదసాధనం మాత్రమే కాదు, అది ఆర్థికవ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ,మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యలవల్ల పర్యాటక రంగం తన పూర్తిసామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్ల నిర్మించడమే కాకుండా, మెరుగైన రవాణా, పారిశుద్ధం,భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### జెన్‌జీ ఉద్యమం

జెంజీ ఉద్యమం ఒక ఆశ రేఖఎందుకంటే ప్రతిపక్షం చేయలేని పని అది చేసింది కాబట్టి. అయితే ఉద్యమ జ్వాలలు ఇప్పుడే మొదలు కాలేదు. జీగ్నేష్‌మేవాని నుండి కొనసాగుతున్నాయి. అయితే ప్రజల నిరసన ఉన్నత స్థాయికి చేరింది. ఆ పర్యావసనాలు నేడు జెంజి ఉద్యమంలో కనపడ్డాయి. అయితే ఇంతటితో జెంజి ఉద్యమ జ్వాలాలు ఆగిపోకూడదు. ఎందుకంటే దేశంలో రాజకీయ పార్టీల మీద నమ్మకం ఈ యువత కోల్పోయింది. ఈ పర్యావసనలు కూడా మోడీని ఎత్తుకున్న మధ్యతరగతి ప్రజలు ఈ ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనడం చూడొచ్చు. అందుకే ప్రభుత్వం పరిస్థితి చెయ్యిదాటిపోనియకుండా ప్రధాన్ రాజీనామాతో ముందుకు వచ్చింది. అయితే ప్రధాన్ రాజీనామాతో ఈ వ్యవహారం ముగిసిపోలేదు. విద్యార్థులకు పారదర్శకమైన పరీక్ష విధానం అమలు అవుతుంది అని. నమ్మకం కలిగించడం ముఖ్యం అప్పుడే ఈ జ్వాలాలు ఏమైనా తగ్గే అవకాశం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### మత భావజాలం

హిందుస్థాన్, పాకిస్థాన్, కిజికిస్థాన్, ఉజిబెకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ ఇవన్నీ ఒకానొక కాలంలో ఒకే ప్రదేశం. పాకిస్థాన్ అంటే పవిత్రమైన స్థలం అనిఅర్థం. పాపం ప్రజలు మూర్ఖపు భావజాలంతో మిగతా మనుషులను అసహ్యించుకొని చంపాలి చావాలి అనే భావజాలంతో పేదరికంతో చచ్చిపోతున్నారు. హిందుస్థాన్‌లో ముక్కోటి దేవతలు ఉండేవారు.నిజంగా హిందువులు దేవతలు దేవుళ్లే ప్రతి హిందువు ఒక దేవుడు ఒక దేవత.నాకు ఒక కోరిక భగవంతుడు కనిపిస్తేకోరుతాను. కుల వృత్తులు నశించాయి.మత భావజాలం మతమోఢ్యం నశించాలి. రిజర్వేషన్లు లేని రోజులు ప్రభుత్వ రంగంలో రావాలి. డేరా బాబాలు,కపట సన్యాసులు వాళ్ళ ఆశ్రమాలను ప్రభుత్వాలకు అప్పజెప్పిపాకీపని చేయాలి.అది పవిత్రమైన పనిగా వారుభావించేలాంటిసద్బుద్ధివారికిభగవంతుడు ప్రసాదించాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### మనిషి నడవడం అలవర్చుకోవాలి

మనిషి కనీసం రోజుకు రెండు నుండి మూడు మైళ్ళ దూరం నడిస్తేనే నిజ జీవితంతోపాటు భవిష్యత్ జీవితంలో ఆయురారోగ్యాలతో జీవించవచ్చు.నేడు అధునాతన సాంకేతికత వాహనాలు కలిగి ఉండడం వలనమనిషి అసలు రోజుకు కిలోమీటరు అయిన నడవలేకపోతున్నాడు. కావున వీలైనంత వరకు నడవాలని వైద్యులు సూచిస్తున్నారు.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఇంకెన్నాళ్లీ కంచి గరుడసేవ?

**అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి,అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలు కాదు. నాయకులే. పేర్లు రాసి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ, వారెవరో? వారి చరిత్ర ఏమిటో? ప్రజలకు తెలియంది కాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలనేతలు మనసుపెట్టి ఆలోచించాలి. పార్టీనే నమ్ముకుని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండాలు మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నామినేటెడ్ పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారివారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితిఎలా ఉంటుందో ఆలోచించాలి. కార్యకర్తల్లోనిరాశా నిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియందికాదు. కార్యకర్తలు లేనిపార్టీ పునాదులు లేని భవనాల్లాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'కూడు గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్టుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, పార్టీ సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్ లంటారు, శిక్షణా తరగతులంటారు, పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు, బహిరంగ సభలకుజనాన్ని తరలించుకురావాలంటారు. ఇప్పుడు కొత్తగా ఓట్ల పరిశీలన, నమోదు తదితర కార్యక్రమాలను అప్పగించారు. ఇలా ఒక్క టేమిటి యేడాది పొడుగునా ఏదో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేక పోయినా జీతభత్యం లేని ఈ కంచిగరుడ సేవ ఇంకెన్నాళ్ల నుకునేవారి సంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువ శ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నదే సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. అయినా ఏనాటికైనా తమ సేవలనుగుర్తించకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో కొందరు కార్యకర్తలకు చిన్న చితక కాంట్రాక్టులు దక్కేవి. కొంతలో కొంత ఖర్చులను పూడ్చుకునేవారు. ఇప్పుడా పరిస్థితులు లేవు. ఉన్నత స్థాయిలోనే పర్సెంటేజీలు నిర్ణయమైపోతున్నాయి. ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించిన వారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్ల మెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రు లుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులను అధిష్టించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయ కులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం సంపాదించుకోగలిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు రాష్ట్రం వచ్చిన తర్వాత మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదగడమే కాదు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చోటు సంపా దించుకున్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని కొందరు కార్యకర్తలు ఏళ్ల తరబడి జెండాలు మోస్తూ నాయ కత్వం ఇచ్చిన ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా? అవకాశం ఉన్నప్పుడు నామినేటెడ్ పదవుల్లో తమ తమ స్థాయిని బట్టి నియమించకపోతారా? అనేదే వారి ఆశ, ఆరాటం. కానీ పరిస్థితులు మారిపోయాయి. దాదాపు అన్ని పార్టీల్లోనూ క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేస్తున్న కార్యకర్తలను విస్మరి స్తున్నారేమోననిపిస్తున్నది. పార్టీల పరంగా సిద్ధాంతాలు, కొన్ని మార్గదర్శకాలను రూపొందిస్తున్నా అందులో తమకు ఎలా లాభం, అవకాశాలు దక్కించుకోవాలనేఆరాటం అధికశాతం నేతల్లో కన్పిస్తున్నది. అందుకే యువతకుప్రాధాన్యత అంటే తమ కుమారులనో, అల్లుళ్లనో కొందరు నేతలు ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లనో చెబుతున్నారు. రానురాను రాజకీయ వారసులు ఎక్కువైపోతున్నారు. చివరకు సర్పంచ్ పదవులను కూడా వదిలిపెట్టడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్‌లో కూడా కనుచూపుమేరలో అవకా

ఒక్క మాట

శాలు, పెద్దపెద్ద పదవుల సంగతి దేవుడెరుగు.వార్డుమెంబర్లు లాంటి చిన్న పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. కార్యకర్తలందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవం కావొచ్చు. కానీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం ఇటీవల కాలంలో పెరిగిపోతుండడం దురదృష్టకరం. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపిక చేసే రోజులకు కాలం చెల్లిపోయింది. దాదాపు ప్రతిపార్టీ కూడా గెలుపు గుర్రాలకోసమే అన్వేషిస్తున్నారు. ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తిఉందా? కుల బలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్ప ప్రజలకు, పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక ఖరీదైన వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం,ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఈ విషవలయంలోకి ప్రవేశించగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆ వైపు కన్నెత్తి చూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధం లేనివారు నేరుగా మంత్రులైపోతున్నారు.ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచ్ పదవి కూడా లక్షలాది రూపాయల డబ్బు, మద్యం వెచ్చించాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతి మించిపోతున్నది. రాత్రికి రాత్రి పార్టీలు మార్చే దుస్సంప్రదాయం కూడా విస్తరిస్తున్నది. ప్రత్యర్థి పార్టీలో ఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీ మార్చి అధికారం వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రజాసేవ కోసమే తాము అధికార పార్టీలోకి మారుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ఇలా నేతలు పార్టీలు మారినపుడు కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. వారితోపాటు పార్టీ మారితే కొత్త పార్టీలో అక్కడ ఉన్న కార్యకర్తలతో ఇబ్బందులు. ఇక్కడ ఉంటే కొత్త నాయకునితో మరోరకం కష్టాలు. ఈ శిక్షణలు, సిద్ధాంతాలు, మానిఫెస్టోలు ఎందుకు అనే అనుమానాలు రాక తప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజాసేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ పార్టీ పరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. కేవలం అధికారం కోసం కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించే వారే లేకుండా పోతున్నారు. దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని పార్టీ ద్వారా పదవులు, అనుభవించి లక్ష్మీపుత్రులుగా మారిన వారు కూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. ఇక క్రమశిక్షణ అన్నది చాలా పార్టీలు ఏనాడో మరచిపోయాయి. పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడే కదా అని సర్దుకుపోతే మళ్లీ మళ్లీ ఇలాగే జరుగుతుంటుంటాయి. ప్రజల దృష్టిలో పార్టీ చులకన అవుతుంది. ఇంటి దీపం అనిముద్దు పెట్టుకుంటే మూతి కాలక తప్పదనే విషయాన్ని విస్మరించకూడదు. క్రమశిక్షణలో విఫలమై, ప్రజలకు దూరమైన పార్టీల నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చింది. ప్రతి నాయకుడి కదలికలను, ప్రవర్తన చర్యలను ప్రజలు వెయ్యి కళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి, అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలు కాదు. నాయకులే. పేర్లు రాసి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ,వారెవరో? వారి చరిత్ర ఏమిటో? ప్రజలకు తెలియంది కాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. పార్టీనే నమ్ముకుని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండాలు మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మం కాదు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నామినేటెడ్ పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారివారసులనో అందలం ఎక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితిఎలా ఉంటుందో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలు లేనిపార్టీ పునాదులు లేని భవనాల్లాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. ●

# నిరసనల నుంచి నిర్మాణాత్మక మార్పు వైపు..

సురేష్ కాలేరు

ప్రజాస్వామ్యంలో నిరసన అనేది బలహీనతకు కాదు, బలానికి చిహ్నం. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే అత్యంత శాంతియుతమైన ప్రజాస్వామ్య సాధనం అది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన విద్యార్థి సంఘాలు, యువజన వర్గాలు, పౌరసంఘాలు పాల్గొన్న నిరసనలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. అయితే ఏ నిరసన గురించి మాట్లాడినా వాస్తవాలు, విమర్శలు, రాజకీయ ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు ఈ నాలుగు కోణాల్లో సమగ్రంగా విశ్లేషించడం అవసరం. విద్యార్థి ఉద్యమాల చరిత్రను పరిశీలిస్తే, దేశ సామాజిక, రాజకీయ పరిణామాల్లో వాటి పాత్ర ఎంతో కీలకమైనది. అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలో లోపాలు, పరీక్షల పారదర్శకత, అవకాశాల్లో సమానత్వం వంటి అంశాలపై యువత స్వరం వినిపించడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి సంకేతం. సమాజంలో కనిపిస్తున్న సమస్యలను ప్రశ్నించడం, ప్రభుత్వాలను జవాబుదారీగా నిలబెట్టడం ప్రజల రాజ్యాంగబద్ధ హక్కు. అయితే ప్రతి ఉద్యమం వెనుక ఉన్న సదుద్దేశాన్ని గుర్తించడంతో పాటు, దాని అమలు విధానాన్ని కూడా పరిశీలించాలి. నిరసనలు శాంతియుతంగా, చట్టబద్ధంగా సాగితే ప్రజల మద్దతు లభిస్తుంది. కానీ హింస, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, ప్రజల సాధారణ జీవితానికి ఆటంకం కలిగితే అసలు లక్ష్యం మరుగున పడే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో విభేదాలను వ్యక్తపరచే హక్కు ఉన్నట్లే, ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత కూడా ప్రతి పౌరుడిపై ఉంది. ఇటీవలి ఆందోళనలపై వచ్చి న విమర్శల సారాంశం కూడా ఇదే. కొన్నివర్గాలు ఉద్యమా లను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నాయనే ఆరోపణలు వినిపించాయి. మరోవైపు, ప్రభుత్వం ప్రజల ఆందోళనలను ప్రారంభ దశలోనే సానుకూలంగా స్వీకరించి, పారదర్శక సంభాషణకు అవకాశం కల్పించి ఉంటే ఉద్రిక్తతలు తగ్గేవని కూడా పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో సంభాషణ ఎప్పుడూ ఘర్షణ కంటే శ్రేయస్కరం. దేశ ప్రయోజనాల దృష్ట్యా మరో అంశాన్ని కూడా విస్మరించరాదు. ప్రతి ప్రజా ఉద్యమంలో తమ స్వప్రయోజనాల కోసం చొరబడే అవకాశవాద శక్తులు ఉండే అవకాశం ఉంటుంది. హింసను ప్రోత్సహించడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, జాతీయ సమగ్రతను దెబ్బతీసే చర్యలకు పాల్పడటం వంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదు. అయితే ఇటువంటి ఆరోపణలు ఎవరిపైనా ఆధారాలు లేకుండా చేయడం కూడా సమంజసం కాదు. దేశ భద్రతను కాపాడటం ఎంతముఖ్యమో, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. విద్యార్థి ఉద్యమాలకు కూడా కొన్ని ఆత్మపరిశీలనలు అవసరం. సమస్యలను మాత్రమే ప్రస్తా వించడం కాకుండా, వాటికి ఆచరణ సాధ్యమైన ప్రత్యా మ్నాయాలను కూడా ప్రతిపాదించాలి. విధానాలపై అధ్య యనం, గణాంకాలతో కూడిన చర్చ, నిపుణులతో సంభా షణ, చట్టబద్ధమైన నిరసన పద్ధతులు ఇవే ఉద్యమాలకు మరింత విశ్వసనీయతను తెస్తాయి.సోషల్ మీడియా ప్రచా రం కంటే ప్రజల విశ్వాసమే ఒక ఉద్యమానికి నిజమైన బలం. ప్రభుత్వం కూడా విమర్శలను శత్రుత్వంగా కాకుం డా ప్రజాభిప్రాయంగా స్వీకరించాలి. యువత ప్రశ్నలను వినాలి. నియామకాలలో పారదర్శకత, విద్యారంగ సంస్కరణలు, ఉపాధి అవకాశాల విస్తరణ,అవినీతిపై కఠిన చర్యలు వంటిఅంశాల్లో వేగంగా స్పందిస్తే అసంతృప్తి తగ్గుతుంది. సమర్థవంతమైన పాలనకు ప్రజల విశ్వాసమే పునాది. దేశానికి ఈరోజు అవసరమైనది కేవలం ఉద్యమాల పరంపర కాదు. సమూల మార్పుకు దారితీసే నిర్మాణాత్మక దృక్పథం. దేశం ముందుకు సాగాలంటే యువత ప్రశ్నించాలి,

# అసమానతల అగాధంలో ఆర్థికాభివృద్ధి!



జీ. శ్రీలత

భారత్ ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ప్రశంసలు అందుకుంటోంది. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థదిశగా అడుగులు వేస్తున్న దేశంగా అంతర్జాతీయ వేదికలపై భారత్ పేరు మారుమోగుతోంది. స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. కోట్లాది మంది డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు అవుతున్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్‌ను భవిష్యత్తు శక్తిగా అభివర్ణిస్తున్నారు. అయితే ఈ మెరుపుల వెనుక దాగి ఉన్న మరో చేదు వాస్తవాన్ని 360 వన్ వెల్త్ క్రియేటర్స్ లిస్ట్ 2026 బయట పెట్టింది. దేశంలో కనీసం రూ.425 కోట్లకు పైగా సంపద కలిగిన వారి సంఖ్య కేవలం 3,040 మంది మాత్రమే.కానీ వారి చేతుల్లో ఉన్న మొత్తం సంపద విలువ ఏకంగా రూ. 104 లక్షల కోట్లు. మరోవైపు భారత జనాభా దాదాపు147 కోట్లకు పైగా ఉంది. అంటే కోట్లాది మంది ప్రజలు జీవనోపాధి కోసం పోరాడుతుండగా, అత్యంత స్వల్ప సంఖ్యలో ఉన్న వ్యక్తుల చేతుల్లో అపారమైన సంపద కేంద్రీకృతమవుతోంది. ఈ గణాంకాలను కేవలం ధనవంతుల జాబితాగా మాత్రమే చూడలేం. ఇవి దేశంలోని ఆర్థిక అసమానతఎంత తీవ్రంగా పెరుగుతోందో చెప్పే సంకేతాలు. సంపద సృష్టి అనేది తప్పు కాదు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారు. వారు పరిశ్రమలు స్థాపిస్తారు, ఉపాధి కల్పిస్తారు, పన్నులు చెల్లిస్తారు, ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తారు. కాబట్టి సంపదను సృష్టించడం లేదా విజయవంతమైన వ్యాపారాలను నిర్మించడం ఎవరూ తప్పుబట్టాల్సిన విషయం కాదు. అయితే సమస్య ఎక్కడ ప్రారంభమవుతుందంటే, దేశ సంపదలో గణనీయమైన భాగం అతి కొద్దిమంది చేతుల్లోనే నిలిచిపోవడం. సంపద సమాజంలో సమతుల్యంగా చలామణి కాకపోతే ఆర్థిక వ్యవస్థలో అసమానతలు మరింత తీవ్రమవుతాయి. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్నివర్గాలకు చేరకపోతే, దేశ వృద్ధి గణాంకాలు ఎంత ఆకర్షణీయంగా కనిపించినా సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు కనిపించదు. నివేదికలో మరో ముఖ్యమైన అంశం కూడా ఉంది. అగ్రస్థానంలో ఉన్న 100 కుటుంబాల చేతిలోనే రూ.76.5 లక్షల కోట్ల సంపదఉంది. అందులో సగానికి సమానమైన సంపద కేవలం తొలి పది కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. ఇది సంపద పంపిణీలో ఉన్న తీవ్ర అసమానతను స్పష్టంగాచూపిస్తోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో తొలి తరం పారిశ్రామికవేత్తల సంఖ్య పెరగడం, యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం, మహిళల భాగస్వామ్యం పెరగడం వంటి పరిణామాలు సానుకూల సంకేతాలే. కొత్త ఆలోచనలతో వ్యాపా




రాలు ప్రారంభించి సంపద సృష్టిస్తున్న యువత దేశ భవిష్యత్తుకు ఆశాకిరణం. అయితే అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, విద్యా అసమానతలు, ఆరోగ్య సేవల కొరత, పోషకాహార లోపంవంటి సమస్యలు ఇంకా తీవ్రంగానే కొనసాగుతున్నాయి. దేశంలో లక్షలాది మంది యువకులు ఉన్నత విద్య పూర్తి చేసినప్పటికీ తగిన ఉపాధి అవకాశాలు దొరకడం లేదు. అనేక కుటుంబాలు కనీస వైద్య సేవల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు. పట్టణాల్లో జీవన వ్యయం పెరుగుతోంది. గ్రామాల్లోఆదాయ వనరులు పరిమితంగానే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కొద్ది మంది వద్ద మాత్రమే అపార సంపద పేరుకుపోవడం సహజంగానే సామాజిక చర్చకు దారితీస్తుంది. ఆర్థిక అసమానత పెరిగిన ప్రతి దేశంలో సామాజిక అసంతృప్తి కూడా పెరిగిన ఉదాహరణలు చరిత్రలో ఉన్నాయి.అవకాశాల్లో అసమానత, విద్యలో అసమానత, ఆరోగ్య సేవల్లో అసమానత, ఆదాయంలో అసమానతలు కలిసివస్తే సామాజిక స్థిరత్వంపైనా ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఈ అంశాన్ని కేవలం రాజకీయ కోణంలో కాకుండా దేశ దీర్ఘకాలిక అభివృద్ధి కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కేవలం సంపద సృష్టికి అనుకూల వాతావరణం కల్పించడం మాత్రమే కాదు. ఆ సంపద ఫలాలు సమాజంలోని విభిన్న వర్గాలకు చేరేలా విధానాలు రూపొందించడం కూడా అంతే ముఖ్యమైనది. నాణ్యమైన ప్రభుత్వ విద్య, అందుబాటులో ఆరోగ్య సేవలు, నైపుణ్యాభివృద్ధి, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యవసాయానికి విలువ ఆధారిత మార్కెట్లు, గ్రామీణ ఉపాధి, సామాజిక భద్రత వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే పన్నులవ్యవస్థ పారదర్శకంగా ఉండాలి. పన్ను ఎగవేతను కట్టడి చేయాలి. నల్లధనాన్ని నిరోధించాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక సహకారం పెంచాలి.యువతకు స్టార్టప్ అవకాశాలు విస్తరించాలి. ప్రాంతీయ అసమానతలను తగ్గించే పెట్టుబడులను ప్రోత్సహించాలి. ఈ చర్యల ద్వారా మాత్రమే సంపద మరింత విస్తృతంగా సమాజంలో చలామణి అవుతుంది. భారత్‌లో ఆర్థిక సంస్కరణలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో ప్రారంభమయ్యాయి. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు కూడా వాటిని కొనసాగించాయి. వివిధ రాజకీయ పార్టీల పాలనలో ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదిగినప్పటికీ, అదే సమయంలో సంపద కేంద్రీకరణ కూడా పెరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్ల ఇది ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదు. దీర్ఘకాలిక విధానాల ప్రభావాన్ని సమీక్షించాల్సిన జాతీయ అంశం. ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన ఆర్థిక వ్యవస్థ లు పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు సామాజిక భద్రతను కూడా బలోపేతం చేశాయి. అభివృద్ధి, సమాన అవకాశాలు రెండూ కలిసే ముందుకు నడిచినప్పుడు మాత్రమే సమాజంలో స్థిరత్వం ఏర్పడుతుంది. భారతదేశంకూడా అదే సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉంది.సంపద సృష్టిదేశానికి అవసరం. కానీ ఆసంపద సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడితేనే అది నిజమైన అభివృద్ధి అవుతుంది. కొద్దిమంది సంపన్నుల విజయగాథలతో పాటు కోట్లాది సామాన్య కుటుంబాల జీవితాల్లో కూడా ఆశాకిరణం కనిపించినప్పుడే భారత అభివృది పూర్తి అవుతుంది.లేకపోతే ఆర్థికవృద్ధి గణాంకాలు పెరిగినా,సామాజిక అసమానతలుదేశ

1MN 5 PG-GNT_1MN 5 PG-GNT.qxd 31-07-2026 PM 10:15 Page 1



# ఉచిత ప్రాథమిక ఉర్దూ ఆన్‌లైన్ కోచింగ్ తరగతులు

**గుంటూరు విద్య, జూలై 31, ప్రభాతవార్త:** ఉర్దూ భాషను నేర్చుకోవాలనుకునే విద్యార్థులు, యువత మరియు ఆసక్తి గల ప్రతి ఒక్కరు ఆగస్టు ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న ఉచిత 30 రోజుల ప్రాథమిక ఉర్దూ ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ ఉర్దూ భాష స్పెషల్ ఆఫీసర్ షేక్ నాగూర్ వలి తెలిపారు. ఈ కోచింగ్ ద్వారా ఉర్దూ భాషలో చదవడం, రాయడం, మాట్లాడడం వంటి ప్రాథమిక అంశాలు సులభంగా బోధించబడతాయి. ఉర్దూ మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. ఈ భాషను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు విద్య మరియు ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. ఇంటర్మీడియట్ స్థాయిలో ఉర్దూను చదవడం ద్వారా విద్యార్థులు తమ మాతృభాషను పరిరక్షించుకోవడంతో పాటు ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలలో కూడా ముందుకు సాగగలరనీ వెల్లడించారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: షేక్. నాగూర్‌వలి. సెల్ నెంబర్ 9885139827 స్పెషల్ ఆఫీసర్ ఉర్దూ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆంధ్ర ప్రదేశ్ వారికి ఫోన్ చేసి సందేహాలు నివృత్తి మరింత సమాచారం కొరకు సంప్రదించవచ్చు అని తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.



# నిబద్ధతకు మరింత బలం మలబార్...

## ప్రముఖ క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోని

**గుంటూరు విద్య, జూలై 31, ప్రభాతవార్త:** ఈ భాగస్వామ్యం పారదర్శకత, బాధ్యతాయుత వ్యాపార విధానాలు మరియు వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చే విలువల పట్ల మలబార్ తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందనీ ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు ఎం ఎస్ ధోని అన్నారు. మలబార్ కు ఎం ఎస్ ధోని బ్రాండ్ అంబాసిడర్ గా నియమితులైన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎస్ ధోని తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు. ఎలాంటి దాగి ఉన్న ఛార్జీలు లేకుండా పారదర్శక ధరల విధానం, హామీతో కూడిన బైబ్యాక్, జీవితకాల నిర్వహణ, ఉచిత బీమా, అత్యుత్తమ విలువ కలిగిన ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు మరియు బాధ్యతాయుత సోర్సింగ్ విధానాలు ఉన్నాయి. వీటి ద్వారా వినియోగదారులు పూర్తి విశ్వాసంతో ప్రతి కొనుగోలు నిర్ణయం తీసుకోగలుగుతారు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన క్రీడా ప్రముఖుల్లో ఒకరైన ఎంఎస్ ధోనీ, అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత జట్టును ఐసీసీ నిర్వహించే మూడు వైట్‌బాల్ టోర్నమెంట్‌లలోనూ విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్. నిజాయితీ, స్థిరత్వం మరియు వినయానికి ప్రతీకగా నిలిచిన ఆయన, 1993లో స్థాపించబడినప్పటి నుంచి గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్‌ను నిర్వచిస్తున్న విలువలకు ప్రతిరూపంగా నిలిచిందన్నారు. ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం. పి. అహమ్మద్ మాట్లాడుతూ ఎంఎస్ ధోనీ తన నిజాయితీ, క్రమశిక్షణ మరియు స్థిరమైన ప్రదర్శన ద్వారా కోట్లాది మంది గౌరవం, విశ్వాసాన్ని సంపాదించారు. ఆ విలువలు మా సంస్థ విలువలతో గాఢంగా అనుసంధానమై ఉన్నాయి. ఆయనను మలబార్ కుటుంబంలోకి ఆహ్వానించడం మాకు ఎంతో ఆనందంగా ఉందనీ పేర్కొన్నారు. ఆ మేరకు గుంటూరు షోరూమ్ ఇంచార్జి అద్వైత్ మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ లు విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు.



## వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్శిటీలో వర్క్‌షాప్

**గుంటూరు విద్య, జూలై 31, ప్రభాతవార్త:** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్శిటీ నందు సిఎస్ఎమ్ మరియు సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో "అప్లికేషన్స్ ఆఫ్ యాక్సిలరేటెడ్ డేటాసైన్స్ యూజింగ్ ఎన్విడియా" అంశంపై అధ్యాపకులు, విద్యార్థులకు మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించినట్లు వివిఐటియూ ప్రొఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్విడియా యూనివర్శిటీ అంబాసిడర్ మరియు ఇస్రో ప్రతినిధి పి. క్రిష్ణాంజనేయులు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ రంగాలలో వస్తున్న అత్యధునిక సాంకేతిక మార్పులు, ఎన్విడియా ర్యాపిడ్స్ టూల్స్ ద్వారా డేటా ప్రాసెసింగ్ వేగాన్ని పెంచడంపై ప్రాక్టికల్ ప్రాజెక్టులతో కూడిన శిక్షణను అందించారు. ఈ సందర్భంగా క్రిష్ణాంజనేయులు మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో సాంకేతిక రంగానికి ఏఐ, డేటా సైన్స్ ఎంతో కీలకమైనవని అన్నారు. ఎన్విడియా ర్యాపిడ్స్ ఉపయోగించడం ద్వారా డేటా ప్రాసెస్ చేసే వేగం పెరగడం, తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో ఉన్న డేటాపై విశ్లేషణ సులువవడం వంటి అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కోట్ల సంఖ్యలో ఉండే బ్యాంక్ లావాదేవీలలో ఎన్విడియా ర్యాపిడ్స్ ఉపయోగించి డేటాను క్షణాల్లో విశ్లేషించి సైబర్ మోసాలను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను సూచించవచ్చని తెలిపారు. వాతావరణ అంచనాలకు వేగవంతమైన విశ్లేషణ, ట్రాఫిక్ నిర్వహణ, డెలివరీ మార్గాల కేటాయింపుకు ఎన్విడియా ర్యాపిడ్స్ దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డా వై. మల్లికార్జున రెడ్డి, సిఎస్ఈ విభాగాధిపతి డా వి. రామచంద్రన్ భట్టాచార్య, సిఎస్ఎమ్ విభాగాధిపతి డా జి. సంజయ్ గాంధీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## 396 జీఓ కారణంగా దస్తావేజు లేఖర్ల వృత్తికి గండి

మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో తీసుకు వచ్చిన 396 జీఓ వలన తర తరాలుగా ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి గండి పడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. జీఓ నెంబర్ 396 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మంగళగిరి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుంచి మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎదుట పెన్‌డౌన్ పేరిట దస్తావేజు లేఖరులు నమ్మ నిరాహారదీక్షను విషయం విధితమే. శుక్రవారంతో ఆ నిరసన 12వ రోజుకు చేరింది. ఈ నమ్మ శిబిరాన్ని బుర్రముక్కు వేణుగోపాల్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, దస్తావేజు లేఖరులు అంటే ఫార్మాట్ పూర్తి చేసేవారు కాదు అని, పూర్తి స్థాయిలో పరిశీలించి, డాక్యుమెంట్ తయారు చేస్తారని వీరికి ఎంతో నైపుణ్యం కావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకు వస్తున్న ఫ్రంట్ ఆఫీసుల వలన ఇందుకు భిన్నంగా జరుగుతుందని తెలిపారు. కక్షి దారుల ఆస్తులకు సంబంధించి ఇంకా కోల్పోవాల్సిన ప్రమాదం కూడా వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు దస్తావేజు లేఖర్లతో పాటు, వారిపై ఆధార పడిన కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వీటన్నింటిని పరిధిలోకి తీసుకుని 396 జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. దస్తావేజు లేఖర్ల నమ్మకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మంగళగిరి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం సెక్రటరీ పుల్లా కృష్ణ మాట్లాడుతూ, తాము కక్ష దారుల ఇంటికి వెళ్లి ఆస్తులకు సంబంధించి వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, డాక్యుమెంట్ ను తప్పులు లేకుండా రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫ్రంట్ ఆఫీసులలో అరగంటలోనే డాక్యుమెంట్ తయారు అవుతుందని అంటున్నారని అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అరగంటలో డాక్యుమెంట్ తయారు చేస్తే అనేక తప్పులు బట్ట బయలవుతాయని ఫలితంగా కక్ష దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, జీఓకు మాత్రమే వ్యతిరేకమని అన్నారు. జీఓ ను ఉపసంహరించే విషయంలో కూటమి పార్టీల్లోని ప్రముఖులను కలిసి తమ ఆవేదనను వివరిస్తున్నట్లు చెప్పారు. తమ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తాము ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవల్లి శివయ్య, సెక్రటరీ మండవ పుల్లా కృష్ణ, గుంటూరు జిల్లా జాయింట్ సెక్రటరీ మక్కెన ప్రకాష్ బాబు, షేక్ ఈసా, అమ్మిశెట్టి వెంకటేష్, రంగిశెట్టి శ్రావణ్, పడిదాసు, ఏ ప్రకాష్ రెడ్డి, తిరుపతిరావు, సుధీర్ బాబు, గడ్డం శ్రీనివాసరావు, రామారావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఎస్సై పై వైసీపీ నేతల దాడి హేయం, బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**గుంటూరు, జూలై 31,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్సై ప్రవళికపై వైసీపీ నాయకులు చేసిన దాడి, అనుచిత ప్రవర్తన వైసీపీ పోలిటిక్స్ కు నిదర్శనమని, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శ్రీమతి గళ్లా మాధవి తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని అమలు చేసే పోలీసు అధికారిపైనే చేతులు వేసి ఇబ్బందులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ మహిళా ఎస్సై పై జరిగిన దాడి కేవలం ఒక పోలీసు అధికారిపైనే కాకుండా చట్టవ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. విధుల్లో ఉన్న మహిళా అధికారి పై వైసీపీ నేతలు వ్యవహరించిన తీరు పూర్తిగా అనుచితమైందని, మహిళల పట్ల వారి వైఖరిని బయటపెడుతోందని విమర్శించారు.మహిళల గౌరవం, భద్రత గురించి మాట్లాడే వైసీపీ నాయకత్వం ఈ ఘటనపై ప్రజలకు సమాధానం చెప్పాలని గళ్లా మాధవి డిమాండ్ చేశారు. మహిళా ఎస్సైపై చేతులు వేసి, విధులకు ఆటంకం కలిగించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని అన్నారు.జగన్ రెడ్డి ఈ ఘటనలో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలవాల్సిన జగన్ మోహన్ రెడ్డి, నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిని పరామర్శించడం విచారకరమని ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు.



గుంటూరు వార్త



# ప్రధానమంత్రి పర్యటన లక్ష్యంగా జగన్ పరామర్శ కుట్ర

### ఉత్తరాంధ్రలో అల్లర్లు సృష్టించాలనే మహిళా పోలీస్ అధికారిపై దాడి
### మహిళా ఎస్ఐపై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త : పోలీస్ అధికారి ప్రవళికపై వైసీపీ గుండాలు అభ్యంతరకరంగా ప్రవర్తించడం, ఆమెను చుట్టుముట్టి దాడికి యత్నించడం వంటి ఘటనలు రాష్ట్రంలో అశాంతి సృష్టించాలనే ఉద్దేశంతో జరిగినట్లుగా కనిపిస్తున్నాయని,ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, చట్టప్రకారం శిక్షించాలనీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు సొంత చెల్లెలుకు ఆపరేషన్ జరిగితే కనీసం పరామర్శ చేయని



వ్యక్తి. ప్రమాదంలో ఒక వ్యక్తిని చంపేసిన వాడికి మద్దతుగా వెళ్తాడు ఇది జగన్ అసలు నైజం అని విమర్శించారు. మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును పరామర్శించడానికి ఉత్తరాంధ్ర వెళ్తున్నానని చెప్పిన జగన్ ను ఎందుకు కలవలేదు అని అడిగితే ములాఖత్ సమయం ముగిసిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి జైలు ములాఖత్ సమయాలపై కనీస అవగాహన లేదా?అని ప్రశ్నించారు. నిజంగా జగన్ పరామర్శించడానికే వెళ్తే ఒక రోజు ఉండైనా పరామర్శించే వారని, ఆయన వెళ్లిన కారణం శనివారం భోగాపురంలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి ముందు ఉత్తరాంధ్రలో ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాలనే ఉద్దేశంతోనే జగన్ అక్కడికి వెళ్లారని ఆరోపించారు. ముద్రగడ పద్మనాభం అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుంటే వైసీపీ నేత అంబటి రాంబాబు పోలీసులను తోసేయడం, వారితో అనుచితంగా ప్రవర్తించడం, ఆయన ప్రవర్తన చూసి సొంత పార్టీ నాయకులే అసహ్యించుకుంటున్నారు.

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక ఇడెక్స్ 2026 అవార్డులు

### ఇంజనీరింగ్, లిబరల్ ఆర్ట్స్, బిజినెస్ స్కూళ్లకు జాతీయ స్థాయి గుర్తింపు

మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త : విద్యా రంగంలో నాణ్యత, ఆవిష్కరణలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన బోధనలో విశిష్ట ప్రతిభ కనబరుస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుకుంది. ఇండియన్ ప్రెన్యూర్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన ఈ ఏడాది పురస్కారాల ప్రధాన కార్యక్రమం లో ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్, ఈశ్వరి స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ (శిలీతీ) లు విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు ఈ అవార్డులను అందుకున్నాయి. చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ విద్య పరిశోధక సంస్థ రెక్టార్ డాక్టర్ విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను ప్రధానం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన బోధన, అత్యున్నత పరిశోధనలు, అద్భుతమైన ప్లేస్‌మెంట్లు, ఆధునిక ఇంజినీరింగ్ కోర్సుల నిర్వహణకు గుర్తింపుగా స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్ కు "బెస్ట్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ది ఇయర్-2026 (దక్షిణ భారతదేశం)" అవార్డు లభించింది. బహుళశాఖల విద్యలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈశ్వరి స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ కు "బెస్ట్ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ ఆఫ్ ది ఇయర్-2026" అవార్డు దక్కగా,




మేనేజ్‌మెంట్ విద్యను సాంకేతికత, ఆవిష్కరణలు, నాయకత్వ నైపుణ్యాలు, అనుభవాధారిత అభ్యాసంతో సమన్వయం చేసినందుకు పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ కు "బెస్ట్ బిస్కూల్ ఆఫ్ ది ఇయర్-2026 (ఆంధ్రప్రదేశ్)" అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు విశ్వవిద్యాలయం సాధిస్తున్న అకాడమిక్ ప్రగతికి నిదర్శనమన్నారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత తదితర అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ ను సాధిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్ తరఫున డీన్ ప్రొఫెసర్ సి.వి. టోమీ, పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నఫీసతుల్ బసరియా మహమ్మద్ ఇక్బాల్, ఈశ్వరి స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ తరఫున సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ అయేషా పర్వీన్ హరూన్ అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులు ఎస్ఆర్ఎం యూనివర్సిటీఏపీ అకాడమిక్ నాణ్యత, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానమైన విద్య, సమాజాభివృద్ధికి దోహదపడే బోధనలో పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచాయి. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, అత్యాధునిక పరిశోధనలు, బహుళశాఖల విద్యకు ప్రాధాన్యతనిస్తూ భారతదేశంలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీఏపీ తన ప్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుంది.

## లోకేష్ చొరవతో కొత్తపేటలో మంజూరైన ఎల్వోసీ అందజేత

తాడేపల్లి, జూలై 31, ప్రభాతవార్త ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన రూ.62,614 విలువైన ఎల్వోసీని కొత్తపేటకు చెందిన షేక్ షాహెదాకు టీడీపీ నాయకులు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందుతున్న బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్యక్షులు సైనాదం శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, ఒడిశా నరేష్, నక్క రాజశేఖర్, కొరముట్ల రమేష్ బాబు, దాసరి రాజారావు, ఎస్.కే. సలీం భాష తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

నిజాంపట్నం, జులై 31, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రజల అవసరాలను తెలుసుకుని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నదని జడ్పిటిసి సభ్యుడు నర్రాసుబ్బయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నం, శివారు గ్రామాలలో రెండేళ్ళ నమ్మ కం- ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. రహ దారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమని రహ దారులను నిర్మిం చారని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు.2026

### తొలిసారి రాజ్యసభలో భావోద్వేగపూరితంగా ఎంపీ భాష్యం రామకృష్ణ ప్రసంగం..

గుంటూరు విద్య జూలై 30 ప్రభాతవార్త: ఏ వ్యవస్థీకృత మోసం నేటి యువత విశ్వాసాన్ని ధ్వంసం చేయకుండా, ఏ ప్రశ్నాపత్నం లీక్ కూడా విద్యార్థి కలలను ఛిద్రం చేయకుండా, భారతదేశంలో ప్రతిభకు రక్షణ ఉంటుందని, ప్రశ్నాపత్రాల లీకులకు పాల్పడేవారిపై కఠిన చర్యలుంటాయని ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు2026 స్పష్టం చేస్తుందని టీడీపీ ఎంపీ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం రాజ్యసభలో ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు2026 పై జరిగిన చర్చ సందర్భంగా ఆయన భావోద్వేగపూరితంగా తొలిసారి ప్రసంగించారు. పరీక్షల నిర్వహణలో వ్యవస్థీకృత అక్రమాలు, డబ్బు ప్రభావం, ఇతర మార్గాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కాకుండా కఠిన చర్యలుంటాయని ఈ బిల్లు ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. అక్రమాలకు పాల్పడినపుడు కఠిన శిక్షలు, నిర్దిష్ట కాల వ్యవధిలో దర్యాప్తు, ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన న్యాయం అత్యంత అవశ్యకమైందన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఒక విద్యార్థి కోల్పోయిన ఒక సంవత్సరం కూడా తన జీవిత గమనాన్నే మార్చివేస్తుందన్నారు. ప్రతి పరీక్ష విద్యార్థుల్లో విశ్వాసాన్ని నింపాలి, అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న కొన్ని ముఖ్య చర్యలను సంక్షిప్తంగా ప్రస్తావిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించి వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థుల్లో విశ్వాసాన్ని నింపామన్నారు. ఖాళీలను భర్తీచేయడమంటే కేవలం తరగతి గదులను బలోపేతం చేయడం కాదు విద్యార్థుల్ని శక్తివంతం చేయడమన్నారు. పాలనలో నిర్మాణాత్మకమైన విమర్శ ప్రజాస్వామ్యబద్ధమైనది కానీ అది వాస్తవాలపై ఆధారపడి ఉండాలన్నారు. కష్టపడి చదివితే తమ భవిష్యత్తు మారుతుందని అని నమ్మిన నిజాయితీ గల ప్రతి విద్యార్థి కోసం తెలుగుదేశం పార్టీ తరపున ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు2026కి నా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నానన్నారు.



## మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త: మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు టీడీపీ నాయకులు చెక్కుల రూపంలో అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. యర్రబాలెం గ్రామానికి చెందిన చిల్లపల్లి శంకరరావుకు రూ.1,82,596, ఆవల తిరుపతమ్మకు రూ.1,50,769, దొడ్డ పుష్ప రాజ్యంకు రూ.30,028, కుప్పల రమాదేవికి రూ.24,273 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి అవసరమైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు, ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



### ఎల్వోసీ అందజేత

మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి ద్వారకా నగర్‌కు చెందిన బుర్రి గోపికి మంజూరైన రూ.1,85,372 విలువైన ఎల్వోసీని బాధిత కుటుంబ సభ్యులకు టీడీపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్యక్షులు నల్లగొర్ల శ్రీరామకృష్ణ, బుర్రి సతీష్, బుర్రి మణి, సార మేకల కిరణ్ కుమార్, సార మేకల శివశంకర్, సాయికుమార్, పి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జూలై 31,ప్రభాతవార్త :గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని చిన్న, సన్నగల్లీల్లోనూ మురుగు కాలువల సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళామాధవి ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. 18వ డివిజన్ వడ్డెగూడెం ప్రాంతానికి చెందిన ప్రజలు మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణం, పార్కులోని భారీ వృక్షం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు, సైడ్ కాలువల్లో మంచినీటి పైపులు ఉండటంతో కలుషితమయ్యే ప్రమాదాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన గళ్ళా మాధవి సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.అనంతరం గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని ఎమ్మెల్యే గళ్ళా మాధవిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఇటీవల జరిగిన జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారిణి పేరూరి జ్యోతి వర్మను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు.జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. భవిష్యత్తులో పవర్ లిఫ్టింగ్ క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి వర్మ విజయాన్ని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.



## కిడ్నాపర్లు, రౌడీలకే జగన్ వత్తాసు : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, జులై 31,ప్రభాతవార్త :** ఒక వైపు పొగాకు వ్యాపారం పేరుతో కిడ్నాప్ లకు పాల్పడుతున్న రౌడీలను వెనకేసుకొచ్చే జగన్.. ఇప్పుడు పొగాకు రైతుల పరామర్శలకు వెళ్లడం దుర్మార్గం. గుంటూరులో మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కుమారుడి అరాచకాలు కనిపించడం లేదా ? సీదిరి అప్పలరాజు కుమారుడి దౌర్జన్యాలు తెలియడం లేదా ? రాష్ట్రంలో గొడ్డలి పార్టీది అంతా నీచ సంస్కృతి. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై అంబటి తీరును ఖండిస్తున్నాం. పెమ్మసానిని విమర్శించే స్థాయి అంబటికి ఉందా ? ఇలాంటి పార్టీని రాష్ట్రం నుంచి తరిమేయాల్సి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక 13వ వార్డు చౌత్రా సెంటర్ లో సంక్షేమ పాలనఇంటింటికీ ప్రచారంలో భాగంగా మన ఇంటికిమన నసీర్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఇంటికీ వెళ్లి ఒక్కొక్కరి వద్ద సుమారు ఐదు నిమిషాలు కేటాయించారు. ప్రభుత్వం అందిస్తోన్న సేవలను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరులో మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కుమారుడిని, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి వంటి దొంగల ముఠాను వెనకేసుకొస్తోన్న జగన్ పరామర్శల పేరిట పనికిమాలిన యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బోగాపురం ఎయిర్ పోర్టుకు స్థల సేకరణ, అనుమతులన్నీ పూర్తి చేస్తే జగన్ వచ్చి శంకుస్థాపన చేశారని తెలిపారు. కేవలం ఐదేళ్లలో 26 శాతం మాత్రమే పనులు చేసి 86 శాతం పూర్తి చేసినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఒకరు చేసిన పనులను తమ ఖాతాలో వేసుకోవాలనే ఆరాటం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బాబాయి హత్యను నరకాసుర వధ పేరిట ప్రచారం చేసిన జగన్ .. ఇప్పుడు తమ పార్టీ నేతలను కూడా అలాగే ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేవలం రెండేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన స్థాయిలో ప్రజలకు అందించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగనిరీతిలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించామని చెప్పారు. డీఎస్సీ అసత్య ఆరోపణలతో వైసీపీ యువతను పక్కదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.



1MN 6 PG-GNT_1MN 6 PG-GNT.qxd 31-07-2026 PM 07:49 Page 1



## అశోక్ గజపతిరాజు అనుభవం..అభివృద్ధి దార్శనికత గోవా ప్రగతికి దోహదం

**-విజయనగరంలో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వకంగా సమావేశమైన ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జూలై 31, ప్రభాతవార్త:** గోవా అభివృద్ధి ప్రయాణంలో స్థానిక గవర్నర్ అశోక్ గజపతి రాజు కీలకంగా వ్యవహరిస్తున్నారని, గవర్నర్ వ్యవస్థకే వన్నె తెచ్చేలా స్వల్పకాలంలోనే ఆయన స్థానిక ప్రజల మనసులు చూరగొన్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.మోదీ పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా విజయనగరం వెళ్లిన ప్రత్తిపాటి.. మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి బుధవారం గోవా గవర్నర్ అశోక్ గజతిరాజుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మోదీ పర్యటన విజయవంతంపై కాసేపు చర్చ జరిగింది.



అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... గోవారాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత విషయంలో అశోక్ గజపతి రాజు విస్పష్టమైన వైఖరితో ఉన్నారని, ప్రముఖ పర్యాటక ప్రాంత, ప్రత్యేక ప్రకృతి వనరులు, భౌగోళిక స్వరూప విశిష్టత చెక్కుచెదరకుండా భావితరాలకు అందించాలన్న ఆయన గొప్ప లక్ష్యం నెరవేరాలన్నారు. అశోక్ గజతి రాజు అనుభవం, అభివృద్ధి పట్ల ఆయనకున్న దార్శనికత గోవా ప్రగతికి తప్పక దోహదపడతాయని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

**రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో**

## 15 మందికి ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

**చిలకలూరిపేట, జూలై 31, ప్రభాతవార్త** చిలకలూరిపేట పట్టణంలో చౌదరయ్య హెల్త్ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం మరియు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో షేర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో శిక్షణ పొందిన నిరుపేద మహిళలకు 15 కుట్టు మిషన్ ఉచితంగా పంపిణీ కార్యక్రమం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జి రఘువీర్ చేతుల మీదుగా ఈ ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ పండరీపురం అధ్యక్షులు లంక ఆదినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి రఘువీర, ఆత్మీయ అతిథి రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కాపు వెంకట్రావు విచ్చేశారు ముఖ్య అతిథి రఘువీర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు తమ కుట్టు మిషన్ల సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, తమ పిల్లలను తన కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బోనం వెంకటేశ్వర్లు, ప్రసాద్ రాజు, లంక రఘురాం రెడ్డి, ధూళిపాల శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, మనోజ్ కుమార్, పోలిశెట్టి రాఘవయ్య, చెంచు పున్నయ్య, ఆలా దాసు నాయన భాస్కర్ రెడ్డి మరియు శిక్షణ పొందిన మహిళలు ఉన్నారు



## ఉత్తరాంధ్ర ప్రగతి అధ్యాయంలో నూతన శకం.. 'గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్' : ప్రత్తిపాటి

**-కూటమి శ్రేణుల సమన్వయం, ఐక్యతతో భోగాపురం వేడుకలు చరిత్రలో నిలవాలి**

**చిలకలూరిపేట, జూలై 31, ప్రభాతవార్త** దేశాధినేత, ఎన్డీయే సారథి ప్రధాని మోదీ ఉత్తరాంధ్ర పర్యటన విజయవంతం మనందరి బాధ్యతని, ఎక్కడా ఎలాంటి లోపం తలెత్తకుండా కూటమి శ్రేణులు సమన్వయం, ముందుచూపుతో ప్రతి కార్యక్రమాన్ని కనివినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆగస్ట్ 1న అంగరంగ వైభవంగా జరగనున్న భోగాపురం అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ, పరిశీలనలో భాగంగా ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం విజయనగరం నుంచి సభా ప్రాంగణానికి వెళ్లే మార్గంలో కూటమిశ్రేణులు ప్రజలకోసం చేసిన బోజన, వసతి ఏర్పాట్లను టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఏర్పాట్ల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని, స్థానిక నాయకులకు సూచన చేసిన ప్రత్తిపాటి.... అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రధాని పర్యటన విజయవంతాన్ని కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రగతి అధ్యాయంలో నూతన శకానికి బీజం పడనుందని ప్రత్తిపాటి చెప్పారు. దాకమర్రి (వర్షన్ హిల్స్), ముద్దాడపేట (భూమాత లే ఔట్), వద్ద మోదీ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకోసం ప్రత్యేక భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



## ఆడుకుంటూ చిన్నారుల ఘర్షణ.. బాలుడి తలకు తీవ్రగాయం

**బాధితుడి కుటుంబానికి కొండంత భరోసానిచ్చిన అర్బన్ సీఐ రమేష్**

**చిలకలూరిపేట, జూలై 31, ప్రభాతవార్త** చిలకలూరిపేట టౌన్ వడ్డెరపాలెంలో పిల్లల మధ్య జరిగిన చిన్న గొడవ తీవ్ర పరిణామాలకు దారితీసింది. ఆడుకుంటూ ఇద్దరు బాలురు ఘర్షణ పడటంతో ఒక బాలుడి తలకు తీవ్ర గాయమైంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని, గాయపడిన బాలుడికి మరియు అతడి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ధైర్యం చెప్పారు.వివరాల్లోకి వెళితే... చిలకలూరిపేట టౌన్ లోని వడ్డెరపాలేనికి చెందిన తమ్మిశెట్టి నాగరాజు కుమారుడు గోపి (10) స్థానికంగా నాలుగో తరగతి చదువుతున్నాడు. కాగా, అద్దంకి హర్ష (13) అనే మరో బాలుడి తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం ఐదేళ్ల క్రితమే హైదరాబాద్ వెళ్లిపోయారు. దీంతో చదువుకోవడానికి నెల రోజుల క్రితం హర్ష వడ్డెరపాలెంలోని తన పెద్దమ్మ మేకపోతుల నాగలక్ష్మి వద్దకు వచ్చాడు. నాలుగు రోజుల క్రితమే స్థానిక శిజులీదిజులీ స్కూల్లో 8వ తరగతిలో చేరాడు. ఇంటి వద్ద ఉన్న హర్షను ఆడుకుందామని గోపి పిలుచుకుని వెళ్లాడు. ఆటల మధ్యలో ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ తలెత్తి, ఒకరినొకరు చేతులతో కొట్టుకున్నారు. ఈ క్రమంలో కోపానికి గురైన హర్ష.. పక్కనే ఉన్న రాయి తీసుకొని గోపి తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. దీంతో గోపికి తీవ్ర రక్తగాయమైంది. ఇది గమనించిన పెద్దవాళ్లు వెంటనే బాలుడిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన వైద్యులు, బాలుడికి వాంతులు అవుతుండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్ (బిబిబి) కు రిఫర్ చేశారు.బాధితులకు అండగా నిలిచిన అర్బన్ సీఐ రమేష్ పిల్లల మధ్య జరిగిన ఈ గొడవ విషయం తెలుసుకున్న వెంటనే చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ తక్షణమే స్పందించారు. హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్న ఆయన, రక్తగాయంతో బాధపడుతున్న చిన్నారి గోపిని పలకరించి ధైర్యం చెప్పారు. ఆందోళనకు గురవుతున్న బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి పోలీసుల పక్షాన పూర్తి అండగా ఉంటామని, ఏమాత్రం అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఓదార్చారు. సీఐ రమేష్‌తో పాటు ఎస్సై హజరత్తయ్య, కూడా ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆపద సమయంలో సీఐ రమేష్ స్వయంగా వచ్చి ధైర్యం చెప్పడం పట్ల బాలుడి కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.





## ఫ్లయింగ్ టెన్నిస్ జట్ల ఎంపిక

**చిలకలూరిపేట, జూలై 31, ప్రభాతవార్త** చిలకలూరిపేట ఆంధ్ర ప్రదేశ్ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్, సబ్ జూనియర్ , సీనియర్ విభాగాలలో ఎంపికలు నిర్వహించినట్లు అసోసియేషన్ కార్యదర్శి బొంత కృపారావు తెలిపారు . రాష్ట్ర నలుమూలల నుండి 80 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రెసిడెంట్ కాసింబుడే , ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఈ శ్రీకాంత్ పల్నాడు జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు , శ్రీ హర్ష స్కూల్ డైరెక్టర్ కొండారావు ప్రారంభించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ సిహెచ్ గురునాథ్ , వ్యాయామ ఉపాధ్యాయులు ఏ ఎం జి రాజు, వేద స్కూల్ పిఈటి మనోహర్, మోడ్రన్ నవీన్ , స్వప్న జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



# పల్నాడు జిల్లా వార్త



## ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు స్థలపరిశీలన

**నరసరావుపేట, జూలై 31 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం ములకలూరు గ్రామపంచాయతీ సమీపంలోని అగ్రహారం ప్రాంతంలో అన్యాక్రాంతమైన 22 ఎకరాల ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆర్డీవో బాలకృష్ణతో కలిసి ఆ భూములను పరిశీలించారు. భూమి విస్తీర్ణం, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పారిశ్రామిక అవసరాలకు అనుకూలత వంటి అంశాలను వారు పరిశీలించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు లేదా సోలార్ పార్కు నిర్మాణానికి ఈ భూమిని వినియోగించే అవకాశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. పరిశ్రమలు లేదా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఊతమివ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అక్రమ కబ్జాల నుంచి రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా వాటిని వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పరిశీలనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కేసానుపల్లిలో ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన

**రొంపిచర్ల, జూలై 31, ప్రభాతవార్త :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం సంప్రదాయ ఎడ్ల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 17 జతల ఎడ్లు పాల్గొనగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సంప్రదాయ ఎడ్ల పోటీలు పల్లె జీవన విధానాన్ని, వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ఎంపీపీ ఎం. వీరయ్య, పి. బసవేశ్వరరావు, గద్దె నాగేశ్వరరావు, మచ్చు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## అబ్బూరులో 'రెండేళ్ల కూటమి పాలన..అభివృద్ధి సంక్షేమం'... ఇంటింటి ప్రచారం

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం అబ్బూరు గ్రామం నందు రెండేళ్ల కూటమి పాలనపై అభివృద్ధి సంక్షేమ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలపాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ . ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకున్నారు. అబ్బూరు గ్రామం లో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జడ్పీ హైస్కూల్ కాంపౌండ్ వాల్ మరియు గ్రామ నాయకుల సహకారంతో నిర్మించిన కళావేదికను ప్రారంభించారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైసీపీని వీడి 15మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో కన్నాసమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ, జగన్ పాలనలో అభివృద్ధి,సంక్షేమం శూన్యమని, వైసీపీ హయాంలో ఖజానా ఖాళీ అయిందన్నారు.



**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వం**

రాష్ట్ర అభివృద్ధికి దేశాలు తిరిగి పెట్టుబడులు సేకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడురాజధాని అమరావతి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారన్నారు. అప్పట్లో అమరావతి రాజధాని పై జగన్ విషం చిమ్మారని,ఏ రాష్ట్రానికైన ఒకే రాజధాని వుంటుందనాననరు. రాబోయే కాలంలో వైసీపీ శూన్యం కాబోతోందన్నారు. అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాము గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నిరు. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు. కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ విషప్రచారాలు చేస్తున్నాడు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్ధరాత్రి దాడికి గురైన పాత్రికేయుడు శ్యామ్‌ను పరామర్శించిన జొన్నలగడ్డ

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** అర్ధరాత్రి ఇంట్లో అత్యంత పాశవికంగా దాడికి గురై గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాత్రికేయుడు బెల్లంకొండ శ్యామ్ ను శుక్రవారం సాయంత్రం లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ముప్పాళ్ల మండలం తురకపాలెం గ్రామానికి చెందిన శ్యామ్ కుటుంబ అవసరాల నిమిత్తం గ్రామానికి చెందిన బంధువుకు సేల్ డీడ్ చేసి కొంత నగదు తీసుకున్నారు. ఈనేపథ్యంలో ఆ భూమి వివాదం కావటంతో శ్యామ్, బంధువులు మరికొంత మంది తో వివాదం ఏర్పడింది. అయితే వివాదం ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ందిపోయి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అర్ధరాత్రి సుమారు ఐదారుగురు అక్రమంగా ఇంట్లోకి వెళ్లి సామూహికంగా దాడి చేయడం అత్యంత దారుణమని ఖండించారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పాక్షపాతంగా విచారణ జరిపి, దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఓ న్యాయవాది పేరు కూడా వినిపిస్తోందని, ఆ ఆరోపణల్లో నిజం ఉంటే ఆయన పై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



## ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితా ఇవ్వటమైనది.మరియు వారికి కార్యక్రమము లో భాగముగా ఓటరు లిస్ట్ పై క్లెయిమ్స్ మరియు అభ్యంతరములు విషయమై వారితో చర్చించటమైనది. సదరు కార్యక్రమం లో నాలుగు మండలాల తహాశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ గారు పాల్గొన్నారు. కాగా ఈనెల 31న న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం. పురుషులు 1,09,570, మహిళలు 1,14,248 థర్డ్ జెండర్ 10 మంది, మొత్తం 2,23,828 ఉన్నారు. మరియు సర్వీస్ ఓటర్లు. పురుషులు 246, స్త్రీలు 8 మొత్తం254 మందితో ఓటర్ల జాబితా ప్రచురించడమైందని అధికారులు తెలిపారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన 'కన్నా'

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను ఎమ్మెల్యే కన్నా స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. తన దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీనిచ్చారు.



## సిఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం 11వ వార్డులో '2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు , శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు,నాయకులతో కలిసి ఇంటింటికి





తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతోందన్నారు. .ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించగలుగుతున్నామనాననరు. కూటమి నాయకులు అందరూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని కన్నా సూచించారు. ఈ కార్యక్రమంలోవివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరుకూరి నరేష్‌కు ఘననివాళి

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ నందు చెరుకూరి నరేష్ దశదిన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కన్నా హాజరై నరేష్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ, పట్టణ ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



## ఉద్యోగ విరమణ సత్కారం



**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ ఫార్మాసిస్ట్ కూర్మ నాగ వరప్రసాద్ రావ్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం శుక్రవారం స్థానిక కార్తీకేయ రెసిడెన్సీ లో కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా లోక్ జనశక్తిపార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పాల్గొని ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

## నిరుపేదలకు భోజనం అందజేత

**సత్తెనపల్లి, జూలై 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం దివంగత పొట్టి నాగ మల్లికార్జునరావు పుణ్య తిథి సందర్భంగా ఆయన కుమారుడు పొట్టి నాగ వెంకట విశ్వ కిషోర్ , కుమార్తె, అల్లుడు అన్నం రాజేశ్వరి అన్నం వెంకటరమణ ఆర్థిక సహాయంతో 121మంది నిరుపేదలకు ఆధ్యాత్మిక చింతనాపరులు మరియు నారాయణ సేన నగర సంకీర్తన బృందం వ్యవస్థాపకులు అన్నం రమణ ధర్మపత్ని రాజేశ్వరి గార్లే స్వయంగా, ఎంతో ఆప్యాయతతో వడ్డించారు. అలాగే మధ్యాహ్నం 1 గంటకు సత్తెనపల్లి పట్టణానికి చెందిన రాష్ట్ర కాపు నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బుడగాల సుబ్బారావు మనవడు, రమేష్ నాయుడు ధర్మపత్ని రామ జ్యోతిర్మయి కుమారుడు అరిహంత్ జన్మదిన సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిరుపేద రోగులకు ఉచితంగా భోజనం ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి రెండు చోట్ల కార్యక్రమాల దాతలకు మరియు వీరి కుటుంబ సభ్యులకు మరియు నిరంతరం సేవలు అందిస్తున్న దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు టీం కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.



## తల్లికి వందనం... డబ్బుల విషయంలో దంపతుల మధ్య గొడవ

**బ్లేడ్‌తో గొంతు కోసుకుని భర్త ఆత్మహత్యాయత్నం**

**రాజుపాలెం , జూలై 31, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే తల్లికి వందనం పథకం నగదు విషయంలో భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదం ఒకరి ప్రాణాల మీదికి తెచ్చింది. డబ్బుల కోసం భర్త ఒత్తిడి చేయగా, భార్య నిరాకరించడంతో ఆవేశానికి లోనైన భర్త బ్లేడ్‌తో గొంతు కోసుకుని తీవ్రంగా గాయపడిన ఘోర సంఘటన పల్నాడు జిల్లాలో వెలుగుచూసింది.పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన సాంబయ్య, నాగలక్ష్మి దంపతుల మధ్య బుధవారం రాత్రి ప్రభుత్వం మంజూరు చేసిన"తల్లికి వందనం" పథకం డబ్బుల విషయమై తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ డబ్బులు తనకు ఇవ్వాలని భర్త సాంబయ్య భార్య నాగలక్ష్మిపై ఒత్తిడి తెచ్చాడు. అయితే ఆ నగదు ఇచ్చేందుకు నాగలక్ష్మి స్పష్టంగా నిరాకరించింది. దీంతో తీవ్ర ఆవేశానికి గురైన సాంబయ్య ఇంట్లోనే ఉన్న బ్లేడ్‌తో తన గొంతు కోసుకున్నాడు. తీవ్రంగా రక్తస్రావమై కిందపడిపోయిన అతడిని గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానిక పోలీసులు సమాచారం అందుకొని విచారణ చేపడుతున్నారు.



## ప్రతి పాఠశాలలో మొక్కల పెంపకం చేపట్టాలి

**వర్షపు నీరు నిల్వ చేసే విధంగా ఇంకుడు గుంతలు... సన్న, చిన్న కారు రైతులకు పండ్ల తోటల పెంపకానికి ప్రాధాన్యత: పల్నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి**

**కారంపూడి, జూలై 31, ప్రభాతవార్త:** మొక్కల పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి అన్నారు. శుక్రవారం అనంత అరణ్య కార్యక్రమంలో భాగంగా కారంపూడి మేజర్ గ్రామపంచాయతీ నందు వి బి జి రామ్ జి పనులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపిక చేశారు. ఒకే చోట వెయ్యి ముక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండేందుకు వర్షపు నీరు వృధాగా పోకుండా నీటి నిల్వలు పెరగడానికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసు కోవడానికి 5 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మండలం లోని గ్రామాలలో ఉన్న సన్న, చిన్న కారు రైతులు తమ పొలాలలో పండ్లు, పూల తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. నిమ్మ, మామిడి, బత్తాయి, సపోటా, మునగ, డ్రాగన్ ఫ్రూట్స్, పూల తోటలకు ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండ్ల తోటలు పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు నెలకు 2000 రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కట్ట నాగేశ్వరరావు, టి ఏ రేఖ, అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి సిఐగా భాస్కర్ బాధ్యతల స్వీకారం



**కారంపూడి, జూలై 31, ప్రభాతవార్త:** కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆవుల భాస్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గురజాల సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కారంపూడి వచ్చారు. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన శరత్ బాబు ఎస్పీ ఆఫీసుకు అటాచ్ అయినట్టు తెలుస్తుంది. శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి సర్కిల్ పరిధిలోని కారంపూడి, రెంటచింతల, దుర్గి మండలాలలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు బాధ్యతలు నిర్వహించిన సీఐ భాస్కర్ తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూస్తామని అన్నారు. గ్రామాలలో నాటు సారా, పేకాట తదితర జూదాలు ఆడినట్టు సమాచారం వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రక్తమోడిన గ్రామం...

## భయంతో పరుగులు తీసిన ప్రజలు. ..

**విజయపురిసౌత్, జూలై 31, ప్రభాతవార్త:** గ్రామంలో సమయం సరిగ్గా తొమ్మిది నుండి పది గంటలు అవుతుంది.గ్రామం అంత విద్యుత్ లేక అంధకారంలో ఉంది దాడి చేయడానికి ప్రత్యర్థులకు కలిసొచ్చిన సమయమన్నీ అదునుగా చేసుకొని ఒక్కసారిగా గొడ్డళ్లతో దాడి..ప్పి జరుగుంది తెలియక పరుగులు పెట్టిన జనం.రాక్షసంగా గొడ్డళ్లు,కర్రలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డ కేతావత్. శ్రీనునాయక్ మరియు వర్గీయులు. తెలుగుదేశం పార్టీ కి చెందిన పాత్లవత్.రాంచంద్ పై ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన కలకలం రేపింది. పాత్లవత్. దశరథం, పాత్లవత్. జయరాం, పాత్లవత్.మన్ను, పాత్లవత్.దుర్గ,పాత్లవత్.నీల,మొత్తం తొమ్మిది మందికి గాయాలు కాగా గాయాలైన వారిని విజయపురిసౌత్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.వీరిలో ఇద్దరికి పాత్లవత్.జయరామ్, పాత్లవత్.దుర్గ కు చేతులు విరిగిపోయాయి వీరిని అమిన్ సాహెబ్ పాలెం తరలించారు... దాడి కి గల







కారణాలుదేవరపల్లి క్యాంప్ తండాలో ప్రభుత్వం ద్వారా మహిళలకు అందజేసిన సొమ్మును పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నారని విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వి.ఓ)కేతావత్.శ్రీనునాయక్ పై డ్వాక్రా మహిళలు గత కొంతకాలంగా పలు రకాల ఆరోపణలు చేసేరు.మారుతి మహిళా సంఘంలో మూడు లక్షలు,శ్రీలంజనేయం గ్రూప్ ముడులక్షల తొంభై వేల రూపాయలు,రంగనాయకులు గ్రూలో కూడా కొంత డబ్బులను పక్కదారి పట్టించినట్లు మహిళలు ఆరోపించారు.అనంతరం ఈ పై అధికారులు సమక్షంలో సుమారు అయిదు గంటలు దేవరపల్లి క్యాంప్ తండాలో కొంత మంది గ్రూప్ సభ్యులను పిలిచి అరా తీయగా ఇది నిజమని తేలటం తో వారు శ్రీనునాయక్ తో సంతకాలు చేయించి దారి మళ్ళిన మిగతా డబ్బుల పరిస్థితి పై వివరణ ఇవ్వాలని కోరారు.ద్వాక్రా మహిళలు విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్ నందు కేతావత్. శ్రీనునాయక్ పై ఫిర్యాదు చేసారు.అనంతరం వారు ప్రాజెక్టు డైరెక్టర్ కు నివేదిక ను పంపించి తదుపరి విచారణను కొనసాగిస్తామని అధికారులు వివరించారు. అయితే ఈ నేపథ్యంలో కేతావత్.లాలూ,కేతావత్.బాలు,కేతావత్.లచ్చిరాం, వాడపల్లి.రాం బాబు,కేతావత్.శ్రీనునాయక్, కేతావత్.సక్కు,కేతావత్.బాజు, కేతావత్ గంగ,కేతావత్ పార్వతి వ్యక్తులు రాంచంద్ ఇంటిని ముట్టడించి గొడ్డళ్లతో,కర్రలతో తనపై దాడికి దిగి అడ్డువచ్చిన వారిని కూడా విచక్షణ రహితంగా దాడి చేసి రక్తపాతం సృష్టించారు.విషయం తెలుసుకున్న మాచర్ల రూరల్ సీఐ వేణు మరియు విజయపురి సౌత్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

**ఎమ్మెల్యే జూలకంటి పరామర్శ:** దాడిలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ కి చెందిన పాత్లవత్.రాంచంద్ మరియు ఆయన కుటుంబసభ్యులను శుక్రవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరామర్శించారు.ఆ కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు.దాడికి పాల్పడ్డ వారిని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సాగర్ గురుకులంలో జూలకంటి ఆకస్మిక తనిఖీ..!

**విజయపురిసౌత్, జూలై 31, ప్రభాతవార్త:**ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం లోపం తలెత్తితే నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.



శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా పాఠశాలలోని ఉపాధ్యాయులు విధుల రిజిస్టర్ ను తనిఖీ చేసి విధులకు వైస్ ప్రిన్సిపల్ జరీనా బేగంను అడిగి తెలుసుకున్నారు.అక్కడున్న వంటశాలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే కూరల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెను ప్రకారం విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని వార్డెన్ లక్ష్మీకి పలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కూటమి పార్టీల శ్రేణులు, అధికారులు ఉన్నారు.

## ఏపీఆర్జీసీ ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ

**విజయపురిసౌత్, జూలై 31, ప్రభాతవార్త :** శుక్రవారం స్థానిక ఏపీఆర్జీసీ ప్రిన్సిపల్ గుత్తికొండ వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో విశేష సేవలు అందించి ప్రతి ఒక్కరితో కలిసి మెలసి ఉంటూ విద్యార్థులకు మార్గదర్శి నిలిచి పదవి విరమణ పొందుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇక మీదట కూడా ఆనందకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటరామిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, బోయ గోపిరెడ్డి, బొబ్బిలి చంద్రశేఖర్, సత్తిబాబు,ఎరిపల్లి. నరసింహారావు,పవన్,చిట్టి,దేముడు,రావుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మాచర్లలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై రాజకీయ పార్టీలతో అధికారుల సమావేశం

**మాచర్ల టౌన్ జూలై 31 ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటరు జాబితా (డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్) ప్రచురణకు సంబంధించి 101మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి



మరియు జిల్లా రెవెన్యూ అధికారి వారి ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం 2026 జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శిస్తున్నట్లు అధికారులు తెలిపారు.అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటరు జాబితా సాఫ్ట్ కాపీలను కూడా అందజేశారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, అభ్యంతరాలు,మార్పులు,చేర్పులు, తొలగింపులకు సంబంధించిన విధివిధానాలను అధికారులు సమావేశంలో వివరించి,ఎన్నికల సంఘం సూచనలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.

## శ్రీచక్ర కర్మాగారంలో కీలక పరిణామం

### ఆగస్టు 5న కార్మిక శాఖ ఆధ్వర్యంలో సమావేశం

### యాజమాన్యానికి-కార్మికులకు మధ్య జరిగే చర్చలు ఫలించేనా..?

**కారంపూడి,జూలై 31, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో సమావేశంపై సర్వత్రా ఆసక్తికారం పూడి (పల్నాడు జిల్లా), జూలై 31:పల్నాడు జిల్లా కారం పూడి మండల పరిధిలోని శ్రీ చక్ర కర్మాగారంలో కార్మికులకు యాజమాన్యం జారీ చేసిన నోటీసు నేపథ్యంలో ఆగస్టు 5న కార్మిక శాఖ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక శాఖ అధికారులు హాజరుకానున్నారు.కార్మికులకు జారీ చేసిన నోటీసుకు సంబంధించిన అంశాలపై యాజమాన్యం, కార్మికుల మధ్య విస్తృతంగా చర్చలు జరగనున్నాయి. ఇరు వర్గాలు తమ తమ అభిప్రాయాలు, వాదనలను కార్మిక శాఖ అధికారుల సమక్షంలో వెల్లడించనున్నాయి.కార్మిక శాఖ అధికారులు మధ్యవర్తిత్వం వహిస్తూ పరస్పర అవగాహనతో సమస్యకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నించనున్నారు. సమావేశంలో జరిగే చర్చలు సానుకూలంగా ముగిసి ఇరు వర్గాల మధ్య ఏకాభిప్రాయం ఏర్పడుతుందా అనే అంశంపై ఆసక్తి నెలకొంది.యాజమాన్యానికి-కార్మికులకు మధ్య జరిగే చర్చలు ఫలించేనా..? అనే ప్రశ్నకు ఆగస్టు 5న జరిగే సమావేశమే సమాధానం చెప్పనుంది. ఈ సమావేశం ఫలితాలపై కారం పూడి మండలంతో పాటు పల్నాడు జిల్లా వ్యాప్తంగా అందరి దృష్టి నెలకొంది.



## సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: డిప్లొమా విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తద్వారా మంచి అవకాశాలను పొందవచ్చని ఆర్వీఐటీ కళాశాల ఛైర్మన్ ఆర్.వంశీకృష్ణ సూచించారు. మండల కేంద్రమైన చేబ్రోలు ఆర్వీఐటీ కళాశాలలో శుక్రవారం డిప్లొమా విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది.



ఛైర్మన్ వంశీకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉత్తమ ఇంజనీర్లుగా ఎదగవచ్చన్నారు. కళాశాల అందిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అదేవిధంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో,పట్టుదలతో శ్రమిస్తే ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. డిప్లొమా ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రీధర్ మాట్లాడుతూ కళాశాల విద్యావిధానం, ప్రయోగశాలలు, గ్రంథాలయ, శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అంజిబాబు మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన, నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అలవర్చుకొని ప్రతి అవకశాన్ని విజయంగా మలచుకోవాలన్నారు. తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, నూతన విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ ఆనందరెడ్డికి ఘన నివాళి

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: కడప పార్లమెంట్ సభ్యులు, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైఎస్ అవినాష్‌రెడ్డి పెద్దనాన్న వైఎస్ ఆనందరెడ్డి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయం తెలుసుకొన్న పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ హుటాహుటిన పులివెందుల వెళ్ళి ఆనందరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మురళీకృష్ణ మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు, నాకు తండ్రి సమానులైన వైఎస్ ఆనందరెడ్డి మృతి అత్యంత బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## నేటి నుంచి సర్కారు ప్రకటించిన ధరకే బియ్యం అమ్మకాలు



పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇచ్చే నెల ఒకటో తేదీ నుంచి రైతు బజార్ల ద్వారా బియ్యం విక్రయాలు నిర్వహించాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులను ఆదేశించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో ప్రభుత్వం తక్కువ ధరకు బియ్యం విక్రయాలు జరిపేందుకు ఈ నిర్ణయం తీసుకొందన్నారు. స్థానిక రైతు బజారులో శనివారం ఉదయం నుంచి బియ్యం అమ్మకాలు చేపట్టాలని తహశీల్దార్ మిల్లర్ల యజమాలను కోరారు. కార్డుదారులు ఆధార్‌కార్డుకానీ, రేషన్‌కార్డు కానీ తీసుకెళ్ళి అవసరమైన మేరకు బియ్యాన్ని కొనుగోలు చేయవచ్చన్నారు. బిపిటి స్టీమ్ బియ్యం బహిరంగ మార్కెట్లో రూ.62కాగా, రైతు బజారులో రూ.52కే అందజేస్తారన్నారు. బిపిటి ముడి బియ్యం బహిరంగ మార్కెట్లో రూ.58కాగా, రైతుబజర్ల ద్వారా రూ.50కే అందజేస్తారని చెప్పారు. బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేయాలని రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులను కోరారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూరింటెండెంట్ షేక్ కరీముల్లా, రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు బివి చౌదరి, సత్యనారాయణ, కుమార్ రైస్ మిల్ అధినేత తదితరులున్నారు.

## తాగునీటి అవసరాలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా చూడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తాగునీటి అవసరాలకు కాలువలకు నీటిని విడుదల చేశారని, ప్రతి గ్రామంలో చెరువులను నింపే విధంగా ఆయా గ్రామాల అధికారులు శ్రద్ధ పెట్టాలని గణిపిశెట్టి రామకృష్ణ కోరారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలోని చెరువుకు మంచినీటిని నింపేందుకు చేబ్రోలు కొమ్మమూరు కెనాల్ వద్ద



లాకులను ఎత్తి నీటిని విడుదల చేశారు. తొలుత నారికేళములు కొట్టి, జలహారతులిచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గణిపిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా తాగునీటి అవసరాలకు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చొరవతో నీటిని ఈ ప్రాంతానికి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సజ్జా బ్రహ్మయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పణ



పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: నిడుబ్రోలులో వేంచేసియున్న ఢిల్లీ పోలాక్షమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సారెను భక్తులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. నిడుబ్రోలు గ్రామ ప్రజలు మేళాతాళాలతో ఊరేగింపుగా సారె తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలు పండాలని, తద్వారా అందరి లోగిళ్ళు సుఖశాంతులతో తులతూగాలని మొక్కుకున్నారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ భక్త బృందం భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుంటాం

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: పేదలను ఆదుకొనేందుకు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎప్పుడూ ముందుంటుందని అసోసియేషన్ వ్యవస్థాప అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ అన్నారు. శ్రీ సాయి రాంబాబు మెస్ అధినేత వెలగం విజయగణేష్‌బాబు సహకారంతో గుంటూరులోని బ్లైండ్ విద్యార్థులకు పుస్తకాలు, బిస్కట్లు, రొట్టెలు పంపిణీ



చేశారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు వెలగం విజయగణేష్‌బాబు ఇస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదలను, అభాగ్యతులను, అనాథలను ఆదుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఇన్ని కార్యక్రమాలు తాము నిర్వహిస్తున్నామంటే అందుకు దాతలు తమకు అండగా ఉండబట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గుడివాడ పవన్, చిలకపాటి సింహాద్రి, పోలిశెట్టి విజయ్‌కుమార్, తదితరులున్నారు.

## కూటమి పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు:అనగాని శివప్రసాద్

రేపల్లె, జూలై 31, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు.శుక్రవారం రేపల్లె పురపాలక సంఘంలోని 9,10,11 వార్డులలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ళ పాలనలో నమ్మకం,అభివృద్ధి సంక్షేమంతో ప్రజలకు మేలు జరిగిందని చెప్పారు.సమస్యలను



సమర్థతతో పరిష్కరిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.భవిష్యత్తుకు భరోసా లభిస్తున్నదనే నమ్మకం ప్రజలకు ఏర్పడిందని ఆయన చెప్పారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అనగాని శివప్రసాద్ తెలిపారు.ఎన్టీఆర్ భరోసా,తల్లికి వందనం,స్త్రీ శక్తి,దీపం పథకం,అన్నదాత సుఖీభవ,యువగళం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతున్నదని ఆయన వివరించారు.ప్రతి ప్రాంతానికి అభివృద్ధి,ఇంటింటికీ సంక్షేమం నెరవేరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రం పురోగతికి బాటలు వేయడం ప్రశంసనీయమని ఆయన కొనియాడారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెదేపా పరిశీలకురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, తెదేపా నాయకులు జి.వి.నాగేశ్వరరావు,మేకా రామకృష్ణ,నల్లూరి అజయ్‌కుమార్,ల్యాబ్ కిషోర్,గుర్రం మురహరిరావు,డాక్టర్ ముమ్మలనేని రమేష్,గోగినేని పట్టాభిరామారావు,తాతా ఏడుకొండలు,గూడవల్లి బాబూరావు,డొక్కు శ్రీనివాసరావు,అగస్త్య తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీ వాటర్ ను పరిశీలించిన సూపరింటెండింగ్ ఇంజనీర్

**విజయపురిసౌత్, జూలై 31, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుంచి నీటి విడుదల జరిగేటప్పుడు కుడి జలవిద్యుత్ కేంద్రంలోకి వస్తున్న లీకేజీ వాటర్ ను సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకటరత్నం శుక్రవారం పరిశీలించారు. గతంలో కెనాల్ బెడ్ కొట్టుకుపోవడంతో వాల్ దెబ్బతిందని అధికారులు పేర్కొన్నారు.దీనితో నీరు పవర్ హౌస్లోకి లీక్ అవుతుండటంతో మరమ్మతుల నిర్వహణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ మల్లికార్జున రావు,మురళీధర్,ఏఈ యుగంధర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును పాడుచేసుకోవద్దు

దుర్గి జులై 31, ప్రభాతవార్త : మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ధర్మవరం ఆర్చి వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.దుర్గి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, ఈగల్ సభ్యులతో కలిసి ఈ అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దుర్గి ఎస్.ఐ బి. గోపాల్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల మహమ్మారి వల్ల యువత శారీరకంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్తును





పాడుచేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థులు, యువత ఎలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గమనించాలని సూచించారు. 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వండి మండలంలో ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్..కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్.ఐ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ కమిటీ సభ్యులు, స్థానిక పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల టౌన్ జూలై 31 ప్రభాతవార్త:** అన్నీవర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం పట్టణంలోని 10,11,19,22 వార్డుల నందు కూటమి పార్టీల శ్రేణులు తలపెట్టిన ఇంటింటికీ తెలుగుదేశం.. ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వార్డులోని మహిళలు హారతులు పట్టగా,ప్రజలు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో,నియోజకవర్గంలో సాధించిన ప్రగతి వివరాల కర పత్రాలను



అందించుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. వార్డులో జరిగిన అభివృద్ధిని,పంచిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలానే స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని,వాటిని పరిష్కరించవల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, హౌసింగ్ ఏఈ మరియదాసు,పట్టణ పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు,మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి,యెనుముల కేశవ రెడ్డి, బీసీ విభాగం సీనియర్ నాయకులు బృంగా రమణారావు,కజ్జం సైదయ్య,మంజుల వెంకటేశ్వర్లు,వజ్రం నాయక్,బండ్ల బ్రహ్మం,రెడ్యా నాయక్,షేక్ జానీబాష,తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణ

**మాచర్ల టౌన్ జూలై 31 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని గౌడ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రొటేరియన్ వి.సారా స్వరూప సహకారంతో పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,ఉపాధ్యాయులు అందించే నాణ్యమైన విద్యతో



పాటు మంచి విలువలను అలవరచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.డాక్టర్ కొండవీటి రామకోటయ్య, డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, పరిశుభ్రత తో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కృష్ణ,రోటరీ క్లబ్ ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు,మాజీ అధ్యక్షుడు తుమ్మల సత్య ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ ఆలేటి కోటేశ్వరరావు,సీనియర్ రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు, సూర్యదేవర నరసింహారావు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన రొటేరియన్ వి.సారా స్వరూపకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో రోటరీ క్లబ్ తన వంతు సహకారం అందిస్తుందని సభ్యులు హామీ ఇచ్చారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయంతం



పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటి సర్వేలో అన్నీ పార్టీలకు చెందిన బిఎల్ఏలు పాల్గొని సహకారాన్ని అందించారన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తి అయిందని, అందుకు సంబంధించిన ముసాయిదా జాబితా ప్రచురణలో ఉందన్నారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాలకు అందజేస్తామన్నారు. సమావేశంలో మరణించినవారి జాబితా, శాశ్వతంగా వలస వెళ్లినవారి జాబితా, అసలు ఇంతవరకు ఆచూకి లేని వారి జాబితాలను ఆయా పార్టీల నాయకులు అందజేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూరింటెండెంట్ షేక్ కరీముల్లా, మునిసిపల్ పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నల్లపు మౌనిక, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, గోవాడ వెంకటకృష్ణారావు, కలపాల శ్రీనివాసరావు, గోపిశెట్టి వాసు, చందోలు ఇమ్మానియేలు, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

## పార్టీ బలోపేతానికి బిఎల్యేలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీని బూత్ లెవల్ నుంచి బోలపేతం చేసే విషయంలో బిఎల్యేలదే ప్రధాన పాత్ర అని బిజెపి జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. స్థానిక జెఎంఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన నియోజకవర్గ



బూత్‌లెవల్ ఏజెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ జనతాపార్టీ దేశంలో, రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందని, అయితే ప్రచారంలో బిజెపి వెనుకబడి ఉందన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త, బూత్ లెవల్ ఏజంట్ సైనికుడిగా పనిచేయాలన్నారు. దేశానికి బిజెపి నాయత్వంమే అవసరమన్న విషయాన్ని ప్రజానీకం నమ్మారన్నారు. అందుకు వరుసగా మూడు పర్యాయాలు బిజెపికి పట్టం కట్టారన్నారు.పార్టీకి సంబంధించిన వివిధ విభాగాల నాయకులు పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. గోవాడ వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సందర్భంగా వై.వి.సుబ్బారావు, నారాయణరెడ్డి, వరికూటి వీర సుధాకర్, దానబోయిన శివయ్య వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో నారిశెట్టి రామచంద్రమూర్తి, పూల కోటేశ్వరరావు, మునగాల రమేష్, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, తోట జనార్ధనరావు, పాతూరి సోమేశ్వరరావు, ఆకాష్, గురుబాలు, చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు, నరసింగం, ఆరేటి వెంకట్రావు, గోవాడ శ్రీనివాసరావు, తన్నీరు శివరామకృష్ణ, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అన్నపురెడ్డి సాంబిరెడ్డి, జూటూరు మురళి, మాడా సీతారామయ్య, వేజండ్ల శ్రీనివాసరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బీమా చెల్లించేవిధంగా బ్యాంకు అధికారులు చూడాలి

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: పంట రుణాలు పొందిన ప్రతి రైతు నుంచి బీమా ప్రీమియం వసూలు చేసేవిధంగా అన్ని బ్యాంకుల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బా ్యంకుల వద్ద నుంచి రుణాలు పొందినవారి వివరాలను వ్యవసాయశాఖాధికారులకు అందజేస్తే రైతుల ద్వారా ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు తీసుకొంటారన్నారు.



రుణాలు పొందిన రైతుల ఖాతా నుంచి ప్రీమియం వసూలు చేసేవిధంగా బ్యాంకుల అధికారులు చూడాలన్నారు. బ్యాంకర్ల తమ పరిధిలో పంట రుణాలు పొందిన వారి వివరాలను వ్యవసాయాధికారులకు అందజేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు రైతులకు అనుకూలంగా లేవన్నారు. వరి వెదసాగు చేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా చెల్లించి బీమా సౌకర్యాన్ని పొందాలన్నారు.రైతులు తమ పంట రుణాలను విధిగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో మండల తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, సీనియర్ అసిస్టెంట్ నల్లపు మౌనిక, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ బ్యాంకుల అధికారులు, అన్ని గ్రామాల వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

పొన్నూరు, జూలై 31,ప్రభాతవార్త: పొన్నూరు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ బి.అశోక్‌కుమార్ తెలిపారు. 11కెవి అబ్దుల్ కలామ్ ఫీడర్ పరిధిలోని ఇటికంపాడు రోడ్డు, శంకరమఠం, భారత్‌గ్యాస్, సంగం, తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదని, ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించాలన్నారు.

1MN 8 PG-GNT_1MN 8 PG-GNT.qxd 31-07-2026 PM 11:05 Page 1



## ఏపీఎన్ఆర్టీ అమెరికా ఈశాన్య ప్రాంతీయ సమన్వయకర్తగా తెల్లప్రోలు సూర్య నియామకం

**విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీ) అమెరికాలో ఈశాన్య ప్రాంతానికి రీజినల్ కోఆర్డినేటర్ గా తెల్లప్రోలు సూర్యను నియమించింది. ఈ మేరకు ఏపీఎన్ఆర్టీ సంస్థ అధికారికంగా నామినేషన్ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ నియామకంతో అమెరికాలోని ఒహాయో, కనెక్టికట్, మైన్, మసాచుసెట్స్, న్యూ హాంప్‌షైర్, రోడ్ ఐలాండ్, వెర్మాంట్, న్యూ జెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియా, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, డెలావేర్, మేరీల్యాండ్ రాష్ట్రాల్లో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రప్రదేశ్ తెలుగువారికి సంక్షేమ కార్యక్రమాలు, సేవలు, సమస్యల పరిష్కారంలో సమన్వయ బాధ్యతలను తెల్లప్రోలు సూర్య నిర్వహించనున్నారు. స్వచ్ఛంద సేవా బాధ్యతల్లో భాగంగా ఏపీఎన్ఆర్టీ, భారత రాయబార





కార్యాలయం, స్థానిక ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేస్తూ ప్రవాస తెలుగువారి సంక్షేమం కోసం పనిచేయడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి ఏపీఎన్ఆర్టీ మార్గదర్శకాలు, అమెరికా చట్టాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందించనున్నారు. ఈ నియామక పత్రంపై



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్ఆర్ఐ వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ వేమూరి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాలు సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంతకాలు చేశారు. తెల్లప్రోలు సూర్య నియామకంపై ప్రవాస ఆంధ్రప్రదేశ్ తెలుగు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి షాట్‌పుట్ పోటీలకు కేరిడ్జ్ విద్యార్థిని సిరి నందన

**నకరికల్లు, జూలై 31, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన ఎ. సిరి నందన జాతీయ స్థాయి సీబీఎస్ఈ అండర్14 షాట్‌పుట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. జూలై 25న హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ వేదికగా నిర్వహించిన సౌత్ జోన్ సీబీఎస్ఈ క్లస్టర్7 అండర్14 షాట్‌పుట్ పోటీల్లో సిరి నందన పాల్గొని ద్వితీయ స్థానం సాధించిందన్నారు. ఈ విజయంతో సిరి నందన పంజాబ్‌లో (పాటియాలా) జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన తెలిపారు. సిరి నందన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కుటుంబానికి, సంస్థకు, సమాజానికి మరింత గౌరవాన్ని తీసుకురావాలని నాతాని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జ్ కోట బావుజీ అకాడమిక్ ఆఫీసర్ విజయ రాజు, కో కర్రికులర్ యాక్టివిటీస్ కో ఆర్డినేటర్ జగదీశ్, పిఈటి కిషోర్, ఉపాధ్యాయులు సిరి నందనను అభినందించారు.

## కత్వా చెరువును అభివృద్ధి చేయాలంటూ సిపిఐ నాయకులు వినతి

**నరసరావుపేట టౌన్, జూలై 31, ప్రభాతవార్త :** కత్వా చెరువును అభివృద్ధి చేయాలంటూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు శుక్రవారం సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. స్థానిక సత్తెనపల్లి రోడ్ లో ఉన్నటువంటి కత్వ చెరువుని తక్షణమే మెరుగుపరచాలని, అదే విధంగా నిధులు కేటాయించాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వాకింగ్ ట్రాక్‌ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా సిపిఐ పోరాటం చేస్తుందని నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు.



దీనిపైఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, ఎస్కె చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఆంజిరెడ్డి, కోయ శీను, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్-2026 నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలు పూర్తి..

**నరసరావుపేట, జూలై 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలు, పల్నాడు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో భాగంగా నరసరావుపేట నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలు శనివారం విజయవంతంగా నిర్వహించారు. అండర్17, అండర్23 బాల, బాలికల విభాగాల్లో జరిగిన ఈ ఎంపికలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డా. కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (శంకరభారతిపురం), సెంటెన్స్



జూనియర్ కాలేజీ ప్రాంగణంలోని చరితారెడ్డి డిఫెన్స్ అకాడమిలో నిర్వహించారు. ఈ ఎంపిక ల్లో సుమారు 700 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు, పోటీల్లో పాల్గొంటారని పల్నాడు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. నరసింహారెడ్డి తెలిపారు. ఈ పోటీలలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ జి. సురేష్, స్కూల్ గేమ్స్ ఉమెన్స్ సెక్రటరీ వి. పద్మావతి , శాప్ శిక్షకులు మరియు పి.డి, పి.ఈ.టిలు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ

**తెనాలి మున్సిపాలిటీ, జులై31,ప్రభాతవార్త:** డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ముగింపు ర్యాలీ ప్రారంభించిన జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం. శుక్రవారం తెనాలి పట్టణం కొత్తపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుండి జెండా ఊపి డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ముగింపు ర్యాలీప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్ మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి వైరస్ వలన వస్తుందని కానీ ఒకరి నుంచి ఒకరికి దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు డెంగ్యూ వ్యాధి ప్రారంభ దశలో గుర్తించినట్లయితే సులువుగా చికిత్స చేసి పూర్తిగా నయం చేయవచ్చునని ప్రజల సొంత వైద్యము చేసుకొనుట ద్వారా ఈ వ్యాధి ముదిరి ఆసుపత్రిలో చేరే పరిస్థితిని తీసుకొని వస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధిలో జ్వరము తలనొప్పి కండరాల నొప్పులు కనుగుడ్ల నొప్పులు వంటిపై దద్దురు వంటి లక్షణాలు కనబడతాయని అరుదుగా



కొంతమందిలో చిగుళ్ల వెంట ముక్కు నుండి రక్తము కారుతుంటుందని ఈ లక్షణాలు ఎవరికైనా కనిపించినట్లయితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో తగు పరీక్షలను చేయించుకొని మందులను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుతము వర్షాలు పడుతున్న కారణంగా మీరు నిలవండి దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని కనుక ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు . తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి , తెనాలి మునిసిపల్ ఇంచార్జ్ కమిషనర్ జాస్తి రామారావు, తెనాలి యుయల్ బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమోళి , ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్ధంటి రవికుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ సూద శివగణేష్, మలేరియా సూపర్వైజర్లు దీపాల శ్రీనివాసరావు బండారు మల్లేశ్వరరావు ,శివరామ ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు నవీద్ రషీద్ ,శరత్ వేణుగోపాల్ దీపాల శ్రీనివాసరావు భాషిద్ చేబ్రోలు, ఈమని, కొలకలూరు, సంగంజాగర్లమూడి పి.హెచ్. సి ల ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య రంగానికి హబ్‌గా పల్నాడు

### వైద్యులు అడిగినవన్నీ అందిస్తాం: సొంత నిధులతో ఫర్నీచర్ ఏర్పాటు

### కవర్లు, బ్యాగులు అందజేత: ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, జూలై 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న పల్నాడు ప్రాంతాన్ని ఆరోగ్య రంగానికి హబ్బుగా మారిపోతుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో శుక్రవారం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 17 మెడికల్ కళాశాలలు మంజూరుకాగా పల్నాడు ప్రాంతం పిడుగురాళ్లలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి శరవేగంగా పూర్తవుతుందని, ఇప్పటికే ఓపీ విభాగాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. రోజుకు 400 నుంచి 500 ఓపీ వస్తున్నాయని. నియోజకవర్గంలో అర్బన్, రూరల్ హెల్త్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు కావాల్సిన ఏసీలను, ఫర్నీచర్, తాగునీటి సౌకర్యాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో విధులు



నిర్వహిస్తున్న డాక్టర్లు, సిబ్బందికి గత 40 రోజులుగా ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ అందిస్తున్నామన్నారు. వైద్య సేవలు అందించే డాక్టర్లు ఆహ్లాదకర వాతావరణంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే పేద ప్రజలకు చక్కటి వైద్యాన్ని అందించి వారి ఆరోగ్యాలు చక్కగా ఉండేలా చూస్తారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబులకు ఏసీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ వైద్య శాలకు వచ్చే ప్రజలకు మందులు అందించే క్రమంలో తెలియక ఇబ్బంది పడుతున్నారని, వైద్యులు నేరుగా అందిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరికి పేపర్ కవర్‌తోపాటు బయో బ్యాగ్స్ అందించాలని మొత్తం 5,33,812 కవర్లు, బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు అందించే వైద్య సేవలో వైద్యులు అడిగే ప్రతి అవసరాన్ని తీరుస్తామన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పీహెచ్‌సీ సెంటర్లకు తన సొంత నిధులతో అందిస్తున్న పేవర్ కవర్లను, బయో బ్యాగులను అందించారు. వీటిని మండల నాయకులను వారి కేంద్రాల్లో అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, డాక్టర్ వున్న నాగమల్లిఖార్జునరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కన్వీనర్ కనిగిరి శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరాస్వామి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, జనసేన మండల అధ్యక్షుడు రమేష్‌బాబు, బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

## డీఎస్సీ అవకతవకలు: కలెక్టరేట్ లో వైయస్సార్సీపి వినతి

నరసరావుపేట, జులై 31 ప్రభాతవార్త : డీఎస్సీలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను



తక్షణమే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం వైసీపీ పల్నాడు జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ అధ్యయ్యకు వినతిపత్రం అందజేశారు. ముందుగా జిల్లా వైసీపీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లా నాయకులు, కార్యకర్తలు, యువకులతో కలిసి ర్యాలీగా చేరుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు పరిశీలకులు పి. గౌతమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షలు పూర్తి



అవకతవకలు, అవినీతిమయంతో కూడుకున్నాయని ఆరోపించారు. ఈ డీఎస్సీలో అనర్హులకు ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందన్నారు. జీవితకాలం చదివి ర్యాంకు తెచ్చుకున్న వారు కూటమి ప్రభుత్వ అవినీతి వల్ల ఉద్యోగాలు కోల్పోయ్యారని, ఇది చాలా దారుణమైన అంశమని విమర్శించారు. స్పోర్ట్స్ కోటాలో డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వడానికి కొద్దిరోజుల ముందు 447 అనే జీవో తీసుకొచ్చి, ఈ జీవో ఆధారంగా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను 15 20 లక్షలు అమ్ముకోవడం జరిగిందని ధ్వజమెత్తారు. ఉద్యోగాలు నియామక ప్రక్రియ అయిపోయిన వెంటనే ఈ జీవోలను క్యాన్సిల్ చేశారని తెలిపారు. ప్రజలు ఇదంతా గమనిస్తూనే ఉన్నారని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చిన వారికి రాత పరీక్ష నిర్వహించారని, ఇది అవినీతి కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లకు మరియు పరీక్షలు హాజరు కావడానికి ఇబ్బందులు పడుతుంటే చోద్యం చూస్తున్నారా అని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అమ్మ ఒడి పథకానికి సంబంధించి వేసవిలో కరెంట్ బిల్లులు ఎక్కువ వచ్చాయన్న నెపంతో ఒక నరసరావుపేట నియోజకవర్గంలోనే సుమారు 6000 మంది పిల్లలకు అమ్మఒడి పథకాన్ని రద్దు చేశారన్నారు. విద్యాశాఖ మంత్రి అంటేనే అవినీతి మంత్రి అని ఈ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలందరూ లోకేష్ చుట్టూ తిరుగుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటప్పకొండలో 3న సహస్ర ఘటాభిషేకం

నరసరావుపేట, జులై 31 ప్రభాతవార్త : నరసరావుపేట మండలం కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆగస్టు 3 (సోమవారం)న సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి. చంద్రశేఖరరావు



శుక్రవారం తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్, గొల్లపూడి వారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా కోటప్పకొండ దేవస్థానంలో ఈ సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి. చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**నగరం, జులై 31, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. శుక్రవారం ఎస్ వి ఆర్ ఎం కళాశాల ఆధ్వర్యంలో వన్ క్యాడర్ వన్ ట్రీ కార్యక్రమంలో భాగంగా వృక్షారోపణ కార్యక్రమం ఎన్ సీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మనం నాటే మొక్క రేపటి తరాలకు అందించే ఆరోగ్యకరమైన భవిష్యత్తు అన్నారు.



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఎన్ సీసీ ఏ. ఎన్. ఓ లెఫ్టినెంట్ వి. సాంబమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణం రక్షించుకోవడం బాధ్యతగా తీసుకొని మొక్కల పెంపకం చేపట్టాలని తెలియజేశారు. ఎస్ వి ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ పచ్చని భవిష్యత్తు ఆరోగ్యకరమైన సమాజం కోసం తమ వంతు కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీనివాసరావు ,ప్రసన్న బాబు , సూపరిడెంట్ అమరేష్ రెడ్డి ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే

**గుంటూరు క్రైమ్,జులై31,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే "పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ డే" కార్యక్రమంలో శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొని, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నుండి వ్యక్తిగత,సేవా సంబంధిత సమస్యలు,బదిలీలు,పదోన్నతులు,సెలవులు,వైద్య అవసరాలు,ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.ప్రతి వినతిని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి,శాఖ నిబంధనలకు అనుగుణంగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ



అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సిబ్బంది సమస్యలు సకాలంలో పరిష్కారమైతే విధి నిర్వహణలో మరింత సామర్థ్యం,నిబద్ధత,ఉత్సాహం పెరుగుతాయని పేర్కొన్నారు. బదిలీలు,పదోన్నతులు,ఇతర పరిపాలనా నిర్ణయాలు శాఖ నిబంధనలు,ఖాళీలు,పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా చేపడతామని స్పష్టం చేశారు.పోలీస్ సిబ్బంది ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎస్పీ,సిబ్బంది సంక్షేమం మెరుగుపడితేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన,నాణ్యమైన పోలీసు సేవలు అందించగలమన్నారు.అదేవిధంగా ప్రతి పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ,సమయపాలన,అంకితభావంతో వ్యవహరించాలని,ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం,భద్రతాభావం మరింత పెంపొందేలా సేవలందించాలని సూచించారు.

## నిందితుడు అరెస్ట్

**గుంటూరు క్రైమ్,జులై31,ప్రభాతవార్త:** గుంటూరు నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టాపురం పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.పోలీసులు తెలిపి వివరాలు ప్రకారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో దర్యాప్తు చేస్తున్న సందర్భంగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బృందావన్ గార్డెన్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు వెనిగళ్ల సాయికృష్ణ,పులిచర్ల నిలయం, కళ్యాణి రోడ్డు, గుంటూరు టౌన్ గా పోలీసులు గుర్తించారు.ఇతడు గతంలో కూడా పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.ఇటీవల బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన అనంతరం,మళ్లీ డబ్బుల కోసం చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడు ఈ నెల 29న విద్యానగర్ రోడ్డులో డాన్ బోస్కో స్కూల్ సమీపంలోని బిషప్ హౌస్ ముందు పార్క్ చేసి ఉన్న కారులో నుంచి నగదు దొంగిలించినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ.35,000 నగదు స్వాధీనపరచుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అతనిని రిమాండ్ కు తరలించారు.

## వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా వెంకటేశ్వరరెడ్డి

**పిడుగురాళ్ల, జూలై 31, ప్రభాతవార్త :** వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ముడేల వెంకటేశ్వరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాచర్ల పట్టణంలోని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వైసీపీ బీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శెట్టుపల్లి పూర్ణ, జంగమయ్య, షేక్ ఖాదర్, దొండేటి శివశంకర్‌రెడ్డి, షేక్ యాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల రజక సత్రం వైస్ ప్రెసిడెంట్‌గా పూర్ణ

**పిడుగురాళ్ల, జూలై 31 ప్రభాతవార్త :** శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జున రజక సత్రం నూతన పాలక మండలి కమిటిని శ్రీశైలం రజక అన్నదాన సత్రంలో ఫంక్షన్ హాలులో గురువారం ఎన్నుకున్నారు. సత్రం వైస్ ప్రెసిడెంట్‌గా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన శెట్టుపల్లి పూర్ణ ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా నంధ్యాల జిల్లా పాములపాడు మండలం, చెలిమిల్లకు చెందిన కడుమూరి గోపాల్ ఎన్నికయ్యారు. సభ్యులుగా పాలకొల్లు కృష్ణయ్య, గౌరయ్య గారి లక్ష్మన్న, పగడాల సాంబశివరావు, బొప్పరాజు శ్రీనివాసరావు, నాగభూషణం, అల్లంపల్లి



నిరంజన్ దాస్, గోవిందప్ప, అల్లంపలిన్ల వేణుమాధవ్, బిక్షపతి, వెంకటేశ్వర్లు, రాచకొండ నాగయ్య, పెద్ద కాశయ్య, బాల అంకయ్య, చెన్నుపల్లి సింగయ్య, లింగమ్మ, మౌలాలి, రామన్న, కాశయ్య, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శెట్టుపల్లి సాంబయ్య, వానర్ల నాగరాజు, కేతురు మధు, లింగాల సీతయ్య, పొట్టసిరి అంకారావు నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## 2న మెగా ఉచిత వైద్య శిబిరం

గురజాల, జూలై 31 ప్రభాతవార్త : డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి 2వ వర్ధంతి సందర్భంగా చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఈనెల 2వ తేదీన పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. శిభిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, పల్మనాలజీ, ఈఎన్‌టి వైద్యులు పాల్గొని



ఉచితంగా వైద్యం అందించి మందులను అందజేస్తారన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందిస్తారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ శిభిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ధర్మాన్ని కాపాడాల్సిన నేతలే అధర్మం చేస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే కాసు

గురజాల, జూలై 31 ప్రభాతవార్త : ధర్మాన్ని కాపాడాల్సిన నేతలో అధర్మం చేస్తే, నీతిగా బతకాల్సిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అవినీతి చేస్తే ప్రజలు ఏం చేయాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తిరుమల టిక్కెట్స్ సైతం అమ్మకాల విక్రయంపై నిరసనగా శుక్రవారం గురజాలలో



కొబ్బరికాయలు కొట్టి విలేకరులతో మాట్లాడారు. గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం, సంక్షేమం అందిస్తాం అని చెప్పి గెలిచిన టీడీపీ నేతలు గుడిని, గుడిలోని లింగాన్ని మింగే పరిస్థితులు దాపురించాయన్నారు. లిక్కర్, గంజాయి, మైనింగ్, పేకాట క్లబ్బులు నిర్వహిస్తూ టీటీడీ దేవస్థానం టిక్కెట్లు అమ్ముకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు పరిశీలకుడు యెనుముల మురళీధరరెడ్డి, మాచర్ల నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, పోలు వీరారెడ్డి, అమరారెడ్డి, కర్రా చిన కోటేశ్వరరావు, నాగుల్ మేస్త్రి, జక్కా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేని ఆర్థికసాయం

**గురజాల, జూలై 31 ప్రభాతవార్త :** గురజాల పట్టణంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన పల్నాడు సేవా సమితి అధ్యక్షుడు ముళ్లపాటి కృష్ణమూర్తి కుటుంబానికి అండగా ఉంటామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఇంజనీరింగ్ చదువుతున్న కృష్ణమూర్తి కుమార్తె లక్ష్మిప్రియ చదువు నిమిత్తం రూ.50 వేల ఆర్థికసాయం అందించారు.



## చర్లగుడిపాడు - జనార్ధనపురం తారు రోడ్డు నిర్మాణం

గురజాల, జూలై 31 ప్రభాతవార్త : మండలంలోని చర్లగుడిపాడు నుంచి జనార్ధనపురం వరకు తారు రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం కూటమి నేతలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రోత్సాహంతో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఈ తారు రోడ్డురోడ్డును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని



గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, బొల్లయ్య, శరమాల హనుమంతురావు, నవులూరి శ్రీరామ్మూర్తి, చాగంటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నేత రాంబాబు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## సెక్యూరిటైజేషన్ 2002 చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు. రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన పిదప రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాబడినది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేదీ మరియు మొత్తం |
|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001386404, శ్రీమతి షేక్ హసీనా బేగం - దివంగత శ్రీ షేక్ మహమ్మద్ గౌస్ భార్య మరియు చట్టపరమైన వారసురాలు (సహ-రుణగ్రహీత - దివంగత శ్రీ షేక్ మహమ్మద్ గౌస్ యొక్క చట్టపరమైన వారసురాలు - రుణగ్రహీత) | 09-ఏప్రిల్-26 రూ. 6,36,264/- రూపాయలు ఆరు లక్షల ముప్పై-ఆరు వేల రెండు వందల అరవై-నాలుగు మాత్రమే 08-ఏప్రిల్-26 నాటికి |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్టీసీని ప్రైవేటీకరించవద్దని, అది ప్రభుత్వ పరిధిలోనే కొనసాగాలని, ఏ ఒక్క డ్రైవర్‌ని కానీ, కండక్టర్‌ని కానీ, ఇతర ఉద్యోగిని కానీ విధుల నుంచి తొలగించవద్దని, ఇతర డిపోలకు బదిలీ చేయవద్దని జెఎసి నాయకులు డిమాండ్ చేశారని ఎండి తెలిపారు. అన్ని అంశాలపై జరిపిన చర్చలు సఫలం అయ్యాయని జెఎసి నాయకులు అన్నారు.

# ఆగస్టు, సెప్టెంబరులో రైతులకు గడ్డుకాలమే

## భారత వాతావరణ శాఖ అంచనా

**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు పంటలు వేసే వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం తన నెలవారీ అంచనాలు వెల్లడించింది. వీటిని అనుసరించి ఆగస్టు, సెప్టెంబరులో ఎపిలో రైతులకు గడ్డుకాలమే కానున్నది. ఇక మలిదశ రుతుపవన వర్షాలు సాధారణంగా కంటే తక్కువగా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అంటే ఆగస్టు, సెప్టెంబర్ వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతుందని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబర్ కాలంలో దేశవ్యాప్త వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ)లో 94 శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక నెల లేదా సీజన్‌లో నమోదైన వర్షపాతాన్ని, సాధారణంగా 30 నుంచి 50 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి సగటుగా లెక్కించడాన్ని ఎల్‌పిఎ అంటారు. 1971 నుంచి 2020 వరకు చారిత్రక డేటా ప్రకారం, ఆగస్టు- సెప్టెంబరు కాలానికి దేశవ్యాప్త సగటు వర్షపాతం (ఎల్‌పిఎ) 422.8 మి.మీ.గా ఉంది.

**ప్రాంతాలవారీగా ప్రభావం ఎలా ఉంటుందంటే?:** వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ, 'ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. అయితే దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, మధ్య, వాయువ్య భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలు, తూర్పు, ఈశాన్య భారతదేశాల్లో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని తెలిపారు.

**ఎపిలో విపత్తు నిర్వహణ వ్యవస్థలపై కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల సమీక్ష:** ఎపిఎస్‌డిఎంఎ కార్యాలయాన్ని ఎన్‌డిఎంఎ, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం శుక్రవారం సందర్శించింది. విపత్తుల ముందస్తు సన్నద్ధత బలోపేతంపై కేంద్ర ప్రభుత్వ అధికారులు సమీక్షించారు. వడగాలులు, పిడుగుపాట్ల నివారణ కార్యాచరణపై అధికారులతో చర్చించారు.

ఎస్‌డిఆర్ఎఫ్ బెటాలియన్ల సామర్థ్య పెంపుపై కేంద్ర బృందం దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ఆధునిక పరికరాల సమీకరణ, అగ్నిమాపక సేవల విస్తరణపై సమీక్షించారు.

విపత్తు నిర్వహణ ప్రణాళికల నవీకరణపై ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. అలాగే, ఎన్‌డిఎంఐఎస్ పోర్టల్‌లో సమాచార నమోదు తీరును పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ఐడిఆర్ఎన్ పోర్టల్ వినియోగంపై కీలకంగా చర్చించారు. జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విపత్తు నిర్వహణ బలోపేతమే లక్ష్యమని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విపత్తు నిర్వహణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రజలకు వేగవంతమైన విపత్తు సేవలందించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ఎపిలో పర్యటించామని వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో సాంకేతికత వినియోగం పెంపుపై కార్యాచరణ చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు.

## వ్యాసాశ్రమంలో రాజకీయ జోక్యం వద్దు




**తిరుపతి(హెల్త్), జులై 31 ప్రభాతవార్త:** ఎంతో ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన వ్యాసాశ్రమం విద్యార్థులకు విద్యను, జ్ఞాన దానం చేసిన ఆశ్రమం వేదాశ్రమం అని శ్రీనివాసనంద సరస్వతి స్వామి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేదాశ్రమంలో చిన్నచిన్న తప్పులు జరిగి ఉంటాయని, వేదాశ్రమ పరిరక్షణ సమితి, పూర్వ విద్యార్థులతో కలిపి దక్షిణ భారతదేశ సాధు సంతులతో, విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సంస్థలతో కలిపి త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకొని, చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని, ఆశ్రమంలో రాజకీయ జోక్యం వద్దు అని కోరారు. ఏర్పేడు ఆశ్రమం హిందూ సనాతన ధర్మానికి కేంద్ర బిందువుగా ఉన్నదని పేర్కొన్నారు. స్వామి సమస్యలు స్వాములే పరిష్కరించుకుంటామని చెప్పారు. ఎపి సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అట్లూరి నారాయణరావు మాట్లాడుతూ అవినీతి ఆరోపణలతో మన ఆశ్రమాన్ని మనమే కించపరచుకోవడం, ఒకరి మీద ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలతో సనాతన ధర్మం సన్నగిల్లితుందన్నారు. తొందరలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతిదీ చర్చించుకొని సమస్య పరిష్కరించు కుందామని హితవు పలికారు. శివానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ వ్యాసాశ్రమం 100సంవత్సరాల చరిత్ర కలిగి శతాబ్ది ఉత్సవాలు జరుపుకుం టున్నదని అన్నారు. అందరం కలిసి ఆశ్రమాన్ని కాపాడుకోవాలని, సమస్యల ను చర్చల ద్వారా పరిష్కరించుకుందామని పరిరక్షణ సమితి సభ్యులకు, పూర్వ విద్యార్థులు, స్వామీజీలను కోరారు. ఈ సమావేశంలో సాంబశివానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు 'మిషన్ చలో గావ్ కీ ఔర్' రథయాత్ర

### అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అశోక్‌సింగ్

**జగ్గయ్యపేట, జులై 31 ప్రభాతవార్త:** ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు దేశవ్యాప్త 'మిషన్ చలో గావ్ కీ ఔర్' రథయాత్ర చేపట్టినట్లు అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అశోక్‌సింగ్ జాదోన్ అన్నారు. రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయితీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కుల అమలు, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను మేల్కొలిపేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశవ్యాప్త 'మిషన్ చలో గావ్ కీ ఔర్' రథయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పరిషత్ ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, టిడిపి నేతలు కట్టా వెంకటనరసింహారావు, అడుసుమల్లి ప్రభాకరరరావు, సర్పంచ్ నెమలి ఏసమ్మ, బండి శ్రీకాంత్, తాటి రామారావు, ఫీల్డ్ సహాయకులు నెమలి లత రమేష్, సీనియర్ మేట్ శారద తదితరులు పాల్గొన్నారు.



మిషన్ చలో గావ్ కీ ఔర్ రథయాత్రలో బండిపాలెం సందర్శించిన అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అశోక్‌సింగ్ జాదోన్

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, జులై 31 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సిసి రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు బ్రహ్మసముద్రం మండలం భైరసముద్రంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామస్థుల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎన్‌టిఆర్ విగ్రహ కట్టకు మెరుగులు దిద్దేందుకు తన స్వంత నిధుల నుంచి రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులు, మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పదవీ విరమణ రోజే ఆంధ్ర వర్సిటీ మాజీ విసి ప్రసాదరెడ్డి సస్పెన్షన్

**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి పదవీ విరమణ రోజే సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన శుక్రవారం పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై వచ్చిన తీవ్రమైన అవినీతి, అధికార దుర్వినియోగ ఆరోపణలపై విజిలెన్స్, విచారణ కమిటీలు సమర్పించిన నివేదికల ఆధారంగా ఎయు పాలకమండలి సమావేశంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎయు విసిగా నియమితులైన ప్రసాదరెడ్డిపై మొదటి నుంచి అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. నిధుల దుర్వినియోగం, అధికార దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి పలు అంశాలపై ఫిర్యాదులు అందాయి. దీనిపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, ఆయన అక్రమాలకు పాల్పడినట్లు తేల్చింది. నిధుల దుర్వినియోగం, అక్రమాస్తుల ఆరోపణలపై ఎసిబితో విచారణ జరిపించాలని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తన నివేదికలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. విసిగా తన పదవీకాలంలో ప్రసాదరెడ్డి ఒక విద్యావేత్తగా కాకుండా వైసిపి కార్యకర్తలా వ్యవహరించారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాన్ని పూర్తిగా రాజకీయ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చారని, విసి కార్యాలయాన్ని పార్టీ ఆఫీసుగా నడిపారని ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా, జివిఎంసి ఎన్నికల సమయంలో వైసిపి కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాల రూపకల్పన వంటివి విసి ఛాంబర్ నుంచే జరిగాయని పలువురు ఆరోపించారు. విద్యార్థులతో రాజకీయ సర్వేలు చేయించారని కూడా విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ ఆరోపణలు, విజిలెన్స్ నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన ఏయూ పాలకమండలి, ప్రసాదరెడ్డిని సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. పదవీ విరమణ చేసే రోజునే సస్పెన్షన్ వేటు పడటం ఎయు చరిత్రలో చర్చనీయాంశంగా మారింది.

# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆరోగ్య పరిశోధన రంగం అభివృద్ధి

- విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్రమంత్రి ప్రతాప్‌రావు జాదవ్

**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఆరోగ్య పరిశోధన రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వైద్య కళాశాలలు, పరిశోధనా సంస్థల్లో అత్యాధునిక పరిశోధన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేసింది. ప్రజారోగ్య సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను అందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య పరిశోధన ప్రోత్సాహం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి కేంద్ర రంగ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపింది. ఈ మేరకు విజయవాడ లోక్‌సభ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర రంగ పథకం కింద మల్టీ యూనిట్లలో ఏర్పాటైన స్థానిక పరిశోధన సలహా కమిటీలు పరిశోధన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఆమోదిస్తున్నాయని తెలిపారు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 4,925పరిశోధన ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయి. వీటిలో 1,796 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తికాగా, 1,801 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. మరో 1,282 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉండగా, 46 ప్రాజెక్టులు వివిధ కారణాలతో విరమించబడ్డాయి అని అన్నారు.

## పద్మావతి వర్సిటీ నూతన కార్యనిర్వాహక మండలి



**తిరుపతి, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి నూతన కార్యనిర్వాహక మండలి శుక్రవారం ప్రభుత్వం నియమించింది. మూడు సంవత్సరాల కాలానికి విద్యావిభాగంలో నిపుణులైన ఆరుగురు మహిళలను నూతన కార్యనిర్వాహక మండలిగా ఏర్పాటు చేసింది. నూతనంగా ఏర్పాటు చేసిన కార్యనిర్వాహక మండలిలో విశ్వవిద్యాలయంకు చెందిన సీనియర్ ప్రొఫెసర్ ప్రతినిధిగా కమ్యూనికేషన్, జర్నలిజం విభాగం ప్రొఫెసర్ ఆచార్య సి.వాణి, విశ్వవిద్యాలయం తరఫున ప్రిన్సిపాల్/ డీన్ ప్రతినిధిగా సామాజిక శాస్త్రాలు, హ్యూమానిటీస్ మేనేజ్‌మెంట్ పాఠశాల డీన్ ప్రొఫెసర్ పి. విజయలక్ష్మి ‌ ్మని ప్రభుత్వం నామినేట్ చేసింది. వివిధ వృత్తి పరమైన విద్యారంగాలకు చెందిన నలుగురు ప్రముఖులను కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకురాలు, ఎండి డాక్టర్ సుచిత్ర కె. ఎల్లా, స్విమ్స్ విశ్వవిద్యాలయంకు చెందిన కార్డియాలజీ విభాగం డాక్టర్ వి.వనజాక్షమ్మ, చీఫ్ డేటా సైన్స్ ఇంజినీరింగ్ ఆఫీసర్ సాస్కెన్ టెక్నాలజీస్ లిమిటెడ్ నిర్మల దాట్ల, మాజీ ఉపకులపతి, కర్ణాటక రాష్ట్ర మహిళా విశ్వవిద్యాలయం చైర్మన్ డాక్టర్ మీనా రాజీవ్ చంద్రవార్కర్ ఉన్నారు.

## కొత్తూరు కెజిబివిలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా), జులై 31 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని టైప్-4 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి) వసతి గృహంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం లక్కయ్యగూడ గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (బైపిసి) చదువుతోంది. శుక్రవారం ఉదయం ఆమె తన గది నుంచి బయటకు రాకపోవడంతో సహచర విద్యార్థులు, సిబ్బంది వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని విగతజీవిగా వేలాడుతూ కనిపించింది. విషయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి నిశితంగా ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు. గ్రామస్థులు, గిరిజన సంఘాల నాయకులు కెజిబివి వసతి గృహం వద్దకు భారీగా చేరుకుని ఆందోళనకు దిగారు. తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ఈ మరణం వెనుక ఖచ్చితంగా కుట్ర దాగి ఉందంటూ బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. మృతికి దారి తీసిన అసలు కారణాలను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఒంగోలులో యువకుడి దారుణ హత్య

**ఒంగోలు (క్రైమ్), జులై 31 ప్రభాతవార్త:** ఒంగోలు నగరంలోని రాజాపానగల్ రోడ్ ఎనిమిదో లైన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన కత్తిపోట్ల ఘటన తీవ్ర విషాదానికి దారితీసింది. అదే ప్రాంతానికి చెందిన విష్ణుమూర్తిపై ఎదురింట్లో నివాసం ఉండే సిద్దు కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఆయన ప్రాణాలు నిలవలేదు. ఘటనపై సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, టూ టౌన్ సిఐ వీరనాయక్ ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఉన్న వారి వాంగ్మూలాలను నమోదు చేస్తూ సిసిటివి కెమెరాల దృశ్యాలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తూ హత్యకు గల అసలు కారణాలను వెలికితీసే పనిలో నిమగ్నమయ్యారు. పూర్తి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలను వెల్లడిస్తామని డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు.

## మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.16.92 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్

**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త:** మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు మ్యాచింగ్ గ్రాంట్ రూ.16.92 కోట్లు న్యాయవాదుల కుటుంబాలకు పంపిణీ చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ (తాత్కాలిక కమిటీ) సమావేశం నిర్ణయించింది. శుక్రవారం అమరావతిలోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో ఇప్పటికే ఆమోదించిన 423మంది మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు పంపిణీ చేయాలని తీర్మానించింది. ఈ తాత్కాలిక కమిటీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఆలూరి రామిరెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు బి.వెంకటరమణమూర్తి, ఉప్పలపాటి శ్రీనివాసరాజులు సభ్యులుగా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు ప్రతినిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ (తాత్కాలిక) కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ ఆర్థిక సహాయం అడ్వకేట్ల కుటుంబాలకు క్లిష్ట పరిస్థితుల్లో గణనీయమైన భరోసాను కల్పిస్తుందని కమిటీ పేర్కొంది. అదే విధంగా మిగిలిన 727మంది మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు సంబంధించిన రూ.29.8 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్‌ను కూడా వీలైనంత త్వరగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిటీ కోరింది. ఈ నిధుల విడుదల ద్వారా ఆ కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా లభించి, వారు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు తోడ్పడుతుందని కమిటీ అభిప్రాయపడింది.

## అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరిపించండి

**జగ్గయ్యపేట, జులై 31 ప్రభాతవార్త:** జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు అవినీతి పనులు జరిగాయని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్‌లో టిడిపి, జనసేన కౌన్సిలర్ల మధ్య పలు అవినీతి పనలపై వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి వైస్‌చైర్‌పర్సన్ పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ కూడా అవినీతి పనులు జరిగాయంటూ బాధ్యులైన అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరగా, చర్యలు తప్పవని పేర్కొన్నారు.

11_11.qxd 01-08-2026 AM 12:24 Page 1



### డా. నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్

# దేశానికే గర్వకారణం

### కేంద్రహోంమంత్రి అమిత్‌షా అభినందన లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 31:** ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డా. దత్తాత్రేయుడు నోరికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేయడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హర్షం వ్యక్తం చేశారు. వైద్యరంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా దక్కిన ఈ పురస్కారం పట్ల సంతోషం వ్యక్తంచేస్తూ, డా. నోరికి హోంమంత్రి ఒక ప్రత్యేక అభినందన లేఖ పంపారు. కేన్సర్ చికిత్స, పరిశోధన రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రమాణాలు నెలకొల్పి, ఎంతో మందికి పునర్జన్మ ప్రసాదించిన డా. నోరి సేవలను అమిత్‌షా ఈ లేఖలో విశేషంగా కొనియాడారు. విజ్ఞానం, సేవ, సహానుభూతి కల బోసిన ఆయన వైద్య ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో పద్మ పురస్కారాలకు సరికొత్త అర్థం చేకూరిందని హోంమంత్రి స్పష్టం చేశారు. కేవలం ప్రశంసల కోసం కాకుండా, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసే నిజమైన మౌనసాధకులకు, కర్మయోగులకు నేడు జాతీయ పురస్కారాలు దక్కుతున్నాయని పేర్కొన్నారు. రోగుల సం క్షేమం పట్ల డా. నోరి కనబరుస్తున్న అంకితభావం కేవలం వ్యక్తిగత విజయం కాదని, అది స్వార్థరహిత విలువలపై నిలబడి దేశప్రగతికి దిశానిర్దేశంచేసే దేశభక్తికి నిదర్శనమని హోంమంత్రి అన్నారు. పరోపకారం విశిష్టతను తెలిపే సంస్కృత శ్లోకాన్ని ఉదహరించిన అమిత్‌షా.. డా. నోరి సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో మరింత కాలంపాటు సమాజానికి తన అమూల్యమైన సేవలను అందించాలని ఆకాంక్షి స్తూ తన లేఖను

## కుప్పకూలిన భవనం.. 9 మంది మృతి

**భివాండి, జులై 31:** ముంబైకి దగ్గరలో ఉన్న భివాండిలోని బాలాజీనగర్ ప్రాంతంలో గురువారం రాత్రి సుమారు 11:30 సమయంలో నాలుగు అంతస్తుల భవనం కూలింది. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. ఈ భవనంలో ప్రతి అంతస్తుకు 12 గదుల చొప్పున మొత్తం 48 గదులు ఉన్నాయి. ఈ భవనం కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. దీంతో అక్కడ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సమయంలో భవనం కూలిపోయింది. రాత్రి 9 గంటల సమయంలో భవనం నుంచి విరిగిపడుతున్న శబ్దం రావడంతో స్థానికులు అధికారులకు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి భవనంలోని కొన్ని కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఇంకా కొంతమందిని తరలించే క్రమంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అగ్నిమాపక సిబ్బంది శిథిలాలు తొలగించి మృతదేహాలను వెలికితీశారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. నాలుగు అంతస్తుల కోహినూర్ భవనంలో ఒక్కో అంతస్తులో 12 గదుల చొప్పున మొత్తం 48గదులు ఉన్నాయి. పాత భవనం కావడంతో మున్సిపల్ అధికారులు ఇప్పటికే దానిని నివాసయోగ్యం కానిదిగా ప్రకటించారు.

### విజయవాడ ఫొటో ట్రేడ్ షో సద్వినియోగం చేసుకోవాలి

రేపల్లె, జూలై 31, ప్రభాతవార్త: విజయవాడలో ఆగస్టు 1,2,3 తేదీలలో నిర్వహించే విజయవాడ ఫొటో ట్రేడ్ షో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఫొటో, వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె ఫొటో గ్రాఫర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగానికి చెందిన నూతన టెక్నాలజీ పరికరాలను ఆవిష్కరిస్తారని చెప్పారు. కెమెరాలు, లెన్సులు, డ్రోన్లు తదితర అత్యాధునిక పరికరాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశంతో పాటు లైవ్ డెమోన్‌స్ట్రేషన్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసూరి మాధవరావు, తోట శ్రీహరి, కె. రాజేష్, వాసు, ప్రకాష్, శ్రీను, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఓటు పోతుందనే భయం ఏ ఒక్కరికి అవసరం లేదు

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్**

**గుంటూరు మెడికల్, జూలై 31, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా బి ఎల్ ఓ లు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పత్రాలు ఇచ్చి, తిరిగి తీసుకునే గడువు ఈనెల 24తో ముగిసిందని, నమూన ఓటర్ల జాబితా ఆగస్టు 1వ తేదీ నుండి అందరికీ అందుబాటులోకి వస్తుందని ఆ జాబితాలో ఎవరికైనా ఓటు లేకపోతే ఆందోళన చెందవలసిన అవసరం ఏమాత్రం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నమూనా ఓటర్ లిస్టులో పేరు లేని వారికి తగిన పత్రాలతో ధ్రువీకరించి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. గత 24 సంవత్సరముల నుండి మరణించిన ఓటర్లను, రెండు చోట్ల ఓట్లు కలిగిన (డూప్లికేట్ )ఓటర్లను, ఒక నియోజకవర్గము నుండి మరొక నియోజకవర్గముకు, రాష్ట్రముకు బదిలీ అయిన ఓటర్లను, అసలు ఆచూకీ తెలియని ఓటర్లను సర్ ప్రక్రియలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 59 వేలకు పైగాను, తూర్పు నియోజకవర్గం లో 49 వేలకు పైగాను ఓటర్లను గుర్తించి, ఓటర్ల లిస్టు నుంచి తొలగించడం జరిగిందన్నారు. గుంటూరు జిల్లాలో సర్ ప్రక్రియ ఈ సి గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చాలా పారదర్శకంగా జరిగిందని ఇందులో ఎలాంటి అపోహలకు, అపార్థాలకు తావు లేదన్నారు. ప్రభుత్వ బిఎల్ఓ లు, రాజకీయ పార్టీల బి ఎల్ ఏ ల సమక్షంలోనే ఆ ఓటర్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. ఈ తొలగించిన ఓట్ల శాతం 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కాని ఓట్ల శాతంతో సరిపోల్చడం జరిగిందన్నారు. చాలా స్వల్ప తేడా తప్ప పెద్ద తేడా ఏమీ లేదన్నారు. దాదాపు సరిపోయా అన్నారు. తొలగించిన వారిలో ఎవరైనా నియోజకవర్గంలో ఉంటే మళ్లీ ఫార్మ్ 6 ద్వారా ఓటును నమోదు చేసుకోవచ్చు అన్నారు.

# మొరాకో నుంచి స్యూటాలోకి 60వేల మంది చొరబాటు

**• వలసజీవుల కట్టడి కోసం సైన్యం మోహరింపు • తొక్కిసలాటలో 34 మంది మృతి**



**మాడ్రిడ్, జులై 31:** మొరాకో నుంచి స్పెయిన్‌కు చెందిన ఉత్తర ఆఫ్రికా స్వయం ప్రతిపత్తి ప్రాంతమైన స్యూటాలోకి వేలాది మంది వలస దారులు ఒక్కసారిగా ప్రవేశించడం తో అక్కడి పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. స్థానిక పోలీసు బలగాలు పరిస్థితిని అదుపులోకి తీసుకు రాలేక పోవడంతో స్పెయిన్ ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడంతో పాటు పోలీసులకు సహా యంగా సైనిక బలగా లను మోహరించింది. వలసదారుల్లో చాలామంది సరిహద్దు కంచెను ఈదుకుంటూ సముద్ర మార్గంలో స్యూటాలోకి చేరగా, మరికొందరు బ్రేక్‌వాటర్ల ద్వారా కాలినడకన ప్రవేశించారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలో వలసదారులు రావడంతో ఆశ్రయ కేంద్రాలు కిక్కిరిసి పోయాయి. తొక్కిసలాటలో 34 మంది చనిపోయారు. ప్రభుత్వ డేటా ప్రకారం సుమారు 60వేల మందికిపైగా వలసజీవులు ఒక్కసారిగా క్యూటాలోకి చొచ్చుకుని వచ్చినట్లు స్పెయిన్‌ప్రధాని పెడ్రో శాంచెజ్ ప్రకటించారు. స్థానిక అధికారులు దీనిని మానవతా, సామాజిక అత్యవసర పరిస్థితిగా అభివర్ణించారు. స్యూటాలో భద్రతా పరిస్థితిని మెరుగుపర్చేందుకు సివిల్ గార్డుకు సైన్యం సహకరిస్తోందని స్పెయిన్ ప్రభుత్వం వెల్లడించింది. అదనంగా కోస్ట్‌గార్డ్ నౌకలు, డైవింగ్ బృందాలను కూడా మోహరించారు. పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించేందుకు స్పెయిన్ అంతర్గత వ్యవహా రాల మంత్రి ఫెర్నాండో గ్రాండేమార్లాస్కా స్యూటా పర్యటించనున్నారు. స్యూటా, మెలిల్లా స్పెయిన్‌కు చెందిన ఉత్తర ఆఫ్రికాలోని రెండు స్వయంప్రతిపత్తి ప్రాంతాలు. ఇవే యూరోపియన్ యూనియన్‌కు ఆఫ్రికాతో ఉన్న ఏకైక భూసరిహద్దులు కావడంతో యూరప్ చేరాలనుకునే వలసదారులకు ప్రధాన ప్రవేశ ద్వారాలుగా మారాయి. 1580 నుంచి స్పెయిన్ ఆధీనంలో ఉన్న స్యూటాలో సుమారు 85 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ క్రైస్తవులు, ముస్లింలతో పాటు స్పానిష్, మొరాకో మూలాల ప్రజలు నివసిస్తున్నారు. అయితే మొరాకో మాత్రం స్యూటా, మెలిల్లాలను స్పెయిన్ భూభాగాలుగా అధికారికంగా గుర్తించకుండా, ఆక్రమిత ప్రాంతాలుగా పేర్కొంటోంది. స్పెయిన్ భూభాగంలోకి నేరుగా ప్రవేశించే అవకాశం ఉండటంతో మెరుగైన ఉపాధి, భద్రత కోసం యూరప్‌కు చేరాలనుకునే వలసదారులు స్యూటాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. మొరాకో తీర ప్రాంతాల నుంచి ఈదుకుంటూ రావడం, కంచెలను దాటేందుకు ప్రయత్నించడం తరచుగా జరుగుతోంది. ఇప్పటికే 1,500మందికిపైగా వలసదారులు స్యూటాకు చేరగా, గురువారం మరోసారి వేలాది మంది రావడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆశ్రయ కేంద్రాల్లో ఖాళీ లేకపోవడంతో కొత్తగా వచ్చిన వారికి వసతి కల్పించడం అధికారులకు సవాల్‌గా మారింది. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని మైనర్ బాలల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలు తమ సామర్థ్యానికి 2,400 శాతం మేర అధికంగా నిండిపోయినట్లు అధికారులు తెలిపారు. స్థానిక భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించలేకపోవడం తోనే సైన్యాన్ని రంగంలోకి దించాల్సి వచ్చిందని స్పెయిన్ ప్రభుత్వం పేర్కొం ది. సివిల్ గార్డ్ ప్రతినిధులు పరిస్థితిని "పూర్తి గందరగోళం"గా అభివర్ణిస్తూ, సరిహద్దు వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించారు.

# దుర్గమ్మకి భక్తిశ్రద్ధలతో ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జులై 31 ప్రభాతవార్త:** ఆషాఢం సారె తెచ్చిన భక్తజనం భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకి సమర్పించారు. శుక్రవారం కావడంతో రద్దీ పెరిగింది. శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర, సారెలతో ఇంద్ర కీలాద్రికి 18వ రోజు పెద్దఎత్తున మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. భక్తుల రద్దీ ఎక్కువగా వుండడంతో ఇఓ వికె శీనా నాయక్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2.30 వరకు రు.500 అంతరాలయ దర్శనం, విఐపి దర్శనాలను రద్దు చేశారు. దీంతో భక్తులకు త్వరితంగా దర్శనమయింది. భక్తులందరికి క్యూలైన్లలో త్రాగడానికి మంచినీరు, దర్శనం అనంతరం ఉచిత భోజనం, ఉచిత ప్రసాద వితరణ అందేలా ఇఓ చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మని సిసిఎల్ఎ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. జయలక్ష్మి కుటుంబంతో సహా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదము, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎం.వెంకట్రావు రూ.1,00,000 విరాళము శుక్రవారం సమర్పించారు. వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

**ఆనంద డోలికల్లో ఊగిసలాడిన భక్తసంద్రం:** ఇంద్రకీలాద్రిపై శుక్రవారం భరత నృత్య ప్రదర్శన భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. ఆధ్యాత్మిక భావనను పెంపొందించేలా నిర్వహిస్తున్న 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమాల్లో గుడివాడకు చెందిన సరితా నెహ్రూ బృందం శాస్త్రీయ నృత్య రీతులతో దేవతా మూర్తులను కీర్తిస్తూ పలు ఆధ్యాత్మిక, భక్తిరసపూరిత కీర్తనలకు అద్భుతమైన అభినయాన్ని, నృత్య రీతులను ప్రదర్శించగా భక్తులు ఆద్యంతం ఆసక్తిగా తిలకించి, కళాకారుల ప్రతిభను కరతాళ ధ్వనులతో అభినందించారు. ఆలయ అధికారులు ప్రదర్శన ఇచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

**ఆగస్టు 13నుండి శ్రావణమాసం ఉత్సవాలు:** దుర్గమ్మ ఆలయంలో ఆగస్టు 13 నుండి శ్రావణమాసం ఉత్సవాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఆగస్టు 21న శ్రీవరలక్ష్మి వ్రతం, 4వ శుక్రవారం సామూహిక శ్రీవరలక్ష్మి వ్రతాలు (ఉచితం, ఆర్జితం సేవలుగా) నిర్వహిస్తామన్నారు.

**పవిత్రోత్సవాలు:** ఆగస్టు 27 నుండి 29 వరకు దుర్గమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి:** సెప్టెంబర్ 4వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు దుర్గమ్మ సన్నిధిలో నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. ఉదయం 8 గంటలకు అనివేటి మండపంలో శ్రీకృష్ణునికి పూజలు, సాయంత్రం దేవస్థానపండితులతో పురాణ ప్రవచనం, ఉట్టి కొట్టుట నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొనాలన్నారు.

## పర్యాటకంగా ఆకట్టుకునేలా అమరావతి

**• ప్రత్యేక ఆకర్షణగా స్నో వరల్డ్, ప్లానెటేరియం**



**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధానిని పర్యాటక ఆకర్షక నగరంగా ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నది. ఎక్కడిక్కడ టూరిజం స్పాట్లును అమలు చేస్తోంది. శాఖమూరు సెంట్రల్ పార్కులో 50 ఎకరాల్లో ఎడ్వంచర్ పార్క్, ఎమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం రిసార్ట్‌లను అభివృద్ధి చేయనుంది. ఎడ్వంచర్ పార్క్‌కి 15, ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌కి 25, ఎకో టూరిజం రిసార్ట్‌కి పది ఎకరాల చొప్పున ఇప్పటికే కేటాయించింది. ఎడ్వంచర్ పార్క్‌లో స్నో వరల్డ్, 8కె రిజల్యూషన్‌తో అత్యాధునిక ప్లానెటేరియం వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసీ) పర్యవేక్షణ లో ఈ ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు 2019కి ముందు ఒప్పందం చేసు కున్న డెవలపర్లనే కొనసాగిస్తున్నారు. వెట్, డ్రై రైడ్‌లు, వాటర్ స్పోర్ట్స్‌తో ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. రివర్‌బే అమరావతి ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే సంస్థ డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డిబిఎఫ్ఒటి) విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టింది. దీనిలో 29-30 వరకు వాటర్ స్లైడ్‌లు రైడ్‌లు, వేవ్ పూల్ వంటి ప్రత్యేక ఆకర్షణలు ఉంటాయి. ఈ ప్రాజెక్టుకు వంద కోట్లకు పైగా వ్యయమవుతుందని అంచనా. ఏడాదిలో ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పిల్లలకు ఇంటరాక్టివ్ ఎడ్యుకేషన్ గేమ్స్, వినోదం కోసం 15 ఎకరాల్లో ఎడ్వంచర్ పార్క్‌ను అభివృద్ధి చేస్తు న్నారు. దీనిలో 20-35 ఆటలు ఉంటాయి. ఏడాది పొడవునా 5 డిగ్రీల ఉష్ణోగ్రతతో స్నో వరల్డ్, జిప్‌లైన్ టూర్లు, క్లైంబింగ్ వాల్స్, హై రోప్ కోర్సు, స్కైవాక్ ఛాలెంజ్, నెట్ క్లైంబ్ ఫన్, జెయింట్ స్వింగ్, బంగీ జంప్, బంపర్ కార్స్ ఎరీనా, కిడ్స్ పార్టీ జోన్, కార్నివాల్ సిస్టమ్స్ వంటివి పిల్లల్ని అలరిస్తాయి. దీనికి సుమారు రూ.40 కోట్ల నుంచి రూ.45 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. దీన్ని ఏడాదిలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పది ఎకరాల విస్తీర్ణంలో ఎకో టూరిజం రిసార్ట్ ప్రాజెక్టు చేపట్టారు. శారద రోడ్‌వేస్ సంస్థ ఈ ప్రాజెక్టు డెవలపర్‌గా ఉంది. రిసార్ట్ పనులు 2019కి ముందే మొదలు పెట్టారు. లండన్ 'ఐ' తరహాలో భారీ జెయింట్‌వీల్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పిలిచింది. ఈ క్రమంలోనే శాఖమూరు సెంట్రల్ పార్కులో 50 ఎకరాల్లో ఎడ్వంచర్ పార్క్, ఎమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం రిసార్ట్‌లను అభివృద్ధి చేయనుంది. 64 సూట్ రూమ్స్ సహా 100కు పైగా గదులతో రిసార్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో 16 సూట్ రూమ్‌లు రెండు నెలల్లో శ్లాబ్ దశకు చేరుకుంటాయి. ఈ ప్రాజెక్టుకు రూ.50 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. దీనిలో కట్టడాల నిర్మాణానికి పర్యావరణ అనుకూల సామగ్రినే వినియోగిస్తున్నారు.

## షూటింగ్‌లో నటి రష్మికకు గాయం



**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త :** ప్రముఖ సినీనటి రష్మిక మందన్న గాయపడ్డారు. సినిమా షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుం డగా ఈ ఘటన చోటుచేసుకుంది. తుంటి భాగంలో బలమైన గాయమై నట్లు వైద్యులు గుర్తించారు. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో ఆమె నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' కథానాయిక ప్రాధాన్యమున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న 'మైసా'కు సంబంధించిన కీలక యాక్షన్ సన్నివేశాలతో పాటు అండర్ వాటర్ స్వీక్వెన్స్‌ను ఇటీవల పూర్తి చేశారు. తాజాగా ఓ పాటను షూట్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆమెకు పూర్తిగా ఆరు వారాలు విశ్రాంతి సూచించారు డాక్టర్లు. దాంతో, తెలుగింటి కోడలు కొన్ని వారాలు షూటింగ్‌కు దూరం కానుంది. మరోవైపు విజయ్ దేవరకొండతో కలిసి రష్మిక 'రణబాలి'లో నటిస్తున్నారు. రాహుల్ సాంకృత్యన్ దర్శకుడు. ఈ ఏడాది సెప్టెంబరు 11న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

**టాలీవుడ్‌ను వెంటాడుతున్న గాయాలు..**

ఈ యేడాది తెలుగు సినీనటులు వరుసగా గాయాల పాలవుతున్నారు. ఇటీవల అగ్ర కథానాయకుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 'ఎన్‌బికె 111' షూటింగ్‌లో గాయపడగా, ఆయనకు హైదరాబాద్‌లో ఎఐజీ ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్ చేశారు. ప్రస్తుతం బాలకృష్ణ కోలుకుంటున్నారు. నందమూరి జూనియర్ ఎన్టీఆర్ భుజానికి కూడా గాయమైంది. ఆయన గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాల విశ్రాంతి అవసరమని వైద్య బృందం సూచించింది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ 'డ్రాగన్' చేస్తున్నారు. 'పెద్ది' షూటింగ్‌లో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ మణికట్టుకు గాయమవగా, ఇటీవల కోయంబత్తూర్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రముఖ నటుడు మోగస్టార్ చిరంజీవి కూడా చేతికి బెల్ట్‌తో కనిపించారు. గత కొంతకాలంగా భుజం గాయంతో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ నటుడు పవన్‌కల్యాణ్ ఇటీవల ముంబయిలో శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే.

### గర్భిణీలు ఆరోగ్యం పట్ల తగిన జాగత్తలు తీసుకోవాలి

**-మండల వైద్యాధికారి నేహ**

కొల్లిపర, జూలై 31 ప్రభాతవార్త: గర్భిణీలు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ .బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవా లన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ కవిత, ఎఎన్ఎం రాజ్యం, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలి



కొల్లిపర, జూలై 31 ప్రభాతవార్త: దాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగించు కోవాలని ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహ హస్తాలు ఫౌండేషన్ అందజేసిన నోట్ పుస్తకాలు.. పలకలను, విద్యా విషయక సామాగ్రిని ఉపాధ్యాయులు పంపిణీ చేసారు. ఉపాధ్యాయులు వెంకాయమ్మ, శ్రీలక్ష్మి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

### కూటమి రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం

**భట్టి ప్రోలు (రేపల్లె) జూలై 31, ప్రభాతవార్త:** వేమూరు నియోజకవర్గంలోని భట్టి ప్రోలు ఇందిరా కాలనీలో కూటమి రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చండీ హోమంతో సకల శుభాలు



**రేపల్లె, జూలై 31, ప్రభాతవార్త:** చండీ హోమం నిర్వహించినా వీక్షించినా సమస్త దోషాలు తొలగిపోయి అమ్మవారి అనుగ్రహంతో భక్తులకు ఐశ్వర్యాలు, ఆరోగ్యం, విజయం వంటి సకల శుభాలు జరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఇసుకపల్లిలోని శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కుటుంబంలో సుఖ సంతోషాలు, మనశ్శాంతి చోటుచేసుకుంటాయని చెప్పారు. దేవాలయంలో సుప్రభాత సేవ, నిత్యపూజా కైంకర్యములు, గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన, మాతృకాన్యాసం, విశేషంగా అమ్మవారికి ఏకవింశతి ద్రవ్యములతో అభిషేకం, రాహు పూజ, శ్రీ చండీమాత హవనము, మహా పూర్ణాహుతి, హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా కొమ్మూరు పవన్‌కుమార్ శర్మ, కొమ్మూరు కృష్ణప్రసాద్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయం కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### 369 ఉత్తర్వును రద్దు చేయాలి



**రేపల్లె, జూలై 31, ప్రభాతవార్త:** సబ్ రిజిస్ట్రార్ వ్యవస్థలో ప్రైవేటీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన 369 ఉత్తర్వును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డిటిపి ఆపరేటర్లు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ కార్యక్రమం శుక్రవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పెన్‌డౌన్ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు బేతపూడి భాస్కరరావు, నన్నెపాముల నాగేశ్వరరావు, నల్లూరి కిషోర్ కుమార్, చెరుకూరి లక్ష్మణరావులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరి మొగసాటి రవీంద్ర, దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డిటిపి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం:అనగాని



**రేపల్లె, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ చెప్పారు. శుక్రవారం రేపల్లె నియెజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రేపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గంలోని ప్రజలు, తెదేపా

# సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక యాప్

**• త్వరలో అందుబాటులోకి తీసుకురానున్న ఎపి పోలీసులు**

**విజయవాడ, జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సైబర్ నేరాలను నియంత్రించేందుకు ఎపి పోలీసు ఎప్పటి కప్పుడు నూతన సాంకేతిక విధానాలను అందుబాటు లోకి తీసుకుని వస్తోంది. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో వాటిని అరికట్టేందుకు అమలు లో ఉన్న విధానాలతో పాటు నూతన సాంకేతిక యాప్ లను పోలీసు రూపొందిస్తుంది. వీటి లక్ష్యం సైబరగాళ్ళ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీసులు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించనున్నారు. ప్రజల వివిధ అవసరాలను తీర్చేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల ట్రాఫిక్ సంబంధిత అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 'అస్త్రం' యాప్‌ను గతంలో ప్రారంభించా రు. అది నగరవాసులకు ఎంతో ఉపయోగకరంగా నిలి చింది. దీనిని స్ఫూర్తిగా తీసుకుని, సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందిం చాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు సైబర్ క్రైమ్ విభాగాన్ని ఆదేశించారు. అనేక ప్రత్యేకతలతో కూడిన ఈ యాప్ నెల రోజుల్లో అందు బాటులోకి రానుంది. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా సహాయపడే అనేక రకాల అంశాలు ఈ వ్యవస్థలో ఉంటాయి.

'అస్త్రం' యాప్ మాదిరిగానే, సైబర్ అంశాలపై దృష్టి సారించే ఈ యాప్‌లో ప్రజలకు ఉపయోగపడే అనేక ఫీచర్లు ఉంటాయి. వివిధ రకాల మోసాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునేలా దీనిని రూపొం దిస్తున్నారు. ఇటీవల పెట్టుబడులకు సంబంధించిన మోసాలు ఎక్కువగా నమోదవు తున్నాయి. ఇందులో భాగంగా మోసగాళ్లు లింక్‌లను పంపి, బాధితులను డబ్బు పెట్టుబడి పెట్టేలా ప్రేరేపిస్తుంటారు. మోసగాళ్లు పంపిన లింక్‌లు నిజమైనవా లేక నకిలీవా అని నిర్ధారించుకోవడంలో ఈ యాప్ సహాయపడుతుంది. కేవలం లింక్‌ను కాపీ చేసి ఇందులో పేస్ట్ చేయడం ద్వారా వివరాలు తక్షణమే తెలుస్తాయి. కస్టమర్ కేర్ కేంద్రాల పేరుతో వచ్చే కాల్స్ నిజమైన సంస్థ నుంచే వస్తున్నాయా లేక నకిలీ నంబర్ల నుంచా అని తనిఖీ చేసే ఫీచర్‌ను కూడా ఇందులో జోడిస్తున్నారు. 'డిజిటల్ అరెస్ట్' లాంటి పేరుతో జరిగే మోసాల కోసం ఉపయోగించే ఫోన్ నంబర్లు మోసపూరితమైనవా కాదా అని కూడా వినియోగ దారులు తనిఖీ చేసే అవకాశం దీని ద్వారా లభిస్తుంది. అదనంగా, సైబర్ నేరాలపై అవగా హన కల్పించడానికి పోలీసులు ప్రత్యేకంగా ప్రారంభిం చిన 'ఖాకీ' స్టూడియో పొందించిన వీడియోలు కూడా ఇందులో అందుబాటులో ఉంటాయి.

సైబర్ మోసాలకు సంబంధించిన వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయడానికి ఒక చాట్‌బాట్ ఫీచర్‌ను కూడా ప్రవేశపెడు తున్నారు. వినియోగ దారులు తమ ప్రశ్నలను టెక్స్ట్ లేదా వాయిస్ సందేశం ద్వారా పంపి, తక్షణ సమాధా నాలను పొందవచ్చు. అమరావతి కమిషనరేట్ పరిధిలో ప్రతిరోజూ సగటున 10కి పైగా సైబర్ సంబంధిత ఫిర్యాదులు నమోదవుతు న్నాయి. కేసు నమోదుకు ముందే, మోసం ఎక్కడ మొదలైందో తెలుసుకోవడానికి ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ, మ్యాపింగ్ నిర్వహి స్తారు. సైబర్ కేసుల విచారణను పర్యవేక్షించడానికి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమిస్తున్నారు. అలాగే ఎస్ఐకి సహాయపడేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ ఒక మహిళా సంరక్షణ కార్యదర్శిని కేటాయిస్తున్నారు. ఇవి మంచి ఫలితాలను ఇస్తాయని పోలీసు యంత్రాంగం భావిస్తోంది.

## భయపెడుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్

**ఊపిరి తిత్తుల క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతుండగా, గతంలో వృద్ధులకే పరిమితమైన ఈ వ్యాధి ఇప్పుడు యువతను కూడా వేధిస్తోంది. ధూమపానం, వాయు కాలుష్యం, హానికర రసాయనాల ప్రభావం ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని వైద్యులు పేర్కొన్నారు. ప్రారంభ దశలో లక్షణాలను గుర్తించి వెంటనే చికిత్స తీసుకుంటే వ్యాధిని అదుపులోకి తీసుకురావచ్చని, ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారానే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు వరల్డ్ లంగ్ క్యాన్సర్ డే సందర్భంగా వార్త అందిస్తున్న ప్రత్యేక కదనం..**

**గుంటూరు మెడికల్ , జూలై 31, ప్రభాతవార్త:** జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకప్పుడు 50 నుంచి 60 ఏళ్ల వయస్సు వారిలో ఎక్కువగా కనిపించే ఈ వ్యాధి ప్రస్తుతం 30 ఏళ్లలోపు యువతలో కూడా నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో చాలామంది ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తున్నారని, దీంతో చికిత్స మరింత క్లిష్టంగా మారుతోందని వైద్యులు పేర్కొంటున్నారు. తగ్గని దగ్గును నిర్లక్ష్యం చేయొద్దుఎక్కువకాలం తగ్గని తీవ్రమైన దగ్గు, దగ్గులో రక్తం పడటం, ఛాతీ లేదా భుజాల్లో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గురక, కారణం లేకుండా బరువు తగ్గడం, విపరీతమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే వ్యాధి ముదిరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ధూమపానమే ప్రధాన కారణంఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల్లో సుమారు 60 నుంచి 70 శాతం వరకు ధూమపానం కారణంగానే సంభవిస్తున్నాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. సిగరెట్లు, బీడీలు, ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగంతో పాటు వాయు కాలుష్యం, ఆస్బెస్టాస్, రేడాన్ వంటి హానికర రసాయనాలకు ఎక్కువకాలం గురికావడం, కణాల డీఎన్ఏలో జన్యుపరమైన మార్పులు కూడా ఈ వ్యాధికి కారణమవుతున్నాయని వివరించారు. ముందస్తు గుర్తింపే ప్రాణరక్షప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అప్రమత్తతతోనే నివారధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండడం, వాయు కాలుష్యాన్ని వీలైనంత వరకు నివారించడం, పరిశ్రమల్లో పనిచేసే వారు రక్షణ పరికరాలు వినియోగించడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి సమర్థవంతమైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారా ఈ వ్యాధి వల్ల కలిగే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. లలితా పీవీయస్ ఆసుపత్రిలో అందుబాటులో అత్యాధునిక వైద్యం... లలితా పీవీయస్ ఆసుపత్రిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ లను గుర్తించేందుకు అత్యాధునిక వైద్య పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ ను లోడోస్ సిటీ స్కాన్ పరీక్ష ద్వారా చిన్న చిన్న గడ్డలను సైతం గుర్తించ వచ్చు. ప్రతి ఒక్కరు ముందస్తుగా పరీక్షలు చేపించుకోవడం ద్వారా ముందుగానే క్యాన్సర్ ను గుర్తించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యువత లో ఈ తరహా క్యాన్సర్ లు రావడం ఆందోళన కలిగించే అంశం...



డాక్టర్ భైరపనేని స్రవంతి ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు...



సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం



# అభివృద్ధి. అవకాశాలు. సంపద.
# ఆంధ్రప్రదేశ్ అగ్రగామి

## సుమారు ₹18,000 కోట్ల విలువైన

విద్యుత్ ట్రాన్స్‌మిషన్, పౌర విమానయాన,
జాతీయ రహదారుల మరియు సెమీకండక్టర్ ప్రాజెక్టుల
ప్రారంభోత్సవం & శంకుస్థాపన



గౌరవ ప్రధాన మంత్రి
## శ్రీ నరేంద్ర మోదీ
గారి చేతుల మీదుగా

**శనివారం, 01 ఆగస్టు 2026, ఉదయం 10:00 గంటల నుండి | భోగాపురం, ఆంధ్రప్రదేశ్**

### ప్రారంభోత్సవం

- **అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం**
- **అనంతపురం (అనంతపూర్) (2500 MW), కర్నూలు (1000 MW) సౌర విద్యుత్ జోన్ కోసం ట్రాన్స్‌మిషన్ స్కీం**
- **ఖమ్మం-దేవరపల్లి ప్యాకేజీ-V**
  గుర్వాయగూడెం నుంచి దేవరపల్లి సెక్షన్ వరకు NH-365BGలో నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- **కర్నూలు పవన విద్యుత్ జోన్ / సౌర విద్యుత్ జోన్ (ఆంధ్రప్రదేశ్) కోసం ట్రాన్స్‌మిషన్ సిస్టం - పార్ట్-A & పార్ట్-B**
- **ఖమ్మం-దేవరపల్లి ప్యాకేజీ-IV**
  NH-365BGలో రేచర్ల నుంచి గుర్వాయగూడెం సెక్షన్ వరకు నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- **నాలుగు లేన్ల తాడిపత్రి బైపాస్**
  ఎన్‌హెచ్-67పై నాలుగు లేన్ల తాడిపత్రి బైపాస్

### శంకుస్థాపన

- **కర్నూలు-IV REZ తొలి దశ (4.5 గిగావాట్లు) సమీకరణ కోసం ట్రాన్స్ మిషన్ సిస్టం**
- **ఎన్‌హెచ్-565 పై హై-లెవెల్ బ్రిడ్జి**
  ఎన్‌హెచ్-565 లోని పెంచలకోన-యేర్పేడు సెక్షన్‌లో లింగసముద్రం వద్ద హై-లెవెల్ బ్రిడ్జి
- **విశాఖపట్నంలోని తర్లువాడలో సెమీకండక్టర్ ప్యాకేజింగ్ మరియు టెస్టింగ్ కేంద్రం ప్రాజెక్టులు - తొలి దశ**

### ప్రయోజనాలు

- ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామికీకరణ మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తర ఆంధ్ర, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లకు వాయు అనుసంధానాన్ని మెరుగుపరుస్తూ, పర్యాటకం, వాణిజ్యం, లాజిస్టిక్స్‌కు తోడ్పడుతుంది.
- విద్యుత్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ జాతీయ గ్రిడ్ లోనికి కర్నూలు నుండి అనంతపురం RE జోన్ వరకు పునరుద్ధరణ విద్యుత్ సమీకృతాన్ని సులభతరం చేస్తాయి మరియు దక్షిణ భారత దేశంలో విద్యుత్ లభ్యతను మెరుగు పరుస్తాయి.
- భారతదేశపు పరిశుభ్రమైన ఇంధన మార్పిడి మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ ప్రాజెక్టులు తోడ్పడతాయి.
- లింగసముద్రం వద్ద పెంచలకోన-యేర్పేడు అనుసంధాన రహదారిపై నిర్మించబడనున్న హై లెవెల్ బ్రిడ్జి ద్వారా పెంచలకోన, తిరుపతి (శ్రీ బాలాజీ) మరియు శ్రీకాళహస్తి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు రాకపోకలు పెంపొందించి మరింత సులభతరం చేస్తాయి.
- ఖమ్మం-దేవరపల్లె నాలుగు లేన్ల జాతీయ రహదారి ద్వారా ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రాంతీయ అనుసంధానం, రహదారి భద్రత మరియు ప్రయాణ సౌలభ్యం మెరుగుపడుతుంది.
- తాడిపత్రి బైపాస్ నిర్మాణంతో ట్రాఫిక్ రద్దీ తగ్గి, రహదారి భద్రత మరింత మెరుగుపడుతుంది.
- తర్లువాడ, విశాఖపట్నం లో సెమికండక్టర్ ప్రాజెక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది, భారత దేశ సెమీ కండక్టర్ వాల్యూ చైన్ ను పటిష్టం చేస్తుంది.

### వీరి సమక్షంలో

శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ — గవర్నర్, ఆంధ్రప్రదేశ్
శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు — ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్
శ్రీ నితిన్ గడ్కరీ — కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి
శ్రీ మనోహర్ లాల్ — కేంద్ర గృహనిర్మాణ & పట్టణ వ్యవహారాల మరియు విద్యుత్ శాఖ మంత్రి
శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు — కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి
శ్రీ అశ్విని వైష్ణవ్ — కేంద్ర రైల్వే, సమాచార & ప్రసార మరియు ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతిక శాఖ మంత్రి
శ్రీ శ్రీపాద నాయక్ — కేంద్ర విద్యుత్ మరియు నూతన & పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి
శ్రీ జితిన్ ప్రసాద — కేంద్ర వాణిజ్య & పరిశ్రమల మరియు ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి
శ్రీ అజయ్ తమ్టా — కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ సహాయ మంత్రి
శ్రీ హర్ష్ మల్హోత్రా — కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల మరియు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి
డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని — కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రి
శ్రీ భూపతి రాజు శ్రీనివాస — కేంద్ర భారీ పరిశ్రమల మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి
శ్రీ మురళీధర్ మొహోల్ — కేంద్ర సహకార మరియు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి
శ్రీ కె. పవన్ కళ్యాణ్ — ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్
శ్రీ నారా లోకేష్ — మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీ బి.సి. జనార్దన్ రెడ్డి — రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్
శ్రీ గొట్టిపాటి రవి కుమార్ — విద్యుత్ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్
శ్రీ అప్పలనాయుడు కలిశెట్టి — పార్లమెంటు సభ్యులు
శ్రీ బస్తిపాటి నాగరాజు పంచలింగాల — పార్లమెంటు సభ్యులు
శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి — పార్లమెంటు సభ్యురాలు
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు — పార్లమెంటు సభ్యులు
శ్రీ అంబికా జి. లక్ష్మీనారాయణ వాల్మీకి — పార్లమెంటు సభ్యులు
శ్రీ మద్దిల గురుమూర్తి — పార్లమెంటు సభ్యులు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి — పార్లమెంటు సభ్యురాలు
శ్రీ పుట్టా మహేష్ కుమార్ — పార్లమెంటు సభ్యులు

DD NEWS ఈ కార్యక్రమాన్ని DD న్యూస్‌లో ప్రత్యక్షంగా వీక్షించండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14